ఆదివారం
గత వారంరోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-4-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 66, పేజీలు : 12 వెల : 6.50

బిజెపిలో చేరిన ఆంటోనీ కుమారుడు 5లో

విదేశీ జైళ్లలో 8437 మంది భారతీయులు

# ఫ్యామిలీ డాక్టర్ ఓ రోల్ మోడల్

## పేదల ఆరోగ్యం కోసమే ఈ వినూత్న విధానం

## ఇళ్లవద్దకే డాక్టర్ వచ్చి ఉచితంగా మందులిస్తారు..

## చిలకలూరిపేటలో పథకాన్ని ప్రారంభించిన సిఎం జగన్

## వచ్చే ఎన్నికల్లో విజయం తమదేనని ధీమా




గురువారం పల్నాడుజిల్లా లింగంగుంట్ల గ్రామంలో 'ఫ్యామిలీడాక్టర్ విధానం' ప్రారంభసభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, పాల్గొన్న నాయకులు, ప్రజలు

**చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), ఏప్రిల్6,ప్రభాతవార్త:** ఫ్యామిలీ డాక్టర్ విధానం దేశానికే ఒక రోల్‌మోడల్‌గా నిలవబోతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పల్నాడుజిల్లా చిలకలూరిపేట మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బహిరంగసభకు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా సిఎం ప్రసంగిస్తూ, పేదవాడు వైద్యంకోసం ఎటువంటి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఫ్యామిలి డాక్టర్ విధానాన్ని ప్రవేశ పెట్టినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ రోజునుంచి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ఈ పథకం అమలులో ఉంటుందన్నారు. డాక్టర్ కోసం మీరు వెళ్లవలసిన అవసరం లేదని, మీ ఇంటికే డాక్టర్ వచ్చి అన్ని పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఉచితంగా మందులు అందచేయడంజరుగుతుందన్నారు. వైద్య సేవలు ≫2



## వైభవంగా కోదండరాముని రథోత్సవం

### రామనామ స్మరణలతో మార్మోగిన పుర వీధులు

**ఒంటిమిట్ట, ఏప్రిల్6, ప్రభాతవార్త:** ఒంటిమిట్ట కోదండరామస్వామి వారి శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు గురువారం స్వామివారు రథోత్సవం ఆంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన రథోత్సవం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. సీతారామలక్ష్మణులు సమేత కోదండ రాముల వారు రథాన్ని అదిష్టించి గ్రామ పుర వీధుల్లో విహరించారు. భజన బృందాల చెక్కభజనలు కోలాటలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. ఆడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు పలికారు ఆత్మరదికుడు శరీరమే ఉధం బుద్ధి సారథి మనస్సు పగ్గ ఇంద్రియాలే గుర్రాలు విషయాలే వీధులు ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని ఆత్మ ఆందుకు బిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్‌బాబు,ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ, సిఐ పురుషోత్తంరాజు,యస్ఐ మదుసూదన్‌రావు, మండల ఆదికారులు, భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం



**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమానికి ఏర్పాట్లు చేసామని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమాన్ని నేటినుంచి ప్రారంభిస్తున్నట్లు సజ్జల ఇప్పటికే ప్రకటించారు. ఇదే అంశంపై గురువారం మీడియాతో సజ్జల మాట్లాడుతూ ఏడు లక్షల మంది గృహసారథులు రాష్ట్రంలోని 1.60 కోట్లు ఇళ్లకు వెళ్తారన్నారు.తమను మా జగనన్న పంపారని చెప్పి 10 నిమిషాలు మాట్లాడతారని తెలిపారు.జగన్ ఇచ్చిన సందేశాన్ని వారికి అందించి వెళ్తారని తెలిపారు.అన్ని కులాలు, మతాలు, ఇతర రాజకీయ కుటుంబాలను కుడా కలుస్తారని తెలిపారు. గతంలోపాలన ఏవిధంగా జరిగింది, ≫2




## రేపు తిరుపతికి 'వందే భారత్'

### సికింద్రాబాద్ నుంచి స్మార్ట్‌సిటీకి సూపర్‌ఫాస్ట్ రైలు

### పచ్చజెండా ఊపనున్న ప్రధాని మోడీ

**తిరుపతి,ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూపుణ్యక్షేత్రం తిరుమలకు దేశవిదేశాల నుంచి యాత్రికులు,భక్తులు నిత్యం లక్ష మందికిపైగా వస్తున్నారు. అనేక రాష్ట్రాలు, ప్రాంతాలనుంచి తిరుపతికి వచ్చే భక్తులు ఎంత త్వరగా గమ్యస్థానం చేరుకుంటే అంత సంతోషం వ్యక్తం చేస్తుంటారు. ఇందుకోసం మధ్యతరగతి వర్గాలవారికోసం రైల్వేశాఖ దేశంలోని అనేక రాష్ట్రాలనుంచి నేరుగా రైళ్లను తిరుపతి రైల్వే స్టేషన్‌కు నడుపుతోంది. ఇక్కడకు విచ్చేసే లక్షమంది యాత్రికుల్లో రైళ్లలో ప్రయాణిస్తున్నవారి సంఖ్య సరాసరి 40వేల మందివరకు ఉన్నారు. యాత్రికుల సంఖ్య,ప్రయాణీకుల రద్దీసంఖ్యను బట్టి కేంద్రప్రభుత్వం ఆధీనంలోని రైల్వేశాఖ తిరుపతికి దాదాపు 70వరకు రైళ్లను నడుపుతోంది. ఇందులో తెలుగు రాష్ట్రాలు సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్‌ల నుంచి నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్, వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, పద్మావతి, రాయలసీమ, సెవెన్‌హిల్స్ రైళ్లు వారంలో అన్ని రోజులు నడుస్తున్నాయి. ఇవన్నీ సాధారణ రైళ్లు కావడంతో దాదాపు 12-14గంటలు ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఇవేగాక ≫2

## భారీగా ఐఎఎస్‌ల బదలీ

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారీగా ఐఎస్ అధికారులను బదిలీ చేసారు.వీరిలో 8 జిల్లాలకు నూతన కలెక్టర్లను నియమించారు. వీరిలో సీనియర్ ఐఎఎస్‌లకు ఇప్పటి వరకు ఉన్న బాధ్యతలకు తోడుగా కొత్త బాధ్యలు అప్పగించారు.వీరి బదిలీపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు.ఐఎస్ అధికారుల్లో శాఫ్ అధికారిగా హార్షవర్దన్, సౌరభ్‌గౌర్ ఢిల్లీలోని ఏపీ భవన్‌లో ప్రభుత్వ ప్రాతినిధ్య అధికారిగా నియమితులయ్యారు. ఆర్పీ సిసోడియా వంటి ఐఎస్ అధికారుల బదిల్లో కీలక బాధ్యతలను అప్పగించారు.అనంతపురం,బాపట్ల తదితర 8 జిల్లాలకు నూతనంగా,బదిలీపై కలెక్టర్లు నియమించారు.ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

## శిశుమరణాల నియంత్రణకు చర్యలు

### వైఎస్సార్ సంపూర్ణ పోషణ్, పోషణ్ ప్లస్ పథకాలు శ్రద్ధగా అమలు చేయండి: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శిశుమరణాల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టింది.అప్పుడే పుట్టిన పిల్లలు తగిన బరువులేకపోవడం,రక్తహీనతతో ఉండటాన్ని గుర్తించి వారి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణను ఇచ్చేందుకు చర్యలు పెట్టింది. గ్రామాల్లో తరచుగా పలువురు మహిళల్లో గుర్తిస్తున్న సర్వైకల్ క్యాన్సర్ నియంత్రణకు వైద్యసేవలుపరంగా ఖర్చుతో నిమిత్తం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.ఈ సమస్యకు గ్రామీణ ప్రాంతాల్లో కారకాలు గుర్తించిన అంశాలు నియంత్రిస్తున్నారు. బాలింతలు, చూలింతల్లో రక్తహీనత అనే సమస్య తలెత్తకుండా ప్రత్యేక శ్రద్దను పేడుతుంది. కీలకంగా స్త్రీల్లో అనారోగ్యంశాలను గుర్తించేందుకు చర్యలు చేపట్టింది. ఈ విషయంలో నిరంతరం వైద్యఆరోగ్యశాఖ, స్త్రీశిశుసంక్షేమశాఖ సమన్వయం చేసుకుంటూ కార్యచరణను అమలు చేయాలని సిఎం వైఎస్ జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీచేసారు. సమాచారశాఖ,స్త్రీశిశు సంక్షేమశాఖ అధికార యంత్రాంగాల ద్వారా అందించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ నవజాత శిశు మరణాల నియంత్రణ పెట్టాలని ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు.రాష్ట్రంలో తగిన పోషకాహారంలేక అనేకమంది పిల్లలు,తల్లులు అనారోగ్యం పాలవుతున్నారని అనే విషయంలో పలు నివేదికలను మనం పరిశీలించామని సీఎం జగన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. సంపూర్ణపోషణ్,సంపూర్ణపోషణ్ ప్లస్ పథకాల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంతోపాటు గర్బిణీలు, బాలింతలు, చిన్నారులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందజేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే అమలులో ఉన్న వైఎస్సార్ అమృతహస్తం, మధ్యాహ్న భోజన పథకం బాలామృతం, వైయస్ఆర్ బాలసంజీవనికి అదనంగా వైఎస్సార్ పథకాలను మనం అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.వాటి కార్యచరణ మనకు అత్యవసరమన్నారు. పిల్లలు,తల్లుల సంక్షేమంమనకు ముఖ్యమన్నారు.. పిల్లలకు హెల్దీబాడీ, హెల్దీమైండ్ చాలా ముఖ్యమన్నారు.ఆ పిల్లలు,తల్లుల సంక్షేమ కోసం చాలిచాలనీ రీతిలో నిధులను ఇచ్చేవారన్నారు.మన ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదన్నారు. పిల్లలు,తల్లుల్లో ఆహార లేమి కారణంగా బలహీనత,రక్తహీనత వంటి అనారోగ్య సమస్యలున్నాయన్నారు. గర్బిణీల్లో 53%మందికి రక్తహీనతఉందని, తక్కువ బరువున్న పిల్లలు 31,9శాతం ఉన్నారన్నారు.17.9శాతం మంది పిల్లలు ఎత్తుకు తగిన బరువులేరన్నారు.మరో 31శాతం మంది పిల్లలు బరువుకు తగిన ఎత్తులో లేరన్నారు.ఇంత దుస్థితి ఉన్నప్పటికి గతంలో వున్న పాలకులు పట్టించుకోలేదనే విషయాన్ని గుర్తించాలన్నారు.రాష్ట్రంలో.పిల్లలు,తల్లులు ఎలాంటి అనారోగ్యకర పరిస్ధితుల్లో వున్నారో గణాంకాలు,నివేదికలు చెప్పినా అప్పటి ప్రభుత్వాలు కనీసం స్పందించలేదన్నారు. ఇంట్లో తినడానికి తగిన ≫2



## శిక్షణలో అపశ్రుతి: నేవీ అధికారి మృతి

**విజయనగరం, ఏప్రిల్6 (ప్రభాత వార్త) :** మిలిటరీ ఎయిర్ క్రాఫ్ట్ శిక్షణా కార్యక్రమంలో అపశ్రుతి చోటుచేసుకుంది. కోల్‌కతాలో పారా గ్లైడిరగ్ శిక్షణలో జవాన్ మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నేవీ అధికారి చందగోవింద్ (31) మృతిచెందారు. విజయనగం జిల్లా చీపురుపల్లి మండలం పర్లకు చెందిన గోవింద్.. పానాఘర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో గోవింద్ పారాట్రూపర్స్ ట్రైనింగ్ టీమ్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఆ విధి నిర్వహణలో అసువులుబాసారు. ఈ విషాద వార్త అందరినీ కలిచివేస్తోంది. పర్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పశ్చిమ బెంగాల్లోని బంకురా జిల్లాలో శిక్షణా కార్యక్రమం జరుగుతోంది. చందక ≫2

## పవన్ ఢిల్లీ యాత్ర తాత్పర్యం?

### బిజెపి హైకమాండ్ ఇచ్చిన సందేశమేమిటి?

### ఢిల్లీకి వెళ్లినా దక్కని అపాయింట్‌మెంట్లు

### పొత్తుల మాటేమిటి?



**విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో జనసేన బిజెపి మధ్య పొత్తులు ఉన్నాయి. ఇది అధికారికం కానీ కలిసి పనిచేయడం లేదు. మీరు కలిసి రావడం లేదంటే మీరు కలిసి రావడం లేదని రెండు పార్టీలు నేతలు ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారు. తిరుపతి ఉప ఎన్నిక తర్వాత వచ్చిన అన్ని ఉప ఎన్నికల్లో రూ జనసేన పోటీ చేయాలని తాము ప్రతిపాదించామనికానీ పవన్ అంగీకరించలేదని బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి చెబుతున్నారు. రాష్ట్ర బిజెపి నేతల వ్యవహారశైలి తనకు అసలు నచ్చలేదని అసలు వారిని తాను పట్టించుకోవడం లేదన్నారు. కానీ బీజేపీ ఆగ్రనేతలకు తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందన్నారు. అందుకే ఏదైనా ఢిల్లీలో తేల్చుకుంటామనుకున్నారు. కానీ ఢిల్లీ వెళ్లిన పవన్‌కల్యాణ్‌కు రెండు రోజులు ఉన్నా ప్రధాని మోదీ కానీ...హోంమంత్రి అమిత్‌షా కానీ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. దీంతో బీజేపి అధ్యక్షుడు నడ్డా ఏపి వ్యవహారాల ఇంచార్జి మురళీధరన్‌తో కలిసి చర్చలు జరిపి వచ్చేశారు. ఢిల్లీలో ఒక్కసారి కూడా పవన్‌కల్యాణ్ కలవని ప్రధాని మోడీ, బిజెపి అగ్రనేతలు తనకు ఎంతో ఆప్తులని.. పవన్‌కల్యాణ్ చాలాసార్లు చెప్పారు. నిజానికి వారు ఎప్పుడూ పవన్‌కల్యాణ్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. బిజెపి తరుపున ప్రధాని అభ్యర్థిగా నరేంద్రమోడీని ప్రకటించిన తర్వాత 2014లో అహ్మదాబాద్ వెళ్లి మోడీని కలిశారు. పవన్‌కల్యాణ్. అదే చివరిసారి తర్వాత ఎన్నికల ప్రచారంలో ఇటీవల విశాఖకు వచ్చినప్పుడు పవన్‌కల్యాణ్‌ను కలిశారు. కానీ ఢిల్లీ వెళ్లినప్పుడు మాత్రం ఎప్పుడూ కలవలేదు. తిరుపతి ఉప ఎన్నికలో బిజెపినే పోటీ చేసేలా ఒప్పించేందుకు ఢిల్లీ పిలిపించినప్పుడు ఓ సారి అమిత్‌షా మాట్లాడారు. అంతే తప్ప ఏపీ రాజకీయాలపై చర్చిద్దామని వచ్చిన ప్రతీ సారి పవన్ కల్యాణ్‌కు నిరాశే ఎదురయ్యింది. స్థానిక నేతలతో సమన్వయం చేసుకోవడం లేదని పవన్‌పై బిజెపి హైకమాండ్ అసంతృప్తితో ఉందా? జాతీయ నేతలు రాష్ట్రస్థాయిలో ఏ పార్టీతో అయినా పొత్తులు ఏర్పాటు చేసుకున్న తరువాత ఇక వ్యవహారాలన్నీ రాష్ట్ర స్థాయిలోనే ఉండాలని చూసుకుంటారు. రాష్ట్ర నేతలతో సమన్వయం చేసుకుని బలపడాలని అనుకుంటారు. కానీ పవన్‌కల్యాణ్ ఈ విషయంలో చొరవ చూపలేదని బీజేపీ హైకమాండ్ భావిస్తున్నట్టుగా చెబుతున్నారు. తిరుపతి ఉప ఎన్నికల తర్వాత స్థానిక ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పని చేయలేకపోయాయి. ఆ తర్వాత తాము బిజపితో పొత్తు వల్ల నష్టపోయామని కొంతమంది జనసేననేతలు మీడియాఎదుట విమర్శలు చేశారు. ఇలాంటి పరిణామాలపై హైకమాండ్ నివేదికలు వెళ్లడంతో... పవన్‌కల్యాణ్ కు నివేదికలు వెళ్లడంతో పవన్‌విషయంలో ప్రయారిటీ ≫2



శింగనమల నియోజకవర్గంలోని గార్లదిన్నె మండలంలో యువగళం పాదయాత్రలో నారా లోకేష్


## అభివృద్ధికి టిడిపి బ్రాండ్ అంబాసిడర్

### జగన్ నాలుగేళ్ల పాలనలో అన్నీ గాలిమాటలే..

### బిసి సంక్షేమం కూడా టిడిపి హయాంలోనే: నారా లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త బ్యూరో:** తెలుగుదేశం ప్రభుత్వం వేసే ప్రతి అడుగు రాష్ట్ర ప్రగతి కోసమే. మేము టిడిపి హయాంలో చేసిన అభివృద్ధే.. మాకు పాదయాత్రలో ఎక్కడ చూసినా స్వాగతం ఇస్తోంది. అనంతపురం జిల్లాలో పాదయాత్ర సాగుతుంటే.. మేము తీసుకొచ్చిన కంపెనీలు, అవికల్పించిన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఎదురై ఎంతో సంతోషాన్ని ఇస్తున్నాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ వెల్లడించారు. బిసిల సంక్షేమం టిడిపి హయాంలో జరిగిందా.. వైసీపీ హయాంలో జరిగిందా.. అన్న విషయంలో చర్చకు సిద్ధం. రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రికి ఇదే నా సవాల్ అని నారా లోకేష్ వెల్లడించారు. వైఎస్సార్సీ నాలుగేళ్ల పాలనలో గాలిమాటలు తప్పించి అభి వృద్ధి ఏమీ లేదని, గాలిమరల విద్యుత్‌ప్రాజెక్టులు ఒక్కటైనా తెచ్చారా.. మిస్టర్ జగన్‌మోహన్‌రెడ్డి అంటూ ఆయన ఆరోపించారు. యువగళం జైత్రయాత్ర పేరుతో నారా లోకేష్ ప్రారంభించిన పాదయాత్ర గురువారం 62వరోజుపూర్తి అయింది. అనంతపురం జిల్లాలోని ఉరవకొండ నియోజక వర్గం, కూడేరు మండలంలో పాదయాత్ర పూర్తి అయి గార్లదిన్నె మండలంలోకి చేరుకుంది. లోకేష్ మండుటెండను సైతం లెక్క చేయకుండా పాదయాత్ర కొనసాగిస్తున్నారు.దారిపొడవునా మహిళలు హారతులతో స్వాగతం పలికారు. కూడేరులోని ≫2

## ముగిసిన పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు 5లో



గురువారం జరిగిన 'ఫ్యామిలీ డాక్టర్' సభావేదికపై సిఎం జగన్‌తో మంత్రి రజనీ

# 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం

≫ఇప్పుడు ఏ విధంగా జరుగుతుంది అనే అంశంపై వారి అభిప్రాయాలు తీసుకుంటారన్నారు.దేశంలో ఎవరూ చేయని కార్యక్రమం తాము చేస్తున్నామని వివరిస్తారు. మీరు ఈ నాలుగేళ్లలో ప్రభుత్వ సాయం అందితేనే తమకు ఓటేయమని జగన్ అంటున్నాన్నారు.ప్రపంచంలో ఎవ్వరు ఇలా ధైర్యంగా అడగలేదన్నారు. ఏ నెలలో ఏ సంక్షేమం అందించబోతున్నది కూడా అసెంబ్లీ సాక్షిగా సిఎం జగన్ ఇప్పటికే ప్రకటించారన్నారు. సంబంధిత క్యాలెండరును విడుదల చేసారన్నారు.అప్పట్లో జన్మభూమి కమిటీ జలగలు ప్రజల్ని పీడించాయన్నారు. అరకొర సంక్షేమ పథకాలను ఆ కమిటీ సభ్యులే దోచుకున్నారని తెలిపారు.ఇప్పుడు లంచాలు లేకుండా లబ్దిదారుని అర్హతే ప్రామాణికంగా సంక్షేమం అందిస్తున్నామన్నారు.గృహ సారథులు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లినప్పుడు ఐదు ప్రశ్నలు వేస్తారన్నారు.వారి నుండి జగన్ పాలనపై అభిప్రాయాలు తెలుసుకుంటారన్నారు.ఇది పూర్తిగా తమ పార్టీపరంగా జరుగుతున్న కార్యక్రమం అన్నారు.పార్టీ నుంచి ఎంపిక చేసిన కార్యకర్తలే గృహసారథులుగా ఉంటారన్నారు.ప్రజలందరికి సంక్షేమం అందాలనే లక్ష్యంతో సిఎం జగన్ పని చేస్తున్నారన్నారు.ఎన్నికల వాగ్దానాలు 95శాతం పూర్తి చేసారన్నారు. ప్రజలకు మంచి చేసేందుకు సిఎం జగన్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ప్రతి పథకం అర్హులైన వారికి అందాలన్నదే సిఎం జగన్ అభిమతమన్నారు.తనకు అర్హత ఉన్నా సంక్షేమం అందలేదన్న లబ్దిదారులు రాష్ట్రంలో ఉండకూడదని సిఎం జగన్ ఇప్పటికే స్పష్టం చేసారు.తమ ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజలకు అందుతున్నది లేనిది, ఇంకా ఎటువంటి సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయనేది తెలుసుకునేందు కోసమే మన ప్రభుత్వం గడప,గడపకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ప్రతి ఎంఎల్ఏ, ప్రతి మంత్రి ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్నారు. ప్రతి సచివాలయ పరిధిలో గడప,గడపకు కార్యక్రమం ద్వారా గుర్తించిన పనులు చేయడానికి తక్షణ ప్రతిపాదిన నిధులు కేటాయిస్తున్నామన్నారు.ఇది ప్రభుత్వ కార్యక్రమం అన్నారు.పార్టీ పరంగానే ఆ అంశాల గురించి ప్రజాభిప్రాయాలు తెలుసుకోవడానికి,గుర్తించిన సమస్యల పరిష్కారానికి "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

# నేవీ అధికారి మృతి

≫గోవింద్ కోల్‌కతాలో పారాచూట్ శిక్షణకు వెళ్లారు. శిక్షణ సమయంలో హెలికాప్టర్ నుండి జారిపడిన గోవింద్ పారాచూట్ సమయానికి తెరుచుకోకపోవడంతో ప్రమాదం జరిగింది. శిక్షణలో భాగంగా గోవింద్ తన రెండు చేతులను సహచరుల సహాయంతో పట్టుకొని గాల్లో తేలియాడారు. చేతులు జారిపోవడంతో కిందకు పడిపోతున్న గోవింద్ పారాచూట్ సమయానికి తెరుచుకోక మృతిచెందారు. బుర్ద్వాన్ జిల్లాలోని పనాగఢ్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో పారాట్రూపర్స్ ట్రైనింగ్ టీమ్ కమాండో గోవింద్ విధులు నిర్వహిస్తున్నట్లు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వెల్లడించింది. తీవ్ర గాయాలతో ఉన్న కమాండో గోవింద్‌ను వెంటనే బార్ద్వోరా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే అతను మరణించారని ధృవీకరించారు. నేడు స్వగ్రామానికి చందక గోవింద్ మృతదేహం చేరుకోనుంది.

# ఫ్యామిలీ డాక్టర్ ఓ రోల్ మోడల్

≫మీ ఇంటికి నడిచివస్తున్నాయి అని తెలిపారు. పేదలు ఆసుపత్రులు, పరీక్షా కేంద్రాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో అనేకమంది వివిధ రోగాలతో మంచానికే పరిమితమైనవారు ఉన్నారన్నారు. అలాంటి వారికి ఇంటికి వెళ్లి వైద్యం అందించేందుకే ఈ ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు. రానున్న రోజులలో మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఈ విధానాన్ని దేశంలో అన్ని రాష్ట్రాలు అవలంబించే రోజులు రానున్నాయని తెలిపారు. ఈ విధానంద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో ఇంటింటికి తిరిగి రోగుల సంఖ్యను, వారికున్న దీర్ఘకాలిక వ్యాధులను, ఇతర జబ్బులను రికార్డు చేయడం జరుగుతుందన్నారు. ఆ రికార్డు ఆధారంగా ఆ విలేజ్ క్లినిక్‌లో ఉన్న వైద్యులచేత ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని అందించడం జరుగుతుందని జగన్మోహన్‌రెడ్డి వివరించారు. ఈ విలేజ్ క్లినిక్‌లలో 14రకాల పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ క్లినిక్‌లలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే అవకాశం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైద్యం చేసేటప్పుడు ఏదైనా సమస్య ఏర్పడితే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పెషల్ డాక్టర్స్‌ను సంప్రదించే అవకాశం ఉంటుందన్నారు. ఈ క్లినిక్‌లలో అవసరమైన డాక్టర్లను, వైద్య సిబ్బందిని, ఇప్పటికే నియమించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి మండలానికి రెండు పిహెచ్‌సిలు ఉండే ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామని ఇదికూడా మన ప్రభుత్వం వచ్చిన తరువాతనే జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు. దేవుడిదయతో, ప్రజల ఆశీస్సులతో రాబందుల్లాంటి ప్రతిపక్షాలతో ఒంటరిపోరాటం చేస్తున్నానని తెలిపారు. నాకు వ్యతిరేకంగా రెండు పత్రికలు, నాలుగు టివిఛానళ్లు, ఒక దత్తపుత్రుడు నిలబడినా నేను భయపడేదిలేదని, మీ ఆశీస్సులతో తిరిగి 2024లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు. మంత్రి విడదలరజిని చిలకలూరిపేట నియోజకవర్గానికి కావలసిన పలు పనులను కోరారని వాటిని తీర్చవలసిన బాధ్యత నాపై ఉందన్నారు. ఎమ్మెల్యే అడిగిన మున్సిపాలిటీలో పట్టణ ప్రజలకు మంచినీటి సౌకర్యం కోసం అమృత్ పథకం పూర్తి కావటానికి రూ.63కోట్లు నిధులు కావలసి ఉంటుందని అడిగారని దానిని ప్రభుత్వం నుంచి ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అదేవిధంగా ముస్లిం మైనారిటీల ఖబరస్థాన్ కోసం 3ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారని, దానికి కూడా వెంటనే కేటాయించమని జిల్లా కలెక్టర్‌కు చేయవలసిన ఆదేశాలు జారీ చేస్తున్నానని తెలిపారు. అదేవిధంగా పట్టణంలో అంబేద్కర్ భవన్, కాపు భవన్, బిసి భవన్‌ల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలు సక్రమంగా పనిచేయక శిథిలావస్థలో ఉన్నాయని వాటిని పునరుద్ధరించడానికి కావలసిన నిధులు కూడా కోరిన కోరిక మేరకు వాటికి కావలసిన నిధులను కూడా ప్రభుత్వం నుంచి ఏర్పాటు చేస్తామన్నారు.

**నాకు రాజకీయభిక్ష పెట్టిన సిఎం జగన్: మంత్రి రజని**

మంత్రి విడదల రజిని మాట్లాడుతూ సాధారణ బిసి మహిళ అయిన తనకు చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి శాసనసభ్యురాలిగా పోటీచేసే అవకాశం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కల్పించారని, అనంతరం తనకు క్యాబినెట్‌లో మంత్రి పదవి ఇవ్వటం రాజకీయంగా మీరు పెట్టిన భిక్షేనని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలిపారు. తాను బ్రతికినంతకాలం మీ ఆశయసాధనే లక్ష్యంగా, మీరు నాకు అప్పగించిన కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వహిస్తానని మంత్రి తెలిపారు. ఆదే విధంగా చిలకలూరిపేట నియోజకవర్గానికి కావలసిన పలు పనులకు నిధులను, వివిధ వర్గాలకు చెందిన భవనాలను నిర్మించాలని, ఎత్తిపోతల పథకాల పునర్నిర్మాణానికి సహాయం కావాలని, పట్టణ మంచినీటి పథకానికి రూ 63కోట్లు నిధులు కావాలని, మంచి మనస్సుతో వాటిని ఈ వేదిక ద్వారా తెలియచేస్తేరని ముఖ్యమంత్రికి తెలియచేశారు.

**సిఎం జగన్‌కు ఘనస్వాగతం**

కాగా తొలుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని హెలిప్యాడ్ వద్ద వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, ఆమె భర్త విడదల కుమారస్వామి, ఆమె మామ విడదల లక్ష్మీనారాయణ, మరిది విడదల గోపి స్వాగతం పలికారు. శాసమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. తొలుత లింగంగుంట్ల గ్రామంలో ముఖ్యమంత్రి విలేజ్ క్లినిక్‌ను ప్రారంభించారు. క్లినిక్, వైద్యులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. తదుపరి వారందరితో ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్ గ్రూప్ ఫోటో దిగారు. కాగా వేదికపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల శాఖమంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ హెన్రి క్రిష్టినా, శాసనసభ సభ్యుడు పిన్నింటి రామకృష్ణారెడ్డి, నంబూరి శంకరరావు, బొల్లా బ్రహ్మనాయుడు, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, శాసనమండలి సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మర్రి రాజశేఖర్, తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా ఈ సభకు నియోజకవర్గం,ఇతర నియోజకవర్గానుంచి సుమారు 15వేలమంది కార్యకర్తలు పాల్గొన్నారు.



గురువారం గుజరాత్‌లోని సలంగ్‌పురధామ్‌లో భారీ హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర హోంమంత్రిఅమిత్‌షా

# గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** కరుణామయుడైన ఏసు క్రీస్తు ప్రభువు జీవితమే త్యాగానికి చిహ్నమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఆ ప్రభువును శిలువవేసిన గుడ్‌ఫ్రైడే రోజు, ఆ తరువాత ఆయన మరణాన్ని జయించిన పునరుజ్జీవించిన రోజు ఈస్టర్ అన్నారు.ఈ రెండు మానవాళి చరిత్రను మలుపులు తిప్పిన ఘట్టాలు అని సీఎం జగన్ అన్నారు.మానవళి పట్ల ప్రేమ,నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులేని త్యాగం ఇవన్ని తన జీవితం, బోధనలు ద్వారా జీసెస్ లోకానికి ఇచ్చిన సందేశాలు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# శిశుమరణాల నియంత్రణకు చర్యలు

≫ పోషక విలువలతో కూడిన ఆహారంలేకపోతే,అది పిల్లలు మేదస్సు,ఎదుగుదలలో కనిపిస్తోందన్నారు. తల్లిదండ్రులకు తగ్గట్లుగా పిల్లలు ఎదుగదల లేకుండా ఉన్నారన్నారు.ఇవన్ని తెలిసినా కుడా ఎవ్వరు పటి ్టంచుకోలేదన్నారు.అందుకే మన ప్రభుత్వం ముందుకు అడుగు వేసిందన్నారు. 55607 అంగన్‌వాడీల పరిధిలో పూర్తి మార్పులు చేస్తూ పీపీ-1,పీపీ-2లను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు..వైఎస్సార్ సంపూర్ణపోషణ పథకం,వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ప్లస్ పథకాల ద్వారా దాదాపు 30.16లక్షల మంది అక్కచెల్లెమ్మలకు లబ్ది అన్నారు.గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడి పాలు, అన్నం, పప్పు, కూరగా యలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కి, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్ధిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87. 12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అన్నం.పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కి, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు. ఈ అంశాలన్నింటి సీఎం జగన్ తన ప్రసంగంలో వివరిస్తూ సంపూర్ణ పోషణ పథకంలో మెనుపరంగా ఇంకా ఏమైనా మార్పులు తీసుకుని రావాలంటే అధికారులు సూచించాలన్నారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:06/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 158862
2nd Prize Rs.7000/- 39649
3rd Prize Rs.3500/-
06930 09885 29839 32246 48848
50727 58691 67202 79922 90946
4th Prize Rs.200/-
0321 0824 3394 3398 5654 6660 7735
8925 9497 9628
5th Prize Rs.100/-
1778 2106 5687 5938 6250 6864 7157
7271 8028 9331
6th Prize Rs.50/-
0106 1985 3553 4815 6058 7656 8780
0236 2040 3685 4842 6095 7821 8805
0623 2132 3844 4933 6254 7827 8871
0779 2177 3901 5088 6259 7914 9154
0915 2261 4310 5115 6538 8064 9207
0962 2306 4320 5192 6622 8150 9217
1004 2376 4330 5258 6801 8201 9411
1164 2483 4364 5469 6978 8290 9614
1496 2685 4429 5490 7191 8386 9615
1715 2714 4520 5516 7242 8399 9640
1742 2715 4563 5526 7247 8400
1794 2763 4681 5605 7317 8412
1838 2926 4700 5718 7370 8447
1854 3055 4740 5936 7385 8598
1945 3252 4811 5987 7545 8684

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 135134
2nd Prize Rs.7000/- 30026
3rd Prize Rs.3500/-
03122 06102 06682 15587 49506
71907 73176 76305 79128 93666
4th Prize Rs.200/-
0290 0468 1214 1336 4943 5384 6550
6930 8391 9210
5th Prize Rs.100/-
0070 1085 1400 1414 6053 6302 7613
8694 9452 9808
6th Prize Rs.50/-
0035 2129 3766 4881 6341 8115 9215
0148 2168 3827 4957 6368 8140 9229
0193 2339 3905 4986 6520 8143 9301
0439 2417 3906 5095 6686 8480 9372
0891 2537 3988 5219 6849 8513 9428
1141 2629 4075 5266 6978 8570 9687
1181 2826 4086 5298 7116 8648 9811
1487 2915 4103 5376 7290 8683 9849
1627 3307 4104 5391 7537 8878 9930
1646 3361 4175 5490 7629 8922 9995
1870 3420 4183 5979 7661 8972
1878 3481 4205 5998 7727 8992
1879 3652 4207 6113 7883 9086
1895 3677 4497 6129 7994 9099
1946 3714 4687 6255 8027 9170

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:06/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 249386
2nd Prize Rs.7000/- 41530
3rd Prize Rs.3500/-
00521 18420 19628 20798 28048
30519 40058 41992 57782 82434
4th Prize Rs.200/-
0077 0129 1406 3062 3659 4593 5278
7926 8807 8823
5th Prize Rs.100/-
0740 0827 4332 5592 6025 6233 7769
8677 9122 9331
6th Prize Rs.50/-
0107 1827 2813 5025 6347 8231 9173
0195 1894 3057 5053 6433 8243 9205
0250 2001 3091 5145 6509 8383 9466
0316 2033 3106 5389 6919 8399 9502
0631 2071 3177 5394 7083 8419 9574
0764 2146 3369 5412 7256 8514 9636
0814 2255 3531 5488 7370 8547 9693
0990 2276 3607 5596 7488 8549 9782
1003 2471 3713 5597 7539 8624 9808
1110 2551 3772 5643 7603 8645 9811
1304 2595 3917 5686 7703 8728
1465 2660 3958 5805 7956 8775
1563 2667 4094 5896 8017 8809
1737 2753 4511 5949 8129 8875
1819 2772 4582 6074 8153 8962

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 479148
2nd Prize Rs.7000/- 89516
3rd Prize Rs.3500/-
13294 38631 48182 48667 54362
55255 57291 83692 88643 94378
4th Prize Rs.200/-
0350 2268 2821 3326 3337 4349 4845
5393 5840 9396
5th Prize Rs.100/-
0077 0295 0670 2066 4062 6404 7264
8044 8341 9117
6th Prize Rs.50/-
0086 1809 3047 4343 5885 7571 9236
0095 2072 3196 4421 6157 7648 9251
0197 2089 3252 4434 6183 7706 9295
0248 2100 3284 4601 6201 7708 9338
0511 2168 3486 4772 6237 7846 9354
0632 2183 3547 4825 6343 7950 9460
0685 2210 3581 4933 6388 8118 9740
0864 2322 3611 4938 6391 8290 9866
0904 2484 3799 4955 6535 8371 9879
0912 2516 3931 5152 6608 8386 9956
1486 2527 3966 5243 6657 8412
1534 2624 3967 5411 6761 8426
1592 2918 4021 5427 7123 8956
1671 2924 4137 5772 7153 9158
1769 2928 4325 5862 7163 9187

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:06/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 972893
2nd Prize Rs.7000/- 46300
3rd Prize Rs.3500/-
03987 21513 23710 54072 55775
59197 63928 68622 69220 99553
4th Prize Rs.200/-
0431 0823 2023 4025 5101 5397 7430
7748 7752 8621
5th Prize Rs.100/-
2308 2409 4087 5005 5220 5574 5630
6205 6473 7897
6th Prize Rs.50/-
0087 1302 2465 3370 5115 6956 8882
0217 1374 2486 3707 5134 7092 8919
0328 1420 2508 3717 5339 7466 9090
0457 1548 2530 3827 5386 7483 9411
0523 1616 2597 3840 5425 7528 9461
0703 1724 2686 3878 5512 7638 9491
0874 1839 2723 3973 5741 7702 9610
0887 1849 2864 3978 5800 8363 9616
0918 1957 2918 4096 5970 8411 9814
0958 2080 3044 4305 6028 8455 9931
1101 2132 3057 4396 6093 8469
1112 2181 3060 4457 6302 8625
1121 2292 3071 4607 6384 8720
1147 2307 3173 4729 6392 8776
1241 2434 3324 4959 6826 8823

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 662875
2nd Prize Rs.7000/- 58163
3rd Prize Rs.3500/-
11796 15726 44854 52123 65994
71189 72121 82235 82591 86778
4th Prize Rs.200/-
0979 1600 2295 2484 3096 4969 5885
6100 6436 6582
5th Prize Rs.100/-
0091 1325 3846 4459 4910 5704 5928
7919 8576 9739
6th Prize Rs.50/-
0089 1726 3674 5445 6910 8252 9115
0135 2145 3715 5467 6955 8308 9264
0158 2239 3735 5630 6959 8322 9322
0336 2393 4003 5695 7231 8404 9397
0524 2776 4051 5827 7284 8549 9408
0621 2827 4428 5841 7299 8645 9767
0660 2924 4487 5890 7352 8652 9788
0766 2933 4538 6019 7414 8657 9839
0769 3045 4779 6154 7465 8691 9993
0882 3129 4815 6207 7472 8724 9998
0980 3445 4839 6527 7495 8824
1240 3454 5101 6531 7655 8846
1243 3478 5223 6539 7845 8958
1516 3494 5255 6592 8126 9051
1604 3635 5376 6760 8206 9058

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:06/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 113624
2nd Prize Rs.7000/- 54840
3rd Prize Rs.3500/-
08409 08453 27128 37989 44197
52893 72826 83504 87831 88155
4th Prize Rs.200/-
0678 2557 2611 3891 4155 4491 5086
5619 6049 8451
5th Prize Rs.100/-
2846 3988 4276 4302 4746 6089 6512
9432 9585 9936
6th Prize Rs.50/-
0035 1054 3016 4475 5790 7352 8744
0216 1197 3052 4512 5824 7387 8853
0258 1422 3059 4524 5953 7592 8926
0310 1462 3093 4574 5973 7593 8949
0415 1916 3216 4587 5991 7679 9029
0422 1969 3552 4814 6156 7699 9050
0540 1974 3586 4868 6209 7778 9110
0565 2165 3620 4960 6381 7784 9369
0628 2215 4066 4993 6396 7855 9453
0638 2350 4165 5048 6513 8032 9680
0782 2397 4238 5074 6532 8312
0911 2423 4293 5104 6613 8376
0954 2563 4304 5116 6791 8410
0967 2649 4321 5457 6826 8438
1048 2882 4402 5617 7210 8740

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 393259
2nd Prize Rs.7000/- 94777
3rd Prize Rs.3500/-
40449 45604 46644 64861 73495
75281 87964 88110 95891 98996
4th Prize Rs.200/-
0945 2858 3269 4139 5082 6315 8021
8134 8150 9234
5th Prize Rs.100/-
1681 2169 3216 3821 3876 4094 6637
8747 9084 9364
6th Prize Rs.50/-
0110 1801 3243 4908 6120 7142 9160
0120 1863 3477 4984 6142 7169 9191
0132 1895 3569 5122 6172 7281 9247
0182 2240 3581 5143 6448 7283 9328
0215 2302 3697 5297 6452 7495 9367
0264 2373 3777 5321 6552 7613 9369
0433 2531 4053 5392 6565 7679 9408
0441 2552 4070 5474 6576 7710 9556
0518 2560 4076 5660 6621 7750 9580
0593 2587 4218 5781 6650 7851 9721
1070 2617 4464 5836 6651 7959
1329 2677 4477 5885 6694 8512
1346 2703 4557 5936 6754 8832
1534 2788 4709 5980 6758 8835
1631 2872 4858 6096 6778 8881

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:06/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 549128
2nd Prize Rs.7000/- 85845
3rd Prize Rs.3500/-
01531 03354 26453 36546 52968
58594 68067 72497 75216 81587
4th Prize Rs.200/-
0128 0344 1153 1445 3162 3478 4003
5513 6252 7580
5th Prize Rs.100/-
2747 3595 4166 5384 5425 6395 7217
7322 7730 8923
6th Prize Rs.50/-
0060 1175 2562 4093 5490 6727 9075
0135 1201 2592 4366 5627 6747 9104
0257 1305 2751 4373 5644 6895 9195
0274 1329 2884 4440 5690 6952 9208
0309 1452 2890 4487 5879 7263 9218
0317 1457 3164 4634 5886 7329 9340
0362 1685 3466 4669 5963 7424 9672
0438 1771 3570 4749 6176 7539 9775
0678 1854 3670 4826 6180 8044 9865
0696 2212 3735 5036 6251 8381 9984
0699 2230 3816 5066 6313 8540
0732 2260 3948 5129 6410 8755
0743 2365 4011 5167 6493 8792
0811 2491 4086 5169 6532 8909
0963 2510 4092 5360 6625 9027

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 263673
2nd Prize Rs.7000/- 37493
3rd Prize Rs.3500/-
01770 04504 07682 33120 47542
67869 76924 86495 90263 91975
4th Prize Rs.200/-
0084 1721 2802 7212 7328 7444 7747
7871 8647 9507
5th Prize Rs.100/-
0026 0429 0606 1149 1629 2897 3893
4130 4800 6232
6th Prize Rs.50/-
0135 1139 3594 4891 6540 7757 9353
0246 1365 3639 5048 6714 7834 9428
0361 1528 3709 5101 6814 7977 9464
0446 1941 3762 5123 6950 8067 9541
0462 2354 3883 5311 7090 8151 9785
0464 2420 3933 5331 7248 8184 9826
0475 2491 3934 5498 7424 8229 9879
0619 2524 3994 5583 7436 8317 9891
0624 2589 4009 5842 7459 8484 9894
0636 2609 4109 5878 7521 8538 9910
0681 2931 4193 6063 7523 8689
0812 3080 4232 6087 7566 9084
0828 3222 4238 6242 7623 9132
0873 3245 4453 6285 7689 9139
0905 3421 4766 6498 7753 9264

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:06/04/23

SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 893939
2nd Prize Rs.7000/- 14638
3rd Prize Rs.3500/-
17968 24715 34674 35485 46862
57413 64553 76942 86442 90645
4th Prize Rs.200/-
4266 5093 5771 6000 6376 6943 7082
7899 9633 9740
5th Prize Rs.100/-
1196 2976 3599 7216 8576 9081 9719
9776 9819 9851
6th Prize Rs.50/-
0026 1459 2384 4307 5698 7692 9339
0150 1493 2419 4604 5916 7851 9341
0408 1521 2573 4613 5920 7928 9351
0495 1594 2879 4630 5938 7995 9427
0749 1619 2990 4650 6103 8071 9545
0833 1641 3064 4707 6530 8072 9577
0839 1773 3128 4841 6560 8127 9713
0882 2025 3260 4871 6584 8250 9862
0985 2180 3349 5085 7148 8357 9867
1016 2197 3572 5157 7233 8552 9952
1068 2261 3641 5268 7365 8660
1070 2279 3670 5272 7385 8743
1282 2281 3975 5287 7484 8784
1371 2289 4044 5431 7517 9227
1402 2328 4293 5450 7555 9314

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 479126
2nd Prize Rs.7000/- 57894
3rd Prize Rs.3500/-
13654 25865 37967 45683 51586
69696 79423 89524 94662 95350
4th Prize Rs.200/-
0897 1246 3404 4380 4510 4683 4736
4787 5444 8048
5th Prize Rs.100/-
0063 0230 0920 1328 1590 4835 5013
8036 9570 9662
6th Prize Rs.50/-
0075 1415 3602 5071 6639 7991 9042
0373 1555 3608 5162 6660 8108 9294
0429 1774 3724 5345 6667 8114 9301
0460 2121 3873 5399 6731 8153 9302
0544 2130 4089 5475 6889 8159 9498
0546 2176 4150 5517 6893 8386 9577
0632 2369 4239 5523 6959 8396 9683
0729 2416 4249 5608 7006 8431 9736
0797 2475 4423 5745 7408 8482 9817
0828 2621 4426 5915 7543 8520 9921
0884 2668 4576 6198 7566 8552
0895 2784 4621 6329 7682 8559
1046 3042 4709 6352 7689 8737
1293 3465 4986 6430 7724 8894
1411 3490 4992 6520 7741 8980

# ఢిల్లీ యాత్ర తాత్పర్యం?

≫ తగ్గించుకున్నట్టుగా చెబుతున్నారు. పవన్‌కల్యాణ్ ఎప్పుడూ అపాయింట్‌మెంట్లు అడగరు మహా అయితే ఏడాదికోసారి అడుగుతారేమో. అదీ కూడా రాష్ట్ర రాజకీయాలపై చర్చించడానికే తాను రిక్వెస్ట్ చేస్తే ప్రధాని అపాయింట్‌మెంట్ ఇస్తారన్న నమ్మకంతో గతంలో చేనేతల్ని ఢిల్లీకి తీసుకెళ్తానని పవన్ మాటిచ్చారు కానీ అపాయింట్‌మెంట్ గగనం కావడంతో ఆ హామీని నెరవేర్చలేకపోయారు ఢిల్లీకి వెళ్తే బిజెపిలో టాప్ టు ఇద్దరూ అపాంట్‌మెంట్లు ఇవ్వకపోవడంతో రాష్ట్ర బిజెపి నేతల్ని తక్కువ చేసి..తమ దగ్గరకు వస్తే తాము ఎందుకు ప్రాధాన్యం ఇస్తామమన్న సంకేతాల్ని పంపినట్లయిందన్న వాదన వినిపిస్తోంది. పవన్‌కల్యాణ్, నాదెండ్ల మనోహర్ ఢిల్లీ పర్యటన సమయంలో బిజెపి సోషల్ మీడియా టీం ఢిల్లీలోనే ఉంది పవన్ కంటే ముందే వారితో నడ్డా భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలపైనా చర్చించారు తర్వాత పవన్‌తో నడ్డా భేటీ అయ్యారు ఈ రెండు సమావేశాలు తర్వాత బిజెపి నేతలకు ఓ క్లారిటీ వచ్చింది అదేమిటన్నది స్పష్టంగా చెప్పకపోయినా తాము ఎవరినో ఓడించడానికి లేదో ఎవరినో గెలిపించడానికి రాజకీయాలు చేయడంలేదని.. తామే అధికారంలోకి రావాలునుకుంటున్నామని స్పష్టత ఇచ్చారు. ఎలా చూసిన పవన్‌కల్యాణ్ విషయంలో బిజెపి హైకమాండ్ తమ అసలైన రాజకీయాన్ని ప్రారంభించిందని అంటున్నారు.

# బ్రాండ్ అంబాసిడర్

≫ సంగమేశ్వర జోడు లింగాల స్వామి ఆలయాన్ని లోకేష్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం సాయంత్రం గార్లదిన్నె మండలంలోని కోటంకవద్ద శింగనమల నియోజకవర్గంలోకి ప్రవేశించింది. కూడేరు మండలంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేయగా, గార్లదిన్నె మండలంలో టిడిపి టూమెన్ కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, మరో నేత బండారు శ్రావణి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. శుక్రవారం రోజు గార్లదిన్నెలో నిర్వహించే భారీ బహిరంగ సభలో లోకేష్ ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం జరిగిన వివిధ కార్యక్రమాల్లో నారా లోకేష్ మాట్లాడుతూ.. టిడిపి హయాంలో డ్రిప్ సౌకర్యం పెద్ద ఎత్తున ఇవ్వడం వల్లే ఎక్కడ చూసినా పచ్చని పొలాలు కనిపిస్తున్నాయన్నారు. డ్రిప్ పరికరాలకు ఎక్కువ సబ్సిడితోనే రైతులకు టిడిపి అందించిందన్నారు. టిడిపి గెలిచిన వెంటనే వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేసి ఫీజు రీయెంబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తామన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే నియోజకవర్గం వారీగా బిసిలకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. టిడిపి హయాంలో అనేక బిసి కార్పోరేషన్ల ద్వారా బిసిలను ఆదుకున్నామని వైఎస్సార్సీ హయాంలో బిసిలకు ఏమి జరగలేదన్నారు. టిడిపి వల్లనే బిసిలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని, వైఎస్ జగన్ సీఎం అయ్యాక 10 శాతం తగ్గించి 16,500 పదవులను బిసిలకు దూరం చేసి రాజకీయంగా దెబ్బకొట్టారన్నారు.

## వారం - వర్జ్యం

**7-4-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి
పాడ్యమి ఉ.09-59; చిత్త మ.01-23
వర్జ్యం రా.07-04 ల 08-41
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం. వ్యాపారులకు పోటీ అధికం.

**వృషభం:** రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**సింహం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** విద్యార్థులకు శ్రమ అధికం. వృత్తి రంగాల్లో వున్నవారికి రుణాలు లభిస్తాయి.

**తుల:** విద్యార్థులకు విజయం లభిస్తుంది. శత్రువులపై విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** ఉద్యోగులకు ధన లాభం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**ధనుస్సు:** సోమరితనం దరిచేరనివ్వకండి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**మకరం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**కుంభం:** ప్రయాణం లాభిస్తుంది. కోర్టు వ్యవహారాలకు హాజరు కావాల్సి వస్తుంది.

**మీనం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. వ్యాపారులకు పోటీ ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రేపు తిరుపతికి 'వందే భారత్'

≫ ముంబై, కన్యాకుమారి, వారణాశి, మైసూరు, కేరళ( తిరువనంతపురం),యశ్వంత్‌పూర్,బెంగుళూరు, చెన్నై, షిర్డీ,గోవా, దేశరాజధాని నగరం ఢిల్లీ ,విశాఖపట్నం ఇలా 70వరకు తిరుపతి రైల్వేస్టేషన్‌కు రోజూ వస్తున్నాయి. యాత్రికుల రద్దీ, తిరుపతి ప్రాధాన్యతతో అంతర్జాతీయ రైల్వేస్టేషన్‌గా కోట్లాదిరూపాయలు వ్యయంతో ఆధునీకరిస్తున్నారు. ఈ సమయంలో రైల్వేశాఖ విద్యుత్‌తో మరింత వేగంగా నడిచే 'వందేభారత్ రైలు'ను రేపు సికింద్రాబాద్-తిరుపతి మధ్య నడపనుంది. ఈ తొలివందేభారత్ రైలు తిరుపతికి శనివారం మధ్యాహ్నం చేరుకోనుంది. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు, చర్యలు తిరుపతి రైల్వేస్టేషన్ అధికారులు,గుంతకల్లు డివిజన్ అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ రైలు కేవలం 8గంటల వ్యవధిలోనే తిరుపతి-సికింద్రాబాద్ మధ్య ప్రయాణం సాగించనుంది. దీనివల్ల చాలా డిమాండ్ యాత్రికుల నుంచి ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# వందేభారత్ తాజా వేళలు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈనెల 8న ప్రారంభించనున్న సికింద్రాబాద్-తిరుపతి-సికింద్రాబాద్ వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు సంబంధించిన రాకపోకల వివరాలను వెల్లడిస్తూ న్యూ ఢిల్లీలో రైల్వే బోర్డు తాజాగా గురువారం సాయంత్రం ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 08న, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అట్టహాసంగా జరిగే కార్యక్రమంలో సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవ రైలు వేళలు ఇలా ఉన్నాయి. ఈనెల 08న శనివారం ఉదయం 11:30 సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, చర్లపల్లి 11:45/50, నల్గొండ మధ్యాహ్నం 1:05/10, మిర్యాలగూడ 01:40/45, పిడుగురాళ్ల 02-30/35, గుంటూరు 3:35/45, తెనాలి సాయంత్రం 4:15/20, బాపట్ల 4:50/55, చీరాల 05/10/15, ఒంగోలు 05-50/55, నెల్లూరు 07:10/15, గూడూరు 07:35/40, తిరుపతికు రాత్రి 09:00 గంటలకు చేరుకుంటుంది.

**రెగ్యులర్ సర్వీసులు :**

మంగళవారం మినహా వారంలో ఆరు రోజులు మాత్రమే తిరిగే సికింద్రాబాద్- తిరుపతి- సికింద్రా బాద్ వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు. ఈ నెల 9నుంచి తిరిగే రెగ్యులర్ సర్వీసులను సంబం ధించిన రాకపోకల తాజా వేళల వివరాలను సైతం రైల్వే బోర్డు గురువారం సాయంత్రం జారీ చేసిన ఆదేశాలమేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి నుంచి సికింద్రాబాద్‌వెళ్లే నెంబర్ 20702 వందేభారత్ రైలుతిరుపతి నుంచి మధ్యాహ్నం 3:15 గంటలకు బయల్దేరి, నెల్లూరు 05:19/20, ఒంగోలు 06:29/30, గుంటూరు 07:45/50, నల్గొండ 10:09/10, సికింద్రాబాద్‌కు రాత్రి 11:45 గంటలకు చేరుకుంటుంది. అలాగే ఈ నెల 10 నుంచి సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 20701 వందేభారత్ రైలు సికింద్రాబాద్ నుంచి ఉదయం 6:00 గంటలకు బయల్దేరి నల్గొండ 7:19/20, గుంటూరు 9:45/50, ఒంగోలు 11:09/10, నెల్లూరు 12:29/30, తిరుపతికు మధ్యాహ్నం 2:30 గంటలకు చేరుకుంటుంది.

# నగదు రహిత వైద్యసాయం రూ.5లక్షలు చేయండి

## టిటిడి ఉద్యోగుల విజ్ఞప్తి



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రాష్ట్రంలోనే మినీ సచివాలయంగా దాదాపు 7వేల మందిపైచిలుకు ఉద్యోగులతో నడుస్తున్న ప్రపంచ ప్రసిద్ధ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో వివిధ హోదాల్లో పలు విభాగాల్లో సేవలందిస్తున్న ఉద్యోగులకు నగదు రహితవైద్యసాయం పెంచాలని ఉద్యోగ సంఘాల జెఎసి పదేపదే విజ్ఞప్తి చేస్తోంది. ఇప్పటివరకు 3లక్షలు రూపాయలుగా ఉన్న ఈ సదుపాయాన్ని మరింతగా పెంచాలని ఉద్యోగులు డిమాండ్‌చేస్తున్నారు. ప్రస్తుతం తిరుపతిలో స్విమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో టిటిడి ఉద్యోగులకు వారి కుటుంబసభ్యులకు ప్రత్యేక వైద్యం సదుపాయం ఉందని, మరో కార్పొరేట్ ఆస్పత్రికి కూడా ఈ సదుపాయం వర్తింపజేయాలని పట్టుబడుతున్నారు. ఈ విషయంగా ఇప్పటికే పలుమార్లు టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిని కలసి విజ్ఞప్తి చేసిన సందర్భాలు ఉన్నాయి. ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి కొలువైన తిరుమలకు స్వామివారి దర్శనార్థం దేశంలోని అన్నిప్రాంతాలనుంచి వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నారు. భక్తుల సంఖ్యకు తగ్గట్లు అంకితభావంతో, సేవా భావ సేవలందిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే దిశగా పాలకమండలి, అధికారులు చొరవచూపాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.

ఉద్యోగుల సేవలతోనే భక్తుల రద్దీ పెరిగినా సంతృప్తికరంగా స్వామివారిని దర్శించుకునేలా సదుపాయాలు కల్పిస్తున్నారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో 2023-24 వార్షిక బడ్జెట్‌నూ కూడా భారీ అంచనాలతో 4,411.68కోట్ల రూపాయలతో రూపొందించి ఆమోదించిన విషయం విదితమే. ఇందులో 194.10కోట్ల రూపాయలు టిటిడి ఆస్పత్రులు, వైద్యశాలలు, స్విమ్స్,బర్డ్‌కు మందుల కొనుగోళ్లు, వైద్యపరికరాలకు కేటాయించారు. ఈ మొత్తాన్ని కూడా పెంచాలనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కరోనా వైరస్ వ్యాప్తి సమయంలో తిరుమలకు భక్తులను అనుమతించి స్వామివారి దర్శనాలు చేయించడంలో అధికారులకు అన్ని విధాలా ఉద్యోగులు, సిబ్బంది సహకరించారనే వాదన వినిపిస్తున్నారు. మూడేళ్ల క్రిందట కరోనా సమయంలో వెయ్యిమంది వరకు ఉద్యోగులు, సిబ్బంది, అర్చకులు వైరస్ బారిన పడినపుడు వైద్యఖర్చులు ఉద్యోగులు తమ సొంత నిధుల నుంచి వెచ్చించారనేది బహిరంగంగా చెబుతున్నారు.

అప్పట్లో కొంతవరకు టిటిడి సహక రించినా వైద్యంకోసం ఉద్యోగులు తొలుత తమ జేబుల్లోంచి ఖర్చుపెట్టుకున్నారనేది ఆవేదన. టిటిడిలో పనిచేస్తున్న ఉద్యోగులు అనారోగ్యం బారిన పడితే మెరుగైన వైద్యంకోసం అత్యాధునిక వైద్య చికిత్సలకు తిరుపతి స్విమ్స్ ఆస్పత్రితోబాటు బర్డ్ ఆస్పత్రి, ఇంకా బెంగుళూరు. హైదరాబాద్, చెన్నై నగరాల్లో కార్పొరేట్ ఆస్పత్రులను రెఫరెల్ ఆస్పత్రులుగా టిటిడి గుర్తించింది. గుర్తించిన ఆస్పత్రుల్లో ఉద్యోగుల నగదు రహిత వైద్యంకోసం స్లాబ్‌ను 3లక్షల రూపాయలు నుంచి ఐదులక్షల రూపాయలు పెంచాలనే అభిప్రాయాన్ని వెలిబుస్తున్నారు. ఈ విషయమై రానున్న పాలకమండలి సమావేశంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకోగలరనే అభిప్రాయం ఉద్యోగసంఘాల్లో వ్యక్తమవుతోంది.



కుప్పంలో విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

# దేశంలో మోడీ, అమిత్‌షాల రహస్య అజెండా అమలు

## ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

**కుప్పం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాల రహస్య అజెండాలను దేశంలో అమలు చేస్తున్నారని ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ విమర్శించారు. గురువారం కుప్పంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం డిసిసి అధ్యక్షుడు డా॥ బిఆర్ సురేష్‌బాబుతో కలసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు దన్నుగా నిలుస్తోందని ఆ పార్టీకి నిధులు ఇచ్చే వారికి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో ఆర్ఎస్ఎస్ వ్యూహాలతో బిజెపి వైషమ్యాలు పెంచి దేశాన్ని విచ్ఛిన్నకరం చేయాలని చూస్తోందన్నారు. గతంలో లేని విధంగా తీవ్ర మత ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం దేశభక్తి ముసుగులో ఫాసిస్ట్ భావాలు ప్రదర్శిస్తోందని ఆరోపించారు. దేశాన్ని అదానీ లాంటి కొంతమంది పెట్టుబడిదారుల గుప్పెట్లో పెట్టారన్నారు. అదానీకి రైల్వేలు, ఎయిర్‌పోర్టులు, పోర్టులు కట్టబెట్టారన్నారు. అదానీ షెల్ కంపెనీలకు 20వేల కోట్ల పెట్టుబడులు ఎలా వచ్చాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు ఇంతవరకు సమాధానం లేదన్నారు. హిడెన్ బర్గ్ సంస్థ అదానీ అక్రమాలు బయటపెట్టడంతో ఆయన సంపద 17లక్షల కోట్లకు పడిపోయిందన్నారు. అదానీ ఉత్తరాది కంపెనీలా వ్యవహరిస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వ పాలనలో రాజ్యాంగ బద్ధ సంస్థలు పనిచేయడం లేదన్నారు. ఇడి, సిబిఐ, ఎన్నికల కమీషన్లను చివరకు న్యాయ వ్యవస్థలను సైతం గుప్పెట్లో పెట్టుకున్నారని ఆరోపించారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం దారుణమన్నారు. రాజ్యాంగం, దేశం, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటం సాగిస్తుందన్నారు. త్వరలోనే జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమం చేపడ్తామన్నారు. ఈనెల 24వ విజయవాడలో భారీసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అధికార వైఎస్సార్సీ ప్రధాని మోడీకి మోకరిల్లిందన్నారు. ఎపికి ప్రత్యేక హోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజ్ వంటివి రాలేదన్నారు. సిఎం జగన్, ప్రతిపక్ష నేత చంద్రబాబులతో ఒరిగింది ఏమీ లేదన్నారు. బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ, తెదేపా, జనసేన పార్టీలతో ప్రయోజనం లేదన్నారు. రాహుల్‌గాంధీ సస్పెన్షన్‌పై ఈ పార్టీలు కనీసం స్పందించడం లేదన్నారు. వీరికి బాధ్యత లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను వీడి వైఎస్సార్సీలో చేరిన నేతలను తిరిగి తాము ఆహ్వానిస్తున్నామని వైఎస్సార్సీలో బానిసలుగా ఉండవద్దని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో మైనింగ్, మట్టి మాఫియా రాజ్యమేలుతోందన్నారు. సమావేశంలో నేతలు వెంకటరమణ, రాజారాం, మురుగన్, ఇనాయతుల్లా, జయరాం, పళని, రంగప్ప, కేశవరాజు, ప్రమోద్, బాలాజీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'

**తిరుమల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలో గానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు, సలహాలు తెలిపేందుకు నేడు శుక్రవారం తిరుమలలో "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్‌కు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

# ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

## చేసిన మంచిని ప్రజలకు వివరిద్దాం

## అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను చూపుతున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త బ్యూరో:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని మనం చేసిన మంచిని ప్రతి ఇంటికీ వెళ్లి వివరిద్దామని అనంతపురం అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నగరంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై కార్పొరేటర్లు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీనేతలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 90 శాతం పైగా హామీలను అమలు పరిచామన్నారు. గత ప్రభుత్వానికి భిన్నంగా మాప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. పింఛన్ల కోసం గతంలో రోజుల తరబడి ఎదురు చూసే పరిస్థితి ఉండేదని, ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన సచివాలయ వార్డు వాలెంటీర్ వ్యవస్థ ద్వారా 1వ తేది తెల్లవారు జామునే గడప వద్దకే పింఛన్లు అందుతున్నాయన్నారు. అదే విధంగా నగరంలో రూ.600 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఆటోలు కూడా వెళ్లని చిన్న సందుల్లో కూడా సిమెంట్ రోడ్లు వేయించామన్నారు.

నగరం మీదుగా ఫోర్‌లైన్ రోడ్డు ఏర్పాటు చేశామని వివరించారు. మన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని వాటిని సమర్ధవంతంగా తిప్పికొడదామన్నారు. మా నమ్మకం నువ్వే జగన్‌కార్యక్రమంలోభాగంగా డోర్‌టూ డోర్ కార్యక్రమాన్ని నిర్వహించి గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించాలని సూచించారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, నగర అధ్యక్షుడు చింతా సోమశేఖర్‌రెడ్డి, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, జెసిఎస్ కన్వీనర్లు, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, చింతకుంట మధు, లక్ష్మన్న, పార్టీ అనుబంధ సంఘాల రీజనల్ కోఆర్డినేటర్లు రమేష్ గౌడ్, రిలాక్స్ నాగరాజు, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, సైఫుల్లా బేగ్, శ్రీదేవి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, మహిళా నగరాధ్యక్షురాలు కృష్ణవేణితోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# రూ. 160 కోట్లతో జి-20 సదస్సు పనులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో మహా విశాఖ నగరపాలక సంస్థ 160 కోట్లతో జి-20 సదస్సుకు సంబంధించి అభివృద్ధి పనులు చేపట్టినట్టు మేయర్ గొలగాని హరివెంకటకుమారి, మున్సిపల్ కమిషనర్ రాజాబాబు గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సదస్సు గతనెల 27 నుంచి 30 వరకూ బీచ్‌రోడ్డులోని రాడిసన్ బ్లూలో జరిగిన సంగతి తెలిసిందేనని వివిధ ప్రభుత్వ విభాగాలు సదస్సుకు సంబందించి సుమారు 400 మౌలిక వసతులు కల్పించినట్లు పేర్కొంటూ సుందరీకరణ పనులకు 115.7 కోట్ల రూపాయలు వ్యయపరిచినట్టు చెప్పారు. విశాఖపట్నం, విమానాశ్రయం నుంచి భీమిలి వరకు 127 పనులకు 32.62 కోట్లు ఖర్చుచేశామని అదేవిధంగా ఫిషింగ్ హార్బర్ నుంచి పార్కు హోటల్ వరకు 8.11 కోట్లు ఇతర ముఖ్యమైన మార్గాల్లో 230 పనులకు గాను 70.72 కోట్లు ఖర్చు చేశామన్నారు. పనుల్లో ఎక్కడ నాసిరకం లేదని సదస్సులో వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొనడంతో విశాఖపట్నం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నగరాల జాబితాలో చేరిందన్నారు.

ఇప్పటికే 83.40 కోట్లతో 360 పనులు వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిధులు మంజూరు చేయ లేదని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 50 కోట్ల విడుదల చేసిందని మిగిలిన మొత్తం త్వరలో ఇవ్వనుందని జీవీఎంసీ నోడల్‌ఏజెన్సీగా పనిచేసిందని పేర్కొన్నారు. విశాఖపట్నం గ్లోబల్ సిటీగా పురోందినట్లు తెలిపారు. తాటిచెట్లపాలెంలో 133 కుటుంబాలకు టిడ్కో ఇళ్లు ఇస్తామన్నారు. ఫుట్పాతులపై వ్యాపారాలు చేయరాదని వెండర్స్ జోన్లలో వ్యాపారాలు చేయాలని ఇందుకు సంబంధించి అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వాహనాలకు కొత్త రిజిస్ట్రేషన్ నంబరు!

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వ వాహనాలకు కొత్త రిజిస్ట్రేషన్ నెంబరు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి రవాణాశాఖ ప్రాథమిక నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఇకపై ప్రభుత్వ వాహనాలకు ఏపీ40జి అనే కొత్త రిజిస్ట్రేషన్ నంబరు ఇచ్చేందుకు వీలుగా మోటారు వాహనాల చట్టంలో సవరణ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. నూతనంగా ప్రభుత్వం కొనుగోలు చేసే వాహనాలకు ఇకపై ఈ సిరిస్‌తో నంబర్లుకు కేటాయించనున్నారు. వివిధ అవసరాల రీత్యా ప్రభుత్వం కొనుగోలుచేసే వాహనాలకు ఇకపై సిరీస్ నెంబర్లను కేటాయించనున్నారు. వివిధ అవసరాల రీత్యా ప్రభుత్వం కొనుగోలు చేసే వాహనాలకు ఇకపై 40 సిరిస్‌ను ఇవ్వనున్నట్లు నోటిఫికేషన్‌లో ప్రభుత్వం పేర్కొంది. 2018 చివరి నుంచి ప్రైవేటు వాహనాలకు రవాణా శాఖ 39 సిరిస్‌ను జారీ చేసింది. ప్రభుత్వ,ప్రైవేటు వాహనాలకు వేరు చేసేలా ఇకపై ఈ కొత్త సీరిస్‌ను తీసుకుని వచ్చారు. దీనిపై అభ్యంతరాలు సూచనలు, సలహాలను కోరుతున్నట్లు నోటిఫికేషన్‌లో రవాణాశాఖ పేర్కొంది.

# ఆకట్టుకున్న ముత్యాలమ్మ ముగ్గు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ ఆలయంలో జాతర సంబరాలు గురువారం మిన్నుముట్టాయి. విశేష సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క ప్రత్యేకతలుగా అమ్మవారికి అలంకారాలు జరిపారు. ఇక్కడ జాతర సంబరాలకు సంబంధించి ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చక్కటి ప్రణాళిక రూపొందించారు. ఆలయంలో జాతర సందర్భంగా 'ముత్యాలమ్మ ముగ్గు' లో అమ్మవారి రూపాన్ని ప్రతిబింబిపజేసారు. కళాకారులు అమ్మవారి రూపాన్ని కళ్ళకు కట్టినట్లు రంగులతో తీర్చి దిద్దారు.

**భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు:**

మూడు రోజుల పాటు సాంప్రదాయ పద్దతుల్లో అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహించారు. స్థానికంగా గ్రామదేవతగా శక్తి స్వరూపిణిగా భక్తజన కొంగు బంగారంగా ముత్యాలమ్మ కొలువు దీరి భక్తజనాలను అనుగ్రహిస్తున్నారు. ఏడు గంగమ్మల్లో ఒక గంగమ్మగా కొలువుదీరి అమ్మవారి భక్తజనాన్ని కటాక్షిస్తున్నారు. శక్తిస్వరూపిణి అయిన అమ్మవారిని మంగళ, శుక్ర, ఆదివారాల్లో ఉపవాస దీక్షలతో మహిళలు కొలుస్తూ తమ కోర్కెలను నెరవేర్చుకుంటున్నారు. భక్తజనాల కోర్కెలను అమ్మవారు మన్నిస్తూ కోరిన కోర్కెలను తీర్చే కల్పవల్లిగా బాసిల్లుతుంది. భక్తజన బాంధవిగా బాసిల్లుతున్న అమ్మవారి ఆలయంలో జాతర ఉత్సవాలను వైభవంగా ప్రత్యేక సాంప్రదాయ పద్దతుల్లో నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత. అన్ని చోట్ల జాతర ఉత్సవం అంటే మూలవిరాట్టుకు అభిషేకం చేసి ఉత్సవ మూర్తిని మూలస్థానంలో నిలిపి జాతర నిర్వహించడం ఆనవాయితీ. అయితే ఇందుకు భిన్నంగా ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి మూలవిరాట్టుకు ఎదురుగా అమ్మవారి వివిధ రూపాల్లో ముగ్గుగా తీర్చిదిద్ది పూజలు నిర్వహించి జాతర జరపడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. గ్రామీణ కులవృత్తుల మేళవించిన విభిన్న వారసత్వపు సాంప్రదాయాలకు ఈ జాతర అద్దం పడుతుంది. నేటి తరానికి సాంప్రదాయ వారసత్వపు చరిత్ర తెలియడం లేదు. నాటి ఈ సాంప్రదాయాలు నిగూఢమైన ఎన్నో విశేషాలతో కూడిన విజ్ఞానానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

**నిత్యసేవలు:**

ముత్యాలమ్మ జాతర సందర్భంగా ముత్యాలమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న జాతర సందర్భంగా గురువారం ఆలయం తరఫున నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. ఇక ఎప్పటికప్పుడు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, దుర్గా ప్రసాద్‌ల పర్యవేక్షణలో పరిశీలించారు. రాత్రి అమ్మవారిని దేదీప్యమానంగా అలంకరించి సప్పరంలో ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం పట్టణంలోని నాలుగు మాడావీధుల్లో సాగింది. ఒరెండేళ్ళ తరువాత భక్తుల భాగస్వామ్యంతో జాతరను భారీ ఎత్తుననిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కొందరు భక్తులు విరాళాల రూపంలో నగలను అందించారు.

# 36వేలమంది భక్తులకు తుంబురుతీర్థం పుణ్యస్నానాలు

**తిరుమల,ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఫాల్గుణ పౌర్ణమి పర్వదినం గురువారం మధ్యాహ్నం వరకు కలియుగవైకుంఠం ఏడుకొండల్లోని తుంబురు తీర్థంలో 36వేలమంది భక్తులు పుణ్యస్నానాలాచరించేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేశారు. రెండురోజులు పాటు తుంబురుతీర్థానికి అనుమతించి భక్తులకు సకలసౌకర్యాలు కల్పించారు. భక్తులకు నిరంతరాయంగా అల్పాహారం, అన్న ప్రసాదాలు, పాలు,మజ్జిగ అందించారు. తిరుమల పోలీసు, టిటిడి విజిలెన్స్, అటవీశాఖ, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది భక్తులకు చక్కటి సేవలందించడంతో ప్రశాంతంగా పుణ్యస్నానాలాచరించారు.

# ట్రిపుల్ ఐటీలో ప్రమాదవశాత్తు శానిటరీ కార్మికుడు మృతి

**నర్సాపురం - ప్రభాతవార్త:** నూజివీడ పట్టణంలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో శానిటరీ కార్మికునిగా విధులు నిర్వర్తిస్తున్న యలమందల గ్రామానికి చెందిన ముళ్లపూడి ప్రసాదరావు (30) ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. అప్పటి వరకు క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి, భోజనానికి వచ్చి కూర్చోగా, హఠాత్తుగా పడిపోవడంతో సమీపంలోని నూజివీడు ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఏడు నెలల బాబు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పట్టణ సీఐ ఎంవీవీఎస్ఎన్.మూర్తి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# మోక్ష సాధనకు సద్గురువులను ఆశ్రయించాలి!

## కాశీ పీఠాధిపతి దివ్యచైతన్య స్వామి



సభావేదిక మీద మాట్లాడుతున్న కాశీ రాజరాజేశ్వరి పీఠాధిపతి

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 6ప్రభాతవార్త:** మానవ జన్మ మహోన్నతమైనదని ఈ జన్మలో ప్రతిక్షణం మోక్షసాధనకు సత్‌గురువుల సత్సంగమం కోసం పరితపించాలని కాశీ రాజరాజేశ్వరి మఠం పీఠాధిపతి దివ్యచైతన్య స్వాములు పిలుపు నిచ్చారు. ఇక్కడి శుకబ్రహ్మాశ్రమంలో జరుగుతున్న గురుదేవులు పూజ్యశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి 25వ పుణ్యారాధన, 110వ జన్మదినోత్సవం, ఆశ్రమ 73వ వార్షికోత్సవం సందర్భంగా ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ ఏర్పాట్లను ఆశ్రమ వృద్ధ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి పర్యవేక్షణలో పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి అధ్యక్షతన జరుగుతున్నాయి. గురువారం ఆశ్రమ ఆవరణలోని జగద్గురు ప్రవచన వేదిక మీద దేశ నలుమూలల నుంచి వచ్చిన ఆశ్రమాధిపతులు, పీఠాధిపతుల సత్సంగమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి మాట్లాడుతూ సమాజంలో రోజు రోజుకు సామాజిక విలువలు నశిస్తున్నాయన్నారు. దీనికి కారణం మనలో ధార్మికత లోపించటమే అన్నారు. మానవుడు తన జన్మరహస్యాన్ని తెలుసుకోలేక ఉదయం లేచి నప్పటి నుంచి నిద్రించే వరకు 'సంపాదన సంపాదన, సంపాదనం'టూ తమ కాలాన్ని వెచ్చిస్తున్నారని దాంతో తనను భగవంతుడు ఎందుకు పుట్టించాడనే సత్యాన్ని మరచి పోతున్నారన్నారు. మానవుల్లో నిగూఢంగా ఉన్న ఆధ్యాత్మిక శక్తిని తట్టి లేపటానికే ఇలాంటి సాధుసమ్మేళనాలు, సత్సంగమ సభలు ఉపయోగపడతాయని వివరించారు.

**జీవితంలో సగంనిద్రకు సరిపోతుంది: దివ్యచైతన్య**

శుకబ్రహ్మాశ్రమంలో జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలు, సభల్లోభాగంగా గురువారం ఉదయం సభా కార్యక్రమాల్లో భాగంగా కాశీ రాజరాజేశ్వరి మఠం పీఠాధిపతి దివ్యచైతన్య స్వాములు హిందీలో తన అనర్గళ ఉపన్యాసం ఇచ్చారు. ఆయన మానవ జీవితం గురించి వివరిస్తూ మానవ జన్మ వందేళ్ల సుదీర్ఘమైనదని భావిస్తామన్నారు. కానీ జీవితంలో మానవుడు సగ భాగం నిదురకే సరిపోతుందన్నారు. గతంలో కేవలం రాత్రి వేళల్లోనే నిద్రించే వారని ప్రస్తుతం పగలు రేయి కూడా నిద్రపోతూ తమ జీవితరహస్యాన్ని తెలుసుకోలేక పోతున్నారన్నారు. ఇది తెలియజేసేందుకు ఇలాంటి సనాతన సభలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. బాల్యం వృద్ధాప్యంకు 25శాతం సరిపోతుందన్నారు. మిగిలిన 25శాతం కాలంలో మనం ఎంత కాలం జీవిస్తామో తెలియదు కానీ ఇహపర సుఖాల కోసం మనం పడే తాపత్రయం అంతా ఇంతా కాదన్నారు. మన జీవితానికే కాకుండా మరో ఐదారు తరాల కోసం సంపాదనలో పరుగులు తీస్తూ ఉన్నామన్నారు. గాలి బుడగ లాంటి జీవితం సత్యాన్ని మానవుడు గ్రహించేటట్లు చేసేది గురువు అన్నారు. ఆ గురు బోధనల కోసం ఆశ్రమాలను ఆశ్రయించకతప్పదన్నారు. ప్రతి క్షణాన్ని మోక్ష సాధన కోసం పరితపించాలని పరుగులు తీయాలన్నారు. భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి మహోన్నత మైనదని వివరించారు. ఆశ్రమాలు పవిత్రమైన ఆధ్యాత్మిక కేంద్రాలని అక్కడ గురువు బోధనలతో మోక్షసాధనకు ప్రయత్నించాలని కాశీ మఠాధిపతి వివరించారు. ఈ సభలో స్వాముల హిందీ ప్రసంగాలను వశిష్టాశ్రమ పీఠాధిపతి స్వస్వరూపానందగిరి స్వామి తెలుగులో అనువదించారు. సభలో కాశి గంగామహల్ పీఠాధిపతి దేవానందగిరి స్వామి, కొక్కర వేడు శ్రీశంకరానందగిరి గురు సేవారశమాధిపతి గురుచరనానందగిరి స్వామిని, తదితరులు పాల్గొని తమ ప్రసంగాలను అందించారు.

# తిరుమలలో బ్రిడ్జిపై నుంచి దూకిన మతిస్థిమితంలేని వ్యక్తి

**తిరుమల, ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** మతిస్థిమితంలేని వ్యక్తి తిరుమలకొండపై బ్రిడ్జిపై నుండి దూకి గాయాలకు గురైన సంఘటన గురువారం మధ్యాహ్నం లేపాక్షికూడలివద్ద జరిగింది. తెలంగాణ వాసిగా చెబుతున్న మహేష్ కుటుంబ సభ్యులతో కలసి తిరుమలకువచ్చాడు. వెంకన్న దర్శనానంతరం లేపాక్షి కూడలి వద్ద వుండగా ఉన్నఫళంగా 20అడుగుల ఎత్తు బ్రిడ్జినుంచి క్రిందకు దూకేశాడు. దీంతో అక్కడే ఉన్న భద్రత సిబ్బంది గమనించి పట్టుకునేలాపు తీవ్రంగా గాయపడ్డాడు. భద్రత సిబ్బందికిగాయాలయ్యాయి. అశ్వనీకి తరలించారు.

# ఆర్-5 జోన్ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన అమరావతి ప్రాంత రైతులు

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ప్రాంత రైతులు ఆర్-5 జోన్ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రైతులు దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి (సీజెఐ) ధర్మాసనం ఎదుట న్యాయవాది దామా శేషాద్రి నాయుడు ప్రత్యేకంగా కోర్టులో ప్రస్తావించారు. ఈ పిటిషన్‌పై ఈ నెల14వ తేదిన విచారణ చేపడతామని సుప్రీం కోర్టు తెలిపింది. ఈ నెల 10న ఈ పిటిషన్‌పై విచా రణకు తీసుకోవాలని రైతుల తరపు న్యాయ వాది శేషాద్రి నాయుడు న్యాయ మూర్తిని అభ్యర్థించారు. అందుకే పిటిషన్‌ను ఈ నెల 14న విచారణకు తీసు కుంటామని చెప్పారు. అమరావతి రైతులు ఇప్పటికే ఆర్-5 జోన్‌పై హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు. అంతకు ముందు పెండింగ్‌లో వున్న కేసులకు ఈ పిటిషన్ జత పర్చాలని రిజిస్ట్రీ హైకోర్టు ధర్మాసనం ఆదేశం చింది. ఈ క్రమంలో ఈ పిటి షన్‌ను విచారించిన హైకోర్టు ధర్మాసనం ఇందుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జిఓపై మధ్యాంతర ఉత్త ర్వులు ఇవ్వలేమని వెల్లడించింది. రాష్ట్రంలో ఏ ప్రాంతానికిచెందిన పేదలకైనా రాజధాని అమరావతి లోని 900 ఎకరాల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు వీలుగా మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేస్తూ ఆర్-5 జోన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నెం. 1/TO/2023-24 తేది: 03.04.2023
రాజమహేంద్రవరంలో 1 అద్దె వాహనం పనికి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. అంచనా విలువ : రూ.4,20,000/-. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ తేదీ మరియు స్వీకరణ : 10.04.2023 మ.3.00గం. నుండి 17.04.2023 మ.3.30గం. వరకు. తదుపరి వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెం. 0883-2479400. మరియు www.eprocurement.gov.in దర్శించండి.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) రాజమహేంద్రవరం.
DIPR.No. 9078/CL/Advt/1/1/2022-23 తేది: 06.04.2023

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
TN No: 01/2023-2024/SE(WS)/EE-III(WS)/DB-III
Dt: 06.04.2023
No. of Works = 1 Value of Work - Rs.118.80 Lakhs
Downloading Starting Date: 07.04.2023
Tender Closing Date: 21.04.2023
Further Details at http://tender.apeprocurement.gov.in
O/o EE-III(WS) Cell No.81878 97599
For Commissioner

వార్త

ప్రకృతి ఒక విధంగాను, విజ్ఞానం మరొక విధంగాను ఎప్పుడూ, ఏనాడూ పొరపాటున కూడా చెప్పవు.

-ఎడ్మండ్ బర్క్

# ఉపేక్షిస్తే ఉపద్రవమే!


కాలానుగుణంగా చోటుచేసుకుంటున్న మార్పులు అవసరాలను ఎదుర్కొని పరిష్కారాలవైపు ఎలా అడుగులు వేయాలని రాజనీతిజ్ఞులు ఆలోచిస్తుంటే పరిష్కారంవైపు చూస్తూనే అందులో రాజకీయపరంగా ఎలా ప్రయోజనం పొందాలని రాజకీయ నాయకులు తపనపడుతుంటారు. ఇదేదో ఇప్పటికిప్పుడు ప్రారంభం కాలేదు. ఏనాటి నుంచో ఉన్నా తమ వ్యూహాలు, అభిప్రాయాలు ఆనాటి రాజకీయ నేతలు తమ అంతరంగాల్లోనే దాచుకొని విశాలహృదయంతో సమస్యలను పరిష్కారంవైపు అడుగులీడుతున్నట్లు కన్పించేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అధికారపక్షంలో ఉన్నవారిని ఇబ్బంది పెట్టేందుకు ప్రతిపక్ష నేతలు ప్రయత్నిస్తుంటే, అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షంలో ఉన్నవారిని ఇరుకున పెట్టేందుకు ఏ అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా మత్తు పదార్థాల వ్యాపారం రోజురోజుకు శృతిమించిపోతున్నది. ఈ వ్యాపార వినియోగాన్ని ఎలా ఉపయోగించుకోవాలని ఎవరికి వారు రాజకీయ కోణంలో ప్రయత్నం చేయడం దురదృష్టకరం. వాస్తవంగా చూసినా మాదకద్రవ్యాల వ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. రోజురోజుకు పెరిగిపోతున్నది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాల్లోకి ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదక ద్రవ్యాలు ప్రస్తుతం రెండు వేలకోట్ల టన్నుల వరకు సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనా. లక్షలాది కోట్ల వ్యాపారానికి ఎగబాకింది. ఇంకా విస్తరిస్తూనే ఉంది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అమ్మకాల జోరు పెరుగుతున్నది. డార్క్‌నెట్ ద్వారా డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముఠాలోని ఇద్దరు సభ్యులను ఇటీవల పోలీసులు పట్టుకున్నారు. డార్క్‌నెట్ ద్వారా దేశవ్యాప్తంగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని ఆర్డర్లు తీసుకొని క్రిప్టో కరెన్సీ ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్న విషయం వెలుగుచూసింది. పోలీసులకు దొరకకుండా విక్కర్ మీ యాప్, హోలిపాష్ లాంటి రకరకాల పేర్లతో తమ వ్యాపారాన్ని విస్తరించుకుంటున్నారు. డ్రగ్స్ వినియోగంలో విద్యార్థులు ఎక్కువగా ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలడం ఆందోళన కలిగించే అంశం. కొరియర్ సంస్థలు ఖచ్చితంగా స్కానింగ్ యంత్రాలను ఏర్పాటుచేసి కవర్లను పరిశీలించి డ్రగ్స్ ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని నిబంధనలు ఉన్నా చాలా సంస్థలు పాటించే పరిస్థితుల్లో లేవు. హైదరాబాద్ నగరాన్ని తీసుకున్నా సరాసరి రోజు పదిలక్షలకుపైగా కొరియర్లు వస్తుంటాయని, వాటన్నింటిని స్కానింగ్ చేయడం ఆచరణ సాధ్యమయ్యేపని కాదనే వాదనను కొట్టివేయలేం. హైదరాబాద్‌కో, తెలంగాణకో కాదు. నేడు ప్రపంచవ్యాప్తంగా డ్రగ్స్ వ్యాపారం కొన్ని కొరియర్ల ద్వారా విస్తరిస్తున్నదనే వార్తలు వెలువడుతున్నాయి. మత్తుపదార్థాల నేరాలకు సంబంధించి ఐక్యరాజ్యసమితి కార్యాలయం (యుఎన్‌ఓడీసీ) ఇటీవల వెలువరించిన నివేదిక ప్రకారం డార్క్‌నెట్ విపణిలలో తొంభైశాతంపైగా విక్రయాలు డ్రగ్స్‌కు సంబంధించినవే. ఇటీవల కాలంలో ఆకాశమార్గాన తీసుకురావడంలో కొన్ని ఇబ్బందులు ఎదురుకావడం, పెద్దఎత్తున తరలించడం సాధ్యంకాకపోవడంతో సముద్రాలు, డార్క్‌నెట్ ద్వారా మత్తుపదార్థాల అక్రమరవాణా పెరిగినట్లు అధికార వర్గాలు అంగీకరిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి దాడులు నిఘా పెరిగేకొద్దీ వారి నుంచి తప్పించుకునేందుకు ఈ మత్తు పదార్థాల వ్యాపారులు రకరకాల మార్గాలను అన్వేషిస్తున్నారు. అమెరికా, నెదర్లాండ్స్, పోలాండ్, ఇజ్రాయిల్, యునైటెడ్ కింగ్‌డమ్ తదితర దేశాలనుంచి డ్రగ్స్‌ను కొన్ని కొరియర్ సర్వీసుల ద్వారా భారత్‌లోకి పంపుతున్నారు. వాటిని అంతసులభంగా గుర్తించకుండా గుళికలు, పూసలు, బిళ్లలుగా మార్చి పాలపొడి, పౌడర్ డబ్బాల ద్వారా తరలిస్తున్నారు. ఇతర దేశాల్లో ఎలా ఉన్నా భారత్‌లో డ్రగ్స్ వ్యాపారం వినియోగం చేస్తూ పట్టుబడినప్పుడు చేసే హడావుడి, శ్రద్ధ ఆ తర్వాత కేసులు పరిశీలించి, పరిశోధించి పటిష్టమైన సాక్ష్యాలతో కోర్టులో రుజువు చేసి శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు విఫలమవుతున్నారు. అందుకే పట్టుబడి నామమాత్రపు శిక్షలతో జైలుకు వెళ్లిన వారు బయటకు వచ్చి అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. మొత్తం మీద ఈ రక్కసి సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాఠశాలలకు విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువు తున్న బాల బాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారంటే ఏ స్థాయి వరకు వచ్చిందో ఊహించు కోవచ్చు. వాస్తవంగా చూస్తే ఈ పరిస్థితి ఇంత తీవ్రం కావడానికి పొగమంచులా విస్తరించడానికి కారకులెవరు? కారణం ఏమిటి? పరిశీలిస్తే ముందుగా ఇందులో తప్పు పట్టాల్సింది, నిందించాల్సింది కేంద్ర పాలకులను, ఆ తర్వాత రాష్ట్రపాలకులనే. అధికారంలో ఏ పార్టీ ఉన్నా నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు. రెండు, మూడు దశాబ్దాలుగా ఈ రక్కసి దేశంలో విస్తరి స్తుంటే నిఘా విభాగం అధికారులు ఏం చేస్తున్నట్లు? అసలు ఈ మత్తుమందు నిరోధించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం సంగతి దేవుడెరుగు. కనీసంరాష్ట్రాల్లో ఉన్న సంబంధిత శాఖల మధ్య పరస్పర సమన్వయం, సహకారాలలో లోపం డ్రగ్స్ వ్యాపారులకు కలిసివస్తున్నది. అందుకే ఈ రక్కసిని కట్టడి చేసేందుకు రాష్ట్రాల సమన్వయంతో కేంద్ర ప్రభుత్వం నడుం బిగించాలి. సాంకేతిక మార్గాలను అన్వేషించాలి. వీటన్నింటి కంటే మించి చట్టాల్లో ఉన్న లోటుపాట్లను, లొసుగులను సవరించి అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా జాతి భారీ మూల్యం చెల్లించకతప్పదు. ఈ యజ్ఞంలో బాధ్యతంతా పాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు అందరూ కలిసికట్టుగా నడుం బిగించాలి.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పింట్రో

పొరపాట్లు జీవితంలో ఒక భాగమే. విద్య,వ్యాపారం, క్రీడలు దేంట్లోనైనా మనం నేర్చుకునేది మన పొరపాట్ల నుండే.



బెత్‌డే

## ప్రజావాక్కు



### విపక్షాల ఐక్యతాయత్నాలు

వచ్చేయేడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికార బిజెపిని ఓడించాలన్న ఆకాంక్ష అన్ని ప్రతిపక్ష పార్టీల్లో బలంగానే కనిపిస్తోంది.అయితే ప్రతిపక్షాల ఐక్యతాయత్నాలు అన్నీ బలహీనంగాఉన్నాయి.ఇప్పటికే రాష్ట్రాలలో అనూహ్యంగా బలంపెంచుకొని సంపూర్ణ విజయం దిశగా అడుగులు వేస్తున్న బిజెపిని ఓడించాలంటే ప్రతిపక్షాలన్నీ ఏకంకాక తప్పదు అన్న అభిప్రాయం సర్వత్రా ఉంది.కానీ ఆచరణలోకి వచ్చేసరికి తమ రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు మాత్రంకాంగ్రెస్‌తో ఎలాంటిసంబంధానికైనా ససేమిరా అంటున్నాయి. విపక్షాల ఐక్యత కోసం కృషి చేయకుండా ఎవరికి వారే యమునా తీరే అన్న చందాన వ్యవహరిస్తున్నాయి. ఎనిమిది పార్టీలకు చెందిన తొమ్మిదిమంది నాయకులుకలిసి ప్రధానమంత్రికి లేఖ రాయడంతో మూడో ప్రత్యామ్నాయం కోసం కృషి మొదలైందన్న భావం మొలకెత్తింది. అయితే కాంగ్రెస్‌ను భాగస్వామ్యం చేయకుండా జరుగుతున్నమూడో ఫ్రంట్ ప్రయత్నాలు సఫలంకాలేదని గత అనుభవాలు తెలియచేస్తున్నాయి. బీహార్‌ముఖ్యమంత్రి చేస్తున్నప్రయత్నాలను మమత, అఖిలేష్, కేజ్రీవాల్‌వంటినేతలు తమవైఖరితోతుంగలోకి తొక్కుతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రశ్నపత్రాల లీకేజీ

ఇది చాలా దుర్మార్గం. పదవ తరగతి పరీక్షా పేపర్లు లీక్‌కు సంబంధించిన నేరాల్లో నేరానికి పాల్పడ్డ ఉపాధ్యాయులు, ఉద్యోగుల్ని కఠినాతికఠినంగా శిక్షించాలి.భావిభారత పౌరుల జీవితాలతో ఆటలాడుకుంటూ డబ్బుకు కక్కుర్తిపడి అవినీతికిపాల్పడుతూ నేరాలుచేసే ఉద్యోగులను తక్షణం ఉద్యోగాల నుండి తొలగించడమే కాకుండా వారికి ప్రభుత్వం నుండి రావలసిన భవిష్యనిధిని ఇతర ఆర్థిక సహకారాలను ప్రభుత్వం రద్దు చేయాలి. ఇటువంటి కఠినమై నశిక్షలు అమలు కానినాడు విద్యావ్యవస్థ కుప్పకూలిపోతుంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### అసత్యప్రచారం

తాను చాయ్‌వాలానని గుజరాత్‌లోని ఒక రైల్వే స్టేషన్‌లో చాయ్ అమ్ముకుంటూ తిరిగానని మోడీ చెబుతుంటారు. అయితే ఆయన టీ అమ్ముతుండగా చూసిన వాళ్లెవరూ లేరు. తాను టీ అమ్మానని చెబుతున్న ప్రాంతంలో ఆ సమయంలో అసలు రైల్వేస్టేషనే లేదని వార్తలు ఉన్నాయి. ఈ విషయంలో ప్రజలకు అనుమానాలు కూడా చాలా ఉన్నాయి. కాని వారి అనుమానాలు ఎప్పటికీ నివృత్తికావు.

-నండూరి శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రజల్లో అసంతృప్తి మాటేంటి?

ఎమ్మెల్యేల్లో నేతల్లో అసంతృప్తి ఉంటే మీరు చూసుకోవాలి కదా అని ముఖ్యమంత్రి పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలతో అన్నారు. నేతల్లో అసంతృప్తి కంటే ప్రజల్లో వ్యతిరేకత రోజురోజుకి పెల్లుబుకుతోంది. ఇందుకు ప్రధాన కారణం జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా పాదయాత్రలో ఇచ్చిన హామీలు ఏవీ సరిగ్గా అమలు కాకపోవడం. యేటా జాబ్ క్యాలెండర్ అన్నారు. పాడి రైతులకు, రైతులకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారు. విద్యుత్, మద్యం, ఇలా ప్రతి అంశం మీద చెప్పింది ఒకటి, చేస్తుంది అందుకు పూర్తిగా భిన్నం. ఇసుక దోపిడీ యధేచ్ఛగా కొనసాగుతుంటే నంగనాచి కబుర్లు చెబుతున్నారు. పన్నులభారం పెంచి మధ్యతరగతి నడ్డివిరిచారు.రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### చైనా దబాయింపు చెల్లదు

భారత్ పట్లచైనా దబాయింపు దశాబ్దాలుగా కొనసాగుతూ వస్తోంది. ఈసారి అరుణాచల్‌ప్రదేశ్‌లో పదకొండు ఊళ్లకు తన సొంత పేర్లు తగిలించి అవి మావే అంటూ మ్యాప్‌లు తయారు చేసింది. ఈ బారసాల కార్యక్రమం ఇప్పుడే మొదలైంది కాదు. ఎప్పటినుంచో వివిధ రకాలఎత్తులతో భారత్‌కి సవాలు విసురుతూనే ఉంది. ఇరు దేశాల మధ్య ఉన్న అంతర్జాతీయ సరిహద్దు రేఖ,మెక్‌మహాన్ సరిహద్దుని తాను గౌరవించనని, అరుణాచల్ ప్రదేశ్ వాస్తవానికి తనదక్షిణ టిబెట్ అనిచెప్పడం దాని రివాజు. అందుకనే భారత్ ప్రముఖులు ఎవరైనా ఆ రాష్ట్ర పర్యటన చేస్తే తన అభ్యంతరం వ్యక్తం చేస్తూనే వస్తోంది. ఒకవైపు భారత్‌కి సరిహద్దులో ఇబ్బందులు సృష్టిస్తూ, మరోవైపు స్నేహహస్తం చాచడం చైనా వైఖరి. ఆ వైఖరికి తగ్గట్టుగా భారత్ దీటుగా స్పందించడం ముదావహం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### చాలా గ్రహాలు ఉన్నాయి!

వైకాపా విముక్తఆంధ్రప్రదేశ్ మా ఎజెండా అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అంటున్నారు. నిజానికి ఒక్క వైకాపానే కాదు, మేధావుల ముసుగులో చాలా మంది అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టించడం చూస్తున్నాం. అలాగే వివిధ కుల సంఘాల నేతలు కులం కార్డుతో పైరవీలు చేయడం, పెడితే పెళ్లి కూడు చందంగా తయారయ్యారు. వీరివలన ఆయా కులాల్లోని పేదలకు ఒరిగేది ఏమీలేదు.ఇటువంటి దుష్టశక్తుల వికృత చేష్టలపై ప్రజలను అప్రమత్తం చేయాలి. అప్పుడే సమాజం, రాష్ట్రం బాగుపడతాయి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా


# గృహహింస నివారణకు ఏదీ మార్గం?

అవనిపైన ఉన్న అన్ని దేశాలలో నేడు స్త్రీలపై హింస నిత్యకృత్యమైంది. భారత్‌లో స్త్రీల పట్ల క్రైం రేటు అమెరికా లాంటి దేశాలతో పోలిస్తే తక్కువే అయినా, గృహహింస ను గుర్తించడంలో మన సమాజంలో చైతన్యం లోపించింది. ప్రేమ వల్లో, భయం వల్లో, భర్తను మార్చుకోవచ్చునో, ఎక్కడికి వెళ్లలేకనో స్త్రీలు తమ పట్ల జరుగుతున్న హింసపై పెదవి విప్పడం లేదు. కొన్నిసార్లు పిల్లల భవిష్యత్తు కోసం రాజీ పడుతున్నారు. 2005 నాటి గృహహింసా నిరోధక చట్టం ప్రకారం ఒక స్త్రీ తన భర్త బంధువులు,కుటుంబ సభ్యుల నుండి ఎదుర్కొనే భౌతిక, లైంగిక, ఆర్థిక, ఉద్రేకపూర్వక, మానసిక హింసను 'గృహ హింస'గా చెప్పవచ్చు.



తండ ప్రభాకర్ గౌడ్

గృహహింస, లైంగిక వేధింపుల గురించి మాట్లాడటం చాలా కష్టమైన విషయం. కానీవీటి గురించి ఎలాగైనా మాట్లాడండి అంటారు మారిస్కొహర్గటే. ఇటీవల విడుదలైన 'ఉమెన్ అండ్ మెన్ ఇన్ ఇండియా -2022' సర్వే ఫలితాలను గమనిస్తే గృహహింస పట్ల మన సమాజం పాటిస్తున్న ఉద్దేశపూర్వక నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పవచ్చు. సర్వే ప్రకారం 2021లో మహిళలపై దాడులకు సంబంధించి దేశంలో నమోదైన కేసుల సంఖ్య 21.22 లక్షలు. ఇందులో భర్త, అతని బంధువుల నుండి వేధింపులు కేసులు 1,36,234, అత్యాచార ఘటనలు 31,677, కిడ్నాప్‌లు 75,369, లైంగిక వేధింపులు 89,200, వరకట్న వేధింపులు 13,508, నమోదైన మొత్తం కేసులలో రాష్ట్రాల వారీగా అసోం, తెలంగాణ, ఢిల్లీలు తొలి మూడు స్థానాలలో ఉన్నాయి. ఆలుమగలకు స్వర్గసీమగా ఉండాల్సిన గృహం నిత్యహింసతో నేడు నరకానికి నకలుగా మారుతోంది. అవనిపైన ఉన్న అన్ని దేశాలలో నేడు స్త్రీలపై హింస నిత్యకృత్యమైంది. భారత్‌లో స్త్రీల పట్ల క్రైం రేటు అమెరికా లాంటి దేశాలతో పోలిస్తే తక్కువే అయినా, గృహహింసను గుర్తించడంలో మన సమాజంలో చైతన్యం లోపించింది. ప్రేమ వల్లో, భయం వల్లో, భర్తను మార్చుకోవచ్చునో, ఎక్కడికి వెళ్లలేకనో స్త్రీలు తమ పట్ల జరుగుతున్న హింసపై పెదవి విప్పడం లేదు. కొన్నిసార్లు పిల్లల భవిష్యత్తు కోసం రాజీ పడుతున్నారు. 2005 నాటి గృహహింసా నిరోధక చట్టం ప్రకారం ఒక స్త్రీ తన భర్త బంధువులు,కుటుంబ సభ్యుల నుండి ఎదుర్కొనే భౌతిక, లైంగిక, ఆర్థిక, ఉద్రేకపూర్వక, మానసిక హింసను 'గృహ హింస'గా చెప్పవచ్చు. గృహహింసకు గురవుతున్న బాధితులకు భర్త, భర్తతరపు బంధువులు, కుటుంబ సభ్యులు,మాజీ భర్తలు లేదా భాగస్వాముల నుండి కష్టాలు, హింస ఎదురవుతున్నాయి. ఈ హింస అనేక రూపాలలో కనిపిస్తోంది. మొదట చిన్న చిన్న మాటల ద్వారా తిట్టడం, విమర్శించడం, తదుపరి నేరుగా గాయపరచడం, ఆరోగ్యాన్ని దెబ్బతీసేలా కొట్టడం, స్త్రీ భద్రతకు హాని కలిగించడం, శారీరక వైకల్యం ప్రాప్తించేలా కొట్టడం మానసిక వేధింపులు, లైంగిక దాడి, ఆసిడ్‌దాడులు, చేతిలో ఉన్న పరికరాలు, వస్తువులతో కొట్టడం, కాల్చడం, పరువు హత్యలు, అంతిమంగా చంపడం వరకు అనేక రూపాలలో గృహహింస కనిపిస్తుంది. రాజ్యాంగంలోని 14వ నిబంధన స్త్రీ, పురుషులు సమానులు అని చెబుతున్నా స్త్రీలపై హింస, ఆధిపత్యం తరాలుగా కొనసాగుతూనే ఉంది. దీనికి అనేక సామాజిక, చారిత్రక, సాంస్కృతిక ప్రవర్తనాపరమైన కారణాలున్నాయి. కోపం, దురుసుప్రవర్తన, ఆర్థిక ఇబ్బందులు, పేదరికం, స్త్రీ పురుష హోదాలో తేడాలు, భార్యను నియంత్రించాలనే స్వభావం, సారాయి, మద్యం, డ్రగ్స్ సేవించడం, పనిఒత్తిడి మానసిక కుంగుబాటు, వివాహేతర సంబంధాలు కుటుంబ పోషణ బాధ్యత వహించకపోవడం, భాగస్వామిపై నమ్మకం లేకపోవడం, తరాలుగా వస్తున్న పితృస్వామ్య ఆధిపత్య భావజాలం, భార్య తన మతాచారాలు పాటించలేదనే కారణం, కొడుకు కావాలనే కోరిక, వరకట్న సమస్య, పరువు హత్యలు, ఆస్తితగాదాలు, వారసత్వంపై తలెత్తే సమస్యలు, దత్తత సమస్యలు, వృద్ధాప్యంలో పోషణ సమస్య, అనారోగ్యానికై గురవడం, లాంటి అనేక కారణాల వల్ల స్త్రీలు గృహహింసకు గురవుతున్నారు. ఐక్యరాజ్యసమితి జనాభా నిధి ప్రకారం భారతీయ మహిళల్లో మూడింట రెండువంతుల మంది గృహహింసకు గురవుతున్నారు. దేశంలోని 15 నుండి 49 సంవత్సరాల మధ్య వయస్సుగల 70 శాతం మంది వివాహిత మహిళలు భర్తల చేతిలో దెబ్బలు తినడం, లైంగిక దాడులు గురవుతున్నారు. దేశంలోని 55 శాతం మంది మహిళలు గృహహింసకు గురవుతున్నారు. 1995



నైనాసాహ్ని తాండూర్ హత్యకేసు, ఇటీవలి న్యూఢిల్లీ, శ్రద్ధావాకర్ హత్య దేశంలోని గృహహింసపై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛా హక్కుకు విఘాతం కలగడంతోపాటు స్త్రీల మరణాలకు గృహహింస కారణమవుతుంది. భర్త, కుటుంబ సభ్యుల దాడులు, హింస వల్ల గాయలు కావడం, ఆస్పత్రులపాలు కావడం, వైకల్యం ప్రాప్తించడం, ఆరోగ్యం దెబ్బ తినడం, పనికి వెళ్లలేకపోవడం, స్నేహితులకు దూరంకావడం, మానసిక కుంగుబాటు,హింసను మరచిపోవడానికి మద్యం, డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలకు అలవాటుపడటం, అసురక్షిత, అక్రమ లైంగిక సంబంధాలకు అలవాటుపడటం వంటి ప్రభావాలు కలుగుతున్నాయి. భారతీయ శిక్షాస్మృతిలోని 498ఎ కింద గృహహింస లేదా వరకట్నం వేధింపులు మొదలగు వానిపై ఒకే నివాసంలో ఉంటున్న భర్త, భర్తతరపు బంధువులపై బాధితులు కేసు పెట్టవచ్చు. 2018లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కేసులో కక్షిదారులుగా నేరారోపణలు ఎదుర్కొంటున్న భర్త తరపు బంధువులు, పెద్ద మనుషులపై భార్య కేసు వేసినట్లయితే వారు ప్రతి వాయిదాకు తప్పనిసరి రానవసరం లేదు. కేసులోని ప్రధాన నిందితుడు అన్ని నడపవచ్చు. 2005 నాటి గృహ హింసా నిరోధక చట్టాన్ని గృహహింసా నిరోధించడానికి చేసిన పటిష్ట చట్టంగా చెప్పవచ్చు. 2006 నుండి అమలవుతున్న ఈ చట్టం ప్రకారం ప్రతి జిల్లాలో ఒక రక్షిత అధికారి, ఒక కౌన్సిలర్, ఒక న్యాయవాదిని, ఒక పోలీసు అధికారిని నియమిస్తారు. గృహహింస దరఖాస్తు అందిన మూడు రోజుల్లోనే ఇరుపక్షాల వాదన తొలిసారి వినటం, 60 రోజులలో తుది తీర్పు వెలువరించేలా వేగంగా విచారణ చేపడుతున్నారు. ప్రొటెక్షన్ అధికారి మొదట కౌన్సిలింగ్ చేసి సర్దుబాటుచేసే ప్రయత్నం చేస్తారు.వినకపోతే న్యాయమూర్తికి కేసు పంపుతారు.ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌లు, సఖీ సెంటర్లు, భరోసా కేంద్రాలు, షీటీంలు,తదితర వేదికల ద్వారా గృహహింసా నిరోధానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది. గృహ హింసపట్లస్త్రీలలోను, సమాజంలోను తగిన చైతన్యం లోపించింది. ఏది గృహహింస అన్న నిర్వచనం అర్థం చేసుకోవడంలో స్త్రీలకు స్పష్టత రావాల్సి ఉంది. కొద్దిపాటి హింస ఒకే, ఆమోదించతగినదే. వారసత్వంగా వస్తున్నదే. చూస్తున్నదే అన్న భావన సమాజంలో ఉంది. ఒకవేళ కొద్దిగా చదువుకొని స్వతంత్ర వ్యక్తిత్వం గల స్త్రీలు ఎదురు తిరిగి ప్రశ్నిస్తే ఇతర సమాజం ఇంటిగుట్టు బయటేసినట్టుగా తప్పుగా చూస్తున్నారు. భర్తపై కేసుపెడితే ఆనక ఇంట్లో ఉండటం కష్టం. ఇక పిల్లల పోషణ, నివాసం సమస్యగా మారుతుంది. చట్టం ప్రకారం 498ఎ కింద అదే ఇంట్లో స్త్రీ ఉండేలా జిల్లా అధికారులు ఏర్పాటుచేయాలి. కాని ఎక్కడా ఇది అమలు కావడం లేదు. కేసు నమోదు చేశక తగిన సహాయం అందకపోవడం, కేసుల సుదీర్ఘకాలం నడవడం ఈలోగా బెదిరింపులు, హత్యలు దాడులు జరుగుతున్నాయి. గృహహింస నిరోధానికి ఇప్పుడున్న చట్టాలకు మరింత పదును పెడుతూ నూతన మార్పులు కూడా తేవాలి. స్కాండినేవియన్ దేశాలలాగ గృహహింసను పసిగట్టి, వెంటనే కేసు నమోదు చేసే ప్రత్యేక పోలీసు అధికారులను నియమించాలి. ఈ పోలీసులు ప్రతినెలలో ఒకసారైనా ప్రతి ఇంటిని సందర్శించి గృహహింస జరుగుతుందా లేదా అన్నది రూఢీ చేసుకుని రిపోర్టు తయారు చేయాలి.గట్టిగా అరుస్తూ బెదిరించడం, కేకలు వేయడం, వస్తువులు విసరడం, స్త్రీలపైహింస ఆనవాళ్లు కనిపించడం ఇరుగు పొరుగు వారు హింసా ఆనవాళ్లు చెప్పడం అనుమానాస్పద శారీరక వైకల్యం మరణాలు సంభవించడం అకస్మాత్తుగా అనారోగ్యం పాలుకావడం తదితర విషయాలను పసిగట్టి తన విచక్షణ మేరకు వెంటనే పోలీసు అధికారి కేసు నమోదు చేసేలా చట్టంలో మార్పులు చేయాలి. దీని అమలుకు ఎక్కువ సంఖ్యలో పోలీసు అధికారులను నియమించాలి.గృహహింస కేసుల్లో బెయిల్ రద్దు చేయడం, ఫాస్ట్‌ట్రాక్ మహిళా కోర్టుల ఏర్పాటు,నిర్ణీత కాలవ్యవధిలో తుది తీర్పు వెలువరించడం, ఉద్యోగినుల కోసం సెలవుదినాల్లో విచారణ చేపట్టడం, గృహహింసను గుర్తించి ఎదుర్కొనే ధైర్యం, ఆత్మవిశ్వాసం, వచ్చేలా బాలికలను చిన్ననాటి నుంచే నేర్పించడం, స్త్రీలను గౌరవించేలా అబ్బాయిలకు ఇంట్లోపాఠశాలల్లో నేర్పించడం, గృహహింసపై పాటిస్తున్న నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టి వెంటనే పోలీసులకు చెప్పేలా,ప్రశ్నించేలా ప్రజల్లో చైతన్యం వచ్చేలా ప్రచారం చేయడం చేయాలి.మీ ఇల్లు ఎంత బాగున్నా,మీరు ఎంత తెలివైనవారైనా, మీరు గృహహింసకు గురికావచ్చు.భాగస్వామి గృహహింసప్రారంభిస్తే వెంటనే నో చెప్పాలి. ప్రారంభంలోనే నిరోధించాలి. ప్రతి విషయాన్ని చర్చలద్వారా పరిష్కరించుకుందామని చెప్పాలి. సున్నితంగాఉండాలని,దుర్భాషలాడకూడదని పదేపదే చెప్పి చూడాలి.స్త్రీ, పురుషులు సమానులని నిజమైన పురుషులు స్త్రీలను బాధించరని, నిజమైన ప్రేమ ద్వేషాన్నికోరుకోదని బలమైన వాదన వినిపించాలి. నిశ్శబ్దం, సహించడం మరింత హింసకు దారితీస్తుంది. ●

# నేడు వైద్యం ఎందుకింత ఖరీదవుతోంది?

డాక్టర్ తాతా సేవకుమార్

మనదేశంలో నేడువైద్యం చాలా ఖరీదైపోయింది. అమెరికన్ డాలర్‌తో పోల్చుకుంటే ఇతర దేశాల కంటే నేటికీ మనదేశంలోనే వైద్యం చౌక అనిపించవచ్చు కానీ మనదేశ ప్రజలకు మాత్రం వైద్యం ఇప్పుడు బహుభారంగా మారిందనే చెప్పాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా వైద్యరంగం అనేది సేవా రంగమా, వ్యాపార రంగమా అని తేల్చి చెప్పడం లేదు. సందర్భానుసారంగా ఆయా రంగాలను వాడుకోవడం జరుగుతోంది. ఏదేమైనా ఆరోగ్యరంగం, దాని ఆధారిత రంగాలైన ఫార్మారంగం, ఇంజక్షన్లు సూదుల దగ్గరనుండి నేటి అత్యాధునిక ఎంఆర్‌ఐ స్కాన్ల వంటి యంత్రాలవరకు, కాటన్ స్వాబ్ నుండి కట్లు కట్టే గాజువస్త్రం వరకు జిఎస్‌టిలతో కలిసి చాలా ఖరీదు అయిపోతున్నాయి. గతంలో మందులపై జిఎస్టీ ఐదు శాతం మాత్రమే ఉండేది. మోడీప్రభుత్వం 12 శాతానికి పెంచింది. ఇప్పుడు మళ్లీ మందుల రేట్లు పెంచే ప్రయత్నం చేస్తుంది. సూదులు, సిరంజిలు, డయాగ్నోస్టిక్ కిట్స్, దూది మొదలైన వాటిపై 12 నుంచి 18 శాతం జిఎస్టీ వసూలు చేయడం జరుగుతుంది. గతంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో వైద్యకళాశాలలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పుడు ప్రైవేట్ రంగంలో అన్ని రాష్ట్రాల్లో వైద్యకళాశాలలు పెరిగిపోయాయి. ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫీజు ఆయారాష్ట్రాలలో సంవత్సరానికి 15 నుంచి 20వేల వరకు ఉంటే, ప్రైవేట్ వైద్య కళాశాలలో కన్వీనర్ కోటా అయిన అన్ని ఫీజులు కలిపి లక్షకుపైగానే వసూలు చేయడం జరుగుతుంది. ఇక బి కేటగిరి సీట్లు లక్షల్లో ఉంటే ఎన్నారై సీట్లకు కోట్లల్లో ఫీజులు ఉంటున్నాయి. ప్రభుత్వ కళాశాలల్లో సీట్లు పొందిన వారు సరే, లక్షలకు లక్షలు కట్టి చదివిన వారు మళ్లీ వృత్తిలో ఆ లక్షలు సంపాదించుకోవాలనుకోరా? అందుకే మన దేశంలో ఎన్ని అవకాశాలు ఉంటే అన్ని అవకాశాల్ని, అక్రమమా, సక్రమమా అని చూడకుండా వినియోగించుకోక మానరు. అప్పుడు వైద్యం ఖరీదుగాక ఏమవుతుంది? లక్షలు పెట్టి చదివిన వారిని సంపాదించుకోవద్దని అనగలమా?ప్రభుత్వమే ఆలోచించాలి. ప్రైవేట్ వైద్య కళాశాల నిర్వహణ మాత్రం అంత తేలిక కాదు. ప్రైవేట్ వైద్యకళాశాలలో అవసరమైనంత మంది ఆచార్యులు దొరకటం లేదు. దొరికిన వారుకూడా ఎంతకాలం ఆ కాలేజీలో ఖచ్చితంగా పనిచేస్తారన్నదిచెప్పలేని విషయం.



ప్రస్తుతం ఎన్ఎంసి రూల్స్ కాస్త కఠినంగా ఉన్నాయి కనుక ఆ ధోరణికి కొంచెం కళ్లెం పడిందని చెప్పవచ్చు. ఐదు సంవత్సరాల్లోనే చదువుకు అయిన ఖర్చు హాస్పిటల్ ఎస్టాబ్లిష్ చేయడానికి అయిన ఖర్చు, హాస్పిటల్ పరికరాలకు అయిన ఖర్చు సంపాదించుకోవాలని ఏ వైద్యునికైనా ఉంటుంది. కాబట్టే అవకాశాలున్న ఏ ఒక్క అవకాశాన్ని వదలకుండా ఎడాపెడా సంపాదించాలనుకుంటున్నారు. వారికి కళ్లముందు పెట్టిన ఖర్చు కనబడుతోంది. కానీ రోగుల ఆర్థిక పరిస్థితి కనిపించడం లేదు. రోగులు కూడా ఏదో చిన్న ఆరోగ్యసమస్య వచ్చినా తొలుతే ఆయా స్పెషలిస్టులు, సూపర్ స్పెషలిస్టుల దగ్గరకే వెళ్లడం జరుగుతుంది. ఫ్యామిలీ డాక్టర్ లాగా పరీక్షలు లేకుండా, వ్యాధిని కచ్చితంగా నిర్ధారించకుండా వైద్యంచేయడం వారికి వైద్యశాఖపరంగాసాధ్యం కాదు. అందుకు అనుమానిత వ్యాధులు అన్నింటికీ పరీక్షలు తప్పనిసరి అవుతాయి. దీనినే ఎవిడెన్స్‌బేస్డ్ ట్రీట్మెంట్ అంటారు. పరీక్షలు చేయకుండా వ్యాధి నిర్ధారించకుండా చికిత్స చేస్తేరోగులు ఊరుకునే పరిస్థితుల్లో లేరు. వినియోగదారుల చట్టంలో వైద్యుల్ని వైద్యసేవల్ని చేర్చాక పరీక్షలు మరీ తప్పని సరి అయ్యాయి. వ్యాధి ఏదో వైద్యునికి తెలిసినా, పరీక్షల్లో నిర్ధారణ చేయకుండా వైద్యం చేయడం సాధ్యంకావడంలేదు. ఒకవేళ వైద్యులు పరీక్షలు రాయకపోయినా రోగులే తమకు ఫలానా పరీక్షలు చేయాలని అడిగిమరీ రాయించుకునే వారు లేకపోలేదు. చిన్నతలనొప్పి కూడా సిటీస్కాన్, ఎమ్మారై అడుగుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వైద్యవిద్య దగ్గర నుండి ప్రతిదీ వ్యాపారమయమైన నేపథ్యంలో వైద్యసలహా,వ్యాధినిర్ధారణ పరీక్షలు,మందులు ప్రభుత్వ విధిస్తున్న వివిధరకాల పన్నులు, క్లినిక్‌లు, హాస్పిటల్లో రిజిస్ట్రేషన్ ఖర్చులు మొత్తం అన్నిరకాల ఖర్చులు రోగుల నుండి వైద్యులకు, వైద్య ఆధారిత అనుబంధ విభాగాలకు ప్రభుత్వానికి రావాలి. అందువల్లనే వైద్యం బాగా ఖరీదైపోయిందని చెప్పవచ్చు. ఇటీవల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వెల్నెస్, ఫ్యామిలీ ఫిజిషియన్ క్లినికల్ వల్ల కాస్త పేద ప్రజలకు లాభం చేకూర్చవచ్చు. వైద్యం ప్రతిఒక్కరికి అనివార్యం. దాన్ని సాధ్యమైనంత వరకు పేదలకు సైతం అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. వైద్యవిద్య నుండి ప్రభుత్వాలు విధిస్తున్న జిఎస్టీ, ఇతర పన్నులు, విద్యుత్ రాయితీలు ఇస్తే వైద్యానికి అవుతున్న ఆర్థిక భారాన్ని కొంతవరకైనా తగ్గించవచ్చు. నేడు వైద్యానికి అవుతున్న ఖర్చులవల్ల లక్షలాది మంది దారిద్ర్య రేఖకు దిగువనకు చేరువవుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా హెచ్చరిస్తోంది. తొలుత ప్రభుత్వాల వైఖరిలో మార్పురావాలి. వైద్యులు కూడా వైద్యం అంటే సామాజిక బాధ్యత అని, వ్యాపారం కాదని గుర్తించాలి. ●

# సిద్ధాంత వైరుధ్యాల నడుమ 'హిందూత్వం'

జయసూర్య

వినాయక దామోదర సావర్కార్ ప్రస్తావన భారతీయ జనతాపార్టీ దేశాధిపత్యం చేపట్టిన ప్రస్తుతంలో తరచు రాజకీయ రంగంలో చర్చనీయాంశంగా భారత ప్రజలకు ఆసక్తిదాయకమైంది. గాంధీ, సావర్కార్‌ల స్వాతంత్ర్య పోరాట చరిత్రలో సిద్ధాంత వైరుధ్యం కారణంగా కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు, సావర్కార్ పట్ల ప్రతికూల, అనుకూల వైఖరిలు ప్రదర్శిస్తున్నారు. గాంధేయ వారసత్వం పుణికి పుచ్చుకొన్న రాహుల్ గాంధీ, పార్లమెంట్ సభ్యత్వం రద్దు, భారత జాతీయ కాంగ్రెస్ బిజెపి నాయకత్వంపై 'హిందుత్వ' మిషగా విరుచుకు పడుతూ సావర్కార్‌ను, తెరపైకి తెస్తోంది. గాంధీ జీవితమంతా హిందూయిజం అభిలషించినట్టే, సావర్కార్ జీవితాంతం హిందుత్వం (ప్రాతిపదికన హిందూ రాష్ట్రం (దేశం) వాంఛించారు. కేవలం హిందూమత సిద్ధాంత జీవన విధానాల ఔన్నత్య విలు వలకు ప్రాధాన్యత ఇస్తూ సత్యం, అహింస మతసహనం అన్ని మతాల సహజీవన లౌకిక, సర్వోదయం కోరుకున్నారు. మత ప్రమేయం లేని రాజ్యం, రాజ్యాంగ నిర్మాతలు నిర్దేశించారు.బ్రిటిష్ పాలనను పారద్రోలడానికి నాటి జాతి ఏకమై సంఘటి తమైంది. బ్రిటిష్ ప్రభుత్వం ద్విజాతి సిద్ధాంతం తలకెత్తుకొని, పాకిస్థాన్ ఏర్పాటు కారణంగా అఖండ భారతావనిని హిందుత్వ ప్రాతిపదికన ఒకే దేశంగా నిర్మించుకోవా లనే ఆశయంతో ఉన్న హిందుత్వ వాదానికి అవరోధమైంది. అఖండ భారత్ చీలిపోయింది. తప్పలేదు. గాంధీ, సావర్కార్‌లు ఇద్దరూ నిష్కళంక దేశభక్తులే. కాని స్వాతంత్ర్యసమర చరిత్ర పరిశీలిస్తే 1910నుంచే ఇద్దరూ పోరాటపంథాపై విభేదిస్తున్నారు. గాంధీజీ, సావర్కార్‌లు 1909 అక్టోబరు 24న లండన్‌లో ఒకే వేదికపై,మాతృదేశ విముక్తి లక్ష్యంతో కలుసుకొని భిన్న ధృవాలుగా స్వాతంత్ర్య సాధనా కార్యాచరణలు నాడే స్పష్టం చేశారు. సత్యం, అహింస గాంధీజీ ఆయుధాలుగా స్వాతంత్ర్య పోరాటానికి సారధ్యం వహించి జాతిపితగా గుర్తింపు పొందారు. వినాయక దామో దర సావర్కార్, హిందుత్వ దేశ లక్ష్య సాధన కోసం సాయుధ తిరుగుబాటు పోరాట దీప్తితో హిందుత్వపితగా అత్యంత త్యాగ, సాహస పోరాటాలకు సారధ్యం వహించారు. స్వాతంత్ర్యానంత రం కూడా హిందు రాష్ట్ర (దేశ)ఆవిర్భావ లక్ష్యంతో అవిశ్రాతంగా త్యాగశీలిగా గుర్తింపు పొందారు.గాంధీజీ రచన 'హింద్ స్వరాజ్' ను సావర్కార్ రచన '1857 స్వరాజ్య సంగ్రామం' రెండూ భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో బ్రిటిష్ ప్రభుత్వ నిషేధానికి గురి అయినా భిన్నదృక్పథాలకు నాడే ఆజ్యం అందించాయి. బ్రిటిష్ ప్రభుత్వ ఆగ్రహానికి గురి అయినా దేశ విభజన వరకు ఒకే లక్ష్యసాధనలో అహింస అయినా సాయుధమైనా సుమారుగా నాలుగు దశాబ్దాలు స్వరాజ్య సాధనా లక్ష్యానికి అంకిత మయ్యాయి.స్వాతంత్ర్య వీర సావర్కార్ తొలిగా 1908లో మరాఠీలో రాసిన '1857 స్వరాజ్యం సంగ్రామం' భారత విప్లవ పోరాటానికి స్ఫూర్తిని చైతన్యాన్ని అందించింది. అమర్ షహీద్ భగత్‌సింగ్ ఆ గ్రంథాన్ని బ్రిటిష్ ప్రభుత్వం కళ్లుగప్పి సాహసం తో మళ్లీ ప్రచురింప చేసారంటే సావర్కార్ జీవన తొలిదశ స్వాతంత్ర్య సాయుధ విప్లవ వీరులను ఎంతప్రభావితం చేసిందో తెలుస్తోంది. 24ఏళ్ల వయసులో సావర్కార్ రాసిన ఆ గ్రంథం, అభినవ భారత్, గదర్, అజాద్ హింద్ ఫౌజ్ వంటి సమర యోధుల విప్లవ కరదీపికగా చరిత్ర సృష్టించింది. అండమాన్ ద్వీపాంతర వాస క్రూరశిక్షలు అనుభవించిన అజ్ఞాత పోరాట యోధుడైన వీరసావర్కార్,తాత్త్విక, సామాజిక రాజకీయ చారిత్రక సంఘర్షణలతో 24ఏళ్ల తర్వాత హిందుత్వ రాజ్యభావోద్దీపితుడై అఖిలభారత హిందూమహాసభ అధ్యక్షునిగా 1937 నుండి ఆరేళ్లు, హిందుస్తాన్ ఆవిర్భావానికి పోరాటం కొనసాగించారు. హిందూ జాతీయ ప్రవక్తగా సంఘ సంస్కర్తగా మూఢనమ్మకాలు, అంటరానితనంపై పోరాటం చేశారు. కానీ భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం సావర్కార్ సిద్ధాం తాలను తిరస్కరించింది. స్వాతంత్ర్యానంతరం సుదీర్ఘకాలం దేశాధిపత్యం చేజిక్కించుకున్న భారత జాతీయ కాంగ్రెస్, తనదైన ఆశయాలతో దేశానికి సారధ్యం వహించింది. 1883 మే 28న జన్మించిన సావర్కార్ 1966 ఫిబ్రవరి 26న మరణించారు.ఆయన సజీవంగా ఉండగానే దేశ విభజన సృష్టించిన విషాద పరిణామాలు చూశారు.పాకిస్థాన్, చైనాల వెన్నుపోటు యుద్ధోన్మాదాన్ని తీవ్రంగా ఖండించారు. 21వ శతాబ్దం ద్వితీయ దశకంలో ప్రస్తుతభారతావని ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో పురోగమిస్తోంది. భారత జాతీయ కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా కూడా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటోంది. 83 సంవత్సరాలు జీవించి స్వాతంత్ర్యానంతర రాజకీయ స్థితిగతు లను సుమారు 19 ఏళ్లు స్వయంగా పరిశీలించే అవకాశం వినాయక దామోదర సావర్కార్ పొందారు. గాంధీజీ హిందూ యిజం, సావర్కార్ హిందుత్వం రెండింటి చారిత్రక నేపథ్యంలో రాహుల్ వెర్సస్ మోడీ రాజకీయం ఎన్నికల రణక్షేత్రంవైపు దూసుకుపోతోంది. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## తొత్తరమూడిలో భూ వివాదం

- రెండు వర్గాలు మధ్య ఘర్షణ
- గాయాలు పాలైన వారిని కిమ్స్‌కు తరలింపు

6 లో..





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులకు

# శాశ్వత పరిష్కారం

- రవాణాశాఖ మంత్రి విశ్వరూప్
- రూ. 68 లక్షల నిధులతో నిర్మించిన ఓహెచ్‌ఆర్టీలు ప్రారంభం

**అల్లవరం, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:**

ప్రభుత్వంతోపాటు పలు కార్పోరేట్ సంస్థల సహకారంతో గ్రామాల్లో తాగునీటి సమస్యల పూర్తిస్థాయి పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు. అల్లవరం మండలంలోని డి.రావులపాలెం, గుండిపూడి గ్రామాల్లో వేదాంత, కెయిర్న్ ఎనర్జీ సీఎస్సార్ రూ.68లక్షల నిధులతో నిర్మించిన రెండు ఓహెచ్‌ఆర్ ట్యాంకులను మంత్రి విశ్వరూప్ గురువారం ప్రారంభించారు. అదేవిధంగా గుండిపూడి గ్రామంలో రూ.40లక్షల ఎన్‌ఆర్జీఎస్, పంచాయతీ నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి విశ్వరూప్ ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమంతోపాటు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికా బద్ధంగా ఎప్పటికప్పుడు

- తరువాయి 6లో..





## ఘనంగా రత్నగిరి సీతారాముల

# చక్రస్నానం

**అన్నవరం ఏప్రిల్ 6(ప్రభాత వార్త):** అన్నవరం రత్నగిరి క్షేత్ర పాలకులు శ్రీ సీతారాముల కళ్యాణోత్స వాలు ముగింపు రోజు సందర్భంగా గురువారం ఉదయం కొండదిగువ పంపాసరోవరంలో శ్రీచక్రస్నానం ఘనంగా నిర్వహించారు.దేవస్థానం పిఆర్ ఓ కృష్ణా రావు, ఆలయ సూపర్నడెంట్లు రమణ,రమేష్ పాల్గొన్ని పూజలు నిర్వహించారు. వేదపండితులు, అర్చకులు ముందుగా సీతా రాముల ఉత్సవ మూర్తులకు పంపాసరోవరం వద్ద వేద మంత్రోచ్ఛారణల మద్య ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు ,సిబ్బంది రామ నామ స్మరణల మద్య పంపాసరోవరం లో శ్రీ చక్రస్నానం కనులు పండువగా జరిగింది.ఈ కార్యక్రమం లో ఆలయాదికారులు, సిబ్బంది ,భక్తులు పాల్గొన్నారు.



## గడపగడపకు

# ఉచిత వైద్యం

**⏭ ఎమ్మెల్యే చిట్టిబాబు**

**అయినవిల్లి, ఏప్రిల్ 6 ( ప్రభాత వార్త ) :**
వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా మీ ఊరిలోనే మీ వద్దనే ఉచిత వైద్యం అందించేలా, దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు తెలిపారు. మండలంలోని నేదునూరు- 1 విలేజ్ లో హెల్త్ క్లినిక్ సెంటర్ వద్ద ఫ్యామిలీ ఫిజియన్ కాన్సెప్ట్ ను ఎమ్మెల్యే ప్రారంభించగా వీరవల్లిపాలెం పిహెచ్ సి వద్ద ఫిజిషియన్ విధానంను జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాస్ ప్రారంభించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ అందరికీ మంచి ఆధునిక వైద్యం, అదీ ఉచితంగా, అందరికీ తాము ఉంటున్న ఊర్లోనే అందించే కార్యక్రమమని తెలిపారు. మండలానికి కనీసం రెండు పీహెచ్‌సీలు, ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు, ఒక 104 వాహనంతో అనుసంధానం, ఒక డాక్టర్ పీహెచ్‌సీలో ఉంటే మరో డాక్టర్ ప్రతిరోజూ తనకు కేటాయించిన గ్రామాల్లోని



వైఎస్సార్ విలేజ్ క్లీనిక్, పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి వైద్య సేవలు అందిస్తారన్నారు. వైద్యుడు తనకు కేటాయించిన అదే గ్రామాన్ని నెలలో కనీసం రెండు సార్లు సందర్శించి వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. ఒక వైద్యుడు పలుమార్లు అదే గ్రామంలో ఉన్న అదే పేషెంట్‌ను సందర్శించడం ద్వారా ఆ పేషెంట్‌కు డాక్టర్‌కు మధ్య బాండింగ్ ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఆ డాక్టర్‌కు ఆ పేషెంట్ హెల్త్ ప్రొఫైల్

⏭ తరువాయి 6లో..



## సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలి

**ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని**

**ఏలూరు ఆంధ్ర సింహం ప్రతినిధి :**
వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలని రాష్ట్ర మాజీ ఆరోగ్యశాఖ మంత్రి,ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం ఏలూరు నగరపాలక సంస్థ ఆముదాల అప్పలస్వామి కాలనీ,దక్షణపు వీధి నగరపాలక

⏭ తరువాయి 6లో..

## సర్పవరం గ్రామంలో పలు

# అభివృద్ధిపనులకు శ్రీకారం

- ⏭ కోటి 40 లక్షల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కన్నబాబు
- ⏭ గజమాల తో ఘన స్వాగతం పలికిన పుల్లా చందు

**కాకినాడ రూరల్,ఏప్రిల్ 6(ప్రభాతవార్త):** రూరల్ మండలం సర్పవరం గ్రామంలో గురువారం కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పంచాయతీ, సిజిఎఫ్,మండల పరిషత్ నిధులు కోటి 40 లక్షల తో పలు అభివృద్ధి పనులకు మాజీ మంత్రి ఎమ్మెల్యేకురసాల కన్నబాబు శంకుస్థాపనలు నిర్వహించారు. వైసిపి నాయకులు పుల్లా చందు గజామాల తో ఎమ్మెల్యే కన్నబాబు కు ఘనస్వాగతం పలికారు. గ్రామ సర్పంచ్ శీలం చిన్న ఆధ్వర్యంలో పుల్లా చంద్రరావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పుల్లా చందు అధ్యక్షతన 1,2,3,4 సచివాలయల పరిధిలోగల ఎస్సి పేటలో అంబేద్కర్ భవన్, సీసీ రోడ్లకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. భవనారాయణపురంలో బరియల్ గ్రౌండ్ అభివృద్ధి, సీసీ రోడ్డు నిర్మాణానికి, సిసి డ్రైన్లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో అన్ని గ్రామాలను అభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలను ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని ఈరోజు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏమ్ పి పి గోపిసెట్టి పద్మజ బాబ్జి, ఉప సర్పంచ్ పుల్ల ప్రభాకర్ రావు, భావనారాయణ స్వామి ఆలయ చైర్మన్ పుల్ల నారాయణరావు,ఎంపీటీసీలు

⏭ తరువాయి 6లో..

## ప్రజలకు ఇళ్ళ వద్దనే మెరుగైన

# వైద్యం ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి
- రావులపాలెంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ప్రారంభం

**రావులపాలెం , ఏప్రిల్ 06 ( ప్రభాతవార్త) :** ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఇళ్ళ వద్దనే మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని రూపొందించారని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెం గ్రామ సచివాలయం-4 పరిధిలో ఇందిరా కాలనీ ఎస్సీ కమ్యూనిటీ హాలు వద్ద గురువారం ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

- మిగతా 6 లో..



## మహిళలకే 70శాతం పథకాలు

**• ఎమ్మెల్యే ద్వారంపూడి**

**కాకినాడ సిటీ,ఏప్రిల్ 6,(ప్రభాతవార్త) :**
మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఉన్నత స్థానంలో ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆకాంక్ష అని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.అందువల్లే మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో పాలనా సంస్కరణలు అమలు చేయడంతో పాటు 70 శాతం పథకాలను మహిళల పేరుతోనే ఇస్తున్నారన్నారు. స్థానిక శారదాదేవి ఆలయం సమీపంలో గురువారం జరిగిన వైయస్సార్ ఆసరా సంబరాలను ఘనంగా నిర్వహించారు. కౌడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి , కమిషనర్ కే. రమేష్, అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, వైయస్సార్సీపీ నగర అధ్యక్షురాలు మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, ఎమ్మెల్సీ అభ్యర్థి కర్రి పద్మశ్రీ,



తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల గౌరవాన్ని పదింతలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ ఆసరా నిధులు విడుదల చేసిన

⏭ తరువాయి 6లో..

## గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం

అవసరమైన గ్రామాల్లో ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థల సమన్వయంతో ఓహెచ్ఆర్ ట్యాంకుల నిర్మాణాలను చేపట్టి తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా ఏపని అయినా గ్రామంలోని సచివాలయాల ద్వారా త్వరితగతిన పూర్తి అయ్యేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుచేశారని, మరింత మెరుగైన సేవలందించేందుకు సచివాలయ పక్కా భవనాలు నిర్మాణాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. సచివాలయంలోని పలు బ్లాక్‌లను ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయేల్, పినిపే శ్రీకాంత్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. కార్యక్రమాల్లో డి.రావులపాలెం, గుండిపూడి గ్రామాల సర్పంచ్‌లు ఉండ్రు భగవాన్‌దాస్, గుంటూరి కృష్ణంరాజు, ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, వైస్ ఎంపీపీలు వడ్డి గంగ, ముత్యాల రామకృష్ణ, ఎంపీడీవో జి.సరోవర్‌రావు, తహసీల్దార్ ఎన్.ఎస్.ఎస్.ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పార్ధసారథి, ఏఈలు స్వామి, చినబాబు, గుంటూరి బాలరాజు, జిన్నూరి బాబి, సాధనాల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

### గడపగడపకు ఉచిత వైద్యం : ఎమ్మెల్యే చిట్టిబాబు

మీద పూర్తి అవగాహన ఉండడంతో మెరుగైన చికిత్స అందించడం సులభతరం అవుతుందని తెలిపారు. వైద్యునికి ఆ గ్రామంపై పూర్తి అవగాహన, ఆ గ్రామంలోని ప్రతి వ్యక్తినీ పేరు పేరునా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు.వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లతో అనుసంధానించడం ద్వారా ఫ్యామిలీ డాక్టర్ విలేజ్ క్లినిక్‌లోని సీహెచ్‌ఓ, ఏఎన్ఎమ్, ఆశా కార్యకర్తల సహకారంతో వైద్యసేవలు అందిస్తారని తెలిపారు.అయినవిల్లి , వీరవల్లిపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు బి.మంగాదేవి.ఎన్ సునీల్ మాట్లాడుతూ ప్రతి విలేజ్ క్లినిక్‌లో 14 రకాల టెస్టులు, 105 రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు. మరింత మెరుగైన వైద్యం అవసరమైన పేషెంట్లను ఫ్యామిలీ డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ద్వారా ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పవరం గ్రామంలో పలు అభివృద్ధిపనులకు శ్రీకారం..

గుత్తుల శ్రీను, సారా రాజేష్, కేత సూర్యచంద్ర, వైసిపి నాయకులు పుల్లా కోటేశ్వరావు వార్డు సభ్యులు వానపల్లి వీరబాబు, ఘంటసాల సతీష్, రాయుడు విజయ్, పుల్ల స్వాములు, పుల్ల చక్రధర్,జోకా సత్తిబాబు కాకి దుర్గా దేవి, వాసంశెట్టి గోవిందు, గుత్తుల రవికుమార్, పుల్ల శ్రీనివాస్ కొప్పిశెట్టి శివకుమార్ ఇంజిరపు అప్పారావు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఆర్. సత్యనారాయణ గ్రామ సచివాల సిబ్బంది, వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇళ్ళ వద్దనే మెరుగైన వైద్యం ప్రభుత్వ లక్ష్యం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పాలనను ప్రజల వద్దకు తీసుకొచ్చి దేశం దృష్టిని ఆకర్షించారన్నారు. అలాగే వైద్యరంగంలో చేపట్టిన ఎన్నో విప్లవాత్మక చర్యల్లో భాగంగా ప్రతీ గ్రామంలో వెల్నెస్ సెంటర్ల నిర్మాణం చేపట్టి అక్కడ ఒక నర్స్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నారని చెప్పారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు సమూలంగా మార్చారని, గతంలో ఎన్నడూ లేని విధంగా వైద్య శాఖలో వేల నియామకాలు చేపట్టి ప్రభుత్వ వైద్యం అందరికీ అందుబాటులో ఉండేలా చేసారని కొనియాడారు. నేడు ప్రారంభించిన ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం ద్వారా ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇద్దరు డాక్టర్లు ఉంటారని, ఒకరు ఆసుపత్రిలో ఓపి సేవలు అందిస్తే, మరొకరు గ్రామాల్లో వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. గ్రామంలోని ప్రతీ గృహాన్ని నెలలో రెండు సార్లు ఖచ్చితంగా ప్రభుత్వ డాక్టర్ సందర్శిస్తారని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేస్తారని చెప్పారు. అనంతరం మండలంలోని ఊబలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరైన 104 మెడికల్ సర్వీస్ వాహనాన్ని జగ్గిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్రి లక్ష్మి వెంకట నాగదేవి, డీసీఎంఎస్ చైర్మన్ సాకా మణికుమారి, సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉపసర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, వైస్ ఎంపీపీ బొక్కా ప్రసాద్, ఊబలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు హసీనా, శ్రీకాంత్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకే 70శాతం పథకాలు

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ స్వయం సహాయక సంఘాల సమక్షంలో ప్రజాప్రతినిధులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్కును విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కాకినాడ సిటీ నియోజకవర్గ పరిశీలకులు పీకే రావు,స్మార్ట్ సిటీ మాజీ చైర్మన్ అల్లి రాజబాబు, కాకినాడ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత, పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## ప్రగతిలో "ప్రపంచ ఆరోగ్య దినోత్సవం"

**గండేపల్లి ఏప్రిల్ 6 (ప్రభాతవార్త):** ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ గ్రీవెన్స్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో "వెల్నెస్ లైఫ్ స్టైల్" అనే అంశం పై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ సి.హెచ్. సరోజినీ, సీనియర్ రెసిడెంట్, కన్సల్టెంట్ ఫిజీషియన్ విచ్చేసారని, కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు తమ కళాశాలలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని, వీటి ద్వారా విద్యార్థినులు ఎన్నో సామాజిక అంశాలను తెలుసుకుంటారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధి మాట్లాడుతూ, ఆధునిక జీవన విధానాలలో ప్రముఖ పాత్ర వహిస్తున మొబైల్ వాడకం వలన విద్యార్థినులకు శారీరకంగాను మరియు మానసికంగాను కలిగే నష్టాలను గూర్చి అవగాహన కలుగజేసారు.డాక్టర్ ఎస్.కోటేశ్వరి, కన్వీనర్, ఉమెన్ ఎంపవర్మెంట్ మరియు గ్రీవెన్స్ సెల్ ఈ కార్యక్రమానికి కో-ఆర్డినేటర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ ఎం.వి.హరనాధ బాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, డైరక్టర్ డాక్టర్ ఎస్. శంభు ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నరేష్, ఎం. మాధవి, ఉమన్ ఎంపవర్ మెంట్ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్, వివిధ విభాగాధిపతులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# తొత్తరమూడిలో భూ వివాదం

**రెండు వర్గాలు మధ్య ఘర్షణ గాయాలు పాలైన వారిని కిమ్స్‌కు తరలింపు**




**అయినవిల్లి, ఏప్రిల్ 6 ( ప్రభాత వార్త ) :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం తొత్తరముడి గ్రామంలో గురువారం జరిగిన భూతగాదాలో ఇరువర్గాల మధ్య ఫ్యాక్షన్ తరహా ఘర్షణ చోటుచేసుకుంది.కౌలుదారునికి, భూ యజమానికి మధ్య తీవ్రస్థాయిలో గొడవ జరిగింది.కళ్ళల్లో కారం కొట్టి కర్రలతో ఇరువర్గాలు దాడులు చేసుకున్నారు.ఈ దాడుల్లో ఆరుగురికి గాయాలు కావడంతో అమలాపురంలో కిమ్స్ ఆస్పత్రికి తరలించారు.దాడుల్లో పలు వాహనాలు ధ్వంసం అయ్యాయి.గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు.ఈ ఘటనకు సంబంధించి అయినవిల్లి ఎస్ఐ ఎస్ నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం బోడసకుర్రుకు చెందిన కలిగినేడి చంద్రశేఖర్,మేకల ఈశ్వరరావు కు సంబంధించిన కొబ్బరి తోట తొత్తరమూడి గ్రామంలో ఉంది.ఈనేపథ్యంలో వారికి సంబంధించిన భూమిలో సోమవారం పనులు చేసుకునేందుకు నిమగ్నమై ఉండగా తొత్తరమూడి గ్రామానికి చెందిన మద్దాల సుబ్బారావు తన అనుచరులతో వారిపై దౌర్జన్యానికి దిగడంతో ఇరువర్గాల మధ్య తీవ్రస్థాయిలో గొడవ జరిగింది.ఈదశలోనే సుబ్బారావు అనుచరులు మరో వర్గం పై మారణాయుధాలతో దాడి చేయడంతో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి.వీరిలో ఇరువురు బోడసుకుర్రుకు చెందిన వారు కాగా మరో నలుగురు కాకినాడకు చెందిన వారిని తెలిపారు.గాయాలపాలైన ఆరుగురిలో ఇరువురు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని తెలిపారు.ఆరుగురిని అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. బాధితులు కలిగినేడి చంద్రశేఖర్,మేకల ఈశ్వరరావు, పూర్ణచంద్రరావు, పోలిశెట్టి విజయ కుమార్, పోలిశెట్టి సురేంద్ర లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కోరుకొండలో ఘనంగా బిజెపి 43వ ఆవిర్భావదినోత్సవం




**కోరుకొండ ఏప్రిల్ 6(ప్రభాతవార్త)** కోరుకొండమండల ప్రధాన కేంద్రం బస్టాండ్ సమీపంలో భారతీయ జనతా పార్టీ జెండాను తూర్పుగోదావరి కిసాన్ మోర్చా జిల్లా ఇంచార్జ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నీరుకొండ వీరన్న చౌదరి ఎగురవేసి, బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,43సంవత్సరాలు పూర్తిచేసుకుని దేశంలోని, ప్రపంచంలోని, పెనుమార్పులకు నాంది అయిన, రెండు సీట్లతో దేశంలోనే 18 కోట్ల మంది కార్యకర్తలు ఉన్న పార్టీగా నిలిచిన భారత జనతా పార్టీ ఈ రోజు43వ ఆవిర్భావ దినోత్సవం చేసుకోవడం మా కార్యకర్తలకు ఆనందంగా ఉందన్నారు. టిడిపి, వైసిపి కంటే ఎప్పటినుండో ప్రజల్లో ఉన్న పార్టీ భారత జనతా పార్టీ అన్నారు అధికారం కోసం పోరాడకుండా, అధికారమే లక్ష్యంగా కాకుండా, సుపరిపాలన ఇచ్చి అవినీతి రహిత పరిపాలనిస్తూ దేశ మౌలిక వసతుల్లో మార్పులు తీసుకొస్తూ ప్రజలకు ఏమి కావాలో చూసే పార్టీయే బిజెపి అన్నారు. ఈ పార్టీలో వారసత్వ రాజకీయాలు ఉండవని, కుటుంబంలోని వారితోనే పార్టీలు కొనసాగకుండా, ఎవరు దేశంపట్ల, ప్రజల పట్ల, అంకితభావంగా పని చేస్తారో అలాంటి వారిని పార్టీ గుర్తిస్తుందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నీలపాల వెంకటేశ్వర్లు, జిల్లా ఓబీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మండల జనరల్ సెక్రెటరీ పెనకటి రాంబాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ పచ్చారి నరసింహమూర్తి, ఓబిసి మండల ప్రెసిడెంట్ తగరంపూడి గణపతి, మహిళా మోర్చా ఇన్చార్జి అడబాల గణపతిరావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోయిడి దుర్గారావు, రాజానగరం నియోజకవర్గ ప్రవాసయోజన కన్వీనర్ బత్తిన వీరాంజనేయులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ తిరుమలనాధుని వెంకటేశ్వరరావు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం



**అంబాజీపేట, ఏప్రిల్ 06, ప్రభాతవార్త :** ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని, గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి సొసైటీ అధ్యక్షుడు కొర్లపాటి కోటబాబులు అన్నారు. తొండవరం, కె. పెదపూడి గ్రామ సచివాలయాల వైద్యాధికారులు వి.గౌతమి, డి.గీతాగాయిత్రిల అధ్యక్షతన 'ఫ్యామిలీ ఫిజీషియన్' కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల చెంతకే వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. 67 రకాల మందులు, 14 రకాల వైద్య పరీక్షలను ప్రజలకు అందించడం ఈ ఫ్యామిలీ ఫిజీషియన్ ముఖ్య ఉద్దేశమన్నారు. వైద్యాధికారి పర్యవేక్షణలో ప్రతీ గ్రామాన్ని నెలలో రెండు సార్లు సందర్శిస్తారన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వైద్య సేవలు అందిస్తారన్నారు. అనంతరం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు గ్రామంలోని అంగన్వాడీ, పాఠశాలలు, ఆరోగ్యశ్రీ రోగులను పరీక్షిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేరాబత్తుల రామలింగరాజు (దొరబాబు), ఎంపీటీసీ వాకపల్లి దొరబాబు, నాయకులు వెన్నపు రాంబాబు, మద్దింశెట్టి మల్లి,నాగాబత్తుల శ్రీనివాస్, వాసర్ల చిన్నా,చింతపల్లి వెంకటేశ్వరరావు, బీర రావులు, ఉప్పు సాయిబాబా,మంద రాజేష్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీపతి, సీహెచ్ఓ. బి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు గైర్హాజరు పై అట్టుడికి న మండలసమావేశం

- త్రాగునీరు ఎద్దడి పై ఏ.ఈ నిలదీత
- ప్రోటోకాల్ పై జడ్పీటీసీ ఆగ్రహం



**కాట్రేనికోన ఏప్రిల్6(ప్రభాతవార్త) :** అధికారులు ప్రజాప్రతినిధుల ప్రోటోకాల్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జడ్పీటీసీ నేలకిశోర్ కుమార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాట్రేనికోన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మండలపరిషత్ కార్యాలయంలో జరిగింది. మండలం ఉండే సమస్యలను పరిష్కరించవలసిన అధికారులు సమావేశాలకు గైర్హాజరు అవుతున్నారని సమావేశం మండిపడింది.మండలకేంద్రమైన కాట్రేనికోనలో బస్టాండు నిరుపయోగంగా ఉందని ,మందుబాబులు కు ఆవాసం గా మారిందని ఈవిషయాన్ని గతంలో జరిగిన సమావేశాల్లో చెప్పినప్పటికీ చర్యలు ఎందుకు తీసుకోలేదని కాట్రేనికోన పంచాయతీ సర్పంచ్ గంటి సుధాకర్ నిలదీశారు. ఈవిషయంలో చర్యలు తీసుకుంటామని ఎం.పి.డి.ఓ కామేశ్వర రావు తెలిపారు.శివారు ప్రాంతాల్లో తీవ్రమైన నీటిఎద్దడి ఉందని పల్లంకుర్రు సర్పంచ్ నాతి అలివేణి ఆర్డబ్ల్యూఎస్ అధికారి సుబ్రహ్మణ్యం ప్రశ్నించారు కనీసం త్రాగునీటిని కూడా సక్రమంగా అందించకపోతే గ్రామాల్లో తిరగలేము అని ఆర్.బికి చైర్మన్ నాతి సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు కాంట్రాక్టర్ ఒక్కరే ఉండటం వల్ల పనులు ముందుకు సాగడం లేదని సుబ్రమణ్యం సభ్యులకు తెలిపారు మండలంలో పలువురు డ్వాక్రాగ్రూపు ప్రెసిడెంట్ లు సభ్యుల నుండి సొమ్ములు వసూలుచేసి సొంతానికి వాడుకుంటున్న విషయమై ఏం చేస్తున్నారని ఈ విషయమై ఏపిఎం వెంకటేశ్వరరావును సర్పంచ్ గంటి సుధాకర్ ప్రశ్నించారు.ఈవిషయంలో ఎవరూ ఫిర్యాదులు చేయలేదని ,గతంలో పత్రికలో వచ్చిన వార్త ఆధారంగా విచారణ చేసి సొమ్ములు బ్యాంకు కు కట్టించడం జరిగిందని ఏపిఎమ్ వివరణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, సర్పంచులు ,ఎం.పి.టి.సిలు ,తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలి

సంస్థ,స్కూల్ దగ్గర నుండి 15వ డివిజన్ గౌరవ కార్పొరేటర్ తంగేళ్ల రాము ఆధ్వర్యంలో మాజీ ఉప ముఖ్యమంత్రి ఏలూరు జిల్లా అధ్యక్షులు,ఆళ్ళ నాని గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి వైఎస్ జగన్ ను ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. ఇందుకు ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలఅమలును వివరించాలన్నారు.ఇందుకు ప్రత్యేకంగా రూపొందు చిన ప్రణాళిక ప్రకారం 'జగనన్నే మా భవిష్యత్తు పేరుతో మా సమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈనెల 7వ తేది నుండి 23వ తేదీ వరకూ నియోజకవర్గం పరిధిలో విస్తృతంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. వైఎస్సార్ సీపీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథ కాలను ప్రజలకు తెలియజేయకపోతే పార్టీతో పాటు అందరూ నష్టపోతామన్నారు. తొలగించిన పింఛను,రేషన్ కార్డులో జూన్ నాటికి 25 ఇస్తారని చెప్పారు. సచివాలయం, ఆర్బీకే, వెల్ నేస్ సెంటర్ నిర్మాణ బిల్లులు ఏప్రిల్ నెలాఖ దులో కాంట్రాక్టర్ల ఆకౌంట్లలో జమ అయ్యే విధంగా సీఎం జగన్ చర్యలు చేపట్టారు అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, డిప్యూటీ మేయర్లు గుడిదేసి శ్రీనివాస్, ఏలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నెరుసు చిరంజీవి,కోఆప్షన్ సభ్యులు నీతా విజయ్ కుమార్ జైన్,కార్పొరేటర్లు దేవరకొండ శ్రీనివాసరావు, వివిధ విభాగాల అధ్యక్షులు, డైరెక్టర్లు,డివిజన్ల పార్టీ నాయకులు ఏలూరు వైస్సార్సీపీ సిటీ కమిటీ నాయకులు,అన్ని అనుబంధ విభాగాల నాయకులు పార్టీ అభిమానులు,మున్సిపల్ కమిషనర్, ఏలూరు తహసిల్దార్,మున్సిపల్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, 15డివిజన్ ప్రజలు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## కానుకొలను శ్రీనుని పలకరించిన జ్యోతుల నెహ్రూ



**గండేపల్లి ఏప్రిల్ 6 (ప్రభాతవార్త) :** గండేపల్లి మండలం ఎన్ టి రాజాపురం గ్రామానికి చెందిన కానుకొలను శ్రీను సుమారు ఆరు మాసాల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. అప్పుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ రాజమండ్రి సాయి హాస్పటల్ నందు ఆయనకు వైద్య చికిత్స చేయించగా ఆయన కాలును తొలగించడం జరిగింది. ఇటీవల ఆయనకు కృత్రిమ కాలు అమర్చి యున్నారు. గురువారం ఎన్ టి రాజాపురం శ్రీను ఇంటికి వెళ్లి శ్రీనును పలకరించి ఆయన యోగక్షేమాలు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన యన్నం శ్రీనివాస్ తల్లి వరాలమ్మ ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన రావు, బొల్ల%శీ%రెడ్డి రామకృష్ణ, కంటిపూడి సత్యనారాయణ, పాలచర్ల సత్యనారాయణ, కంటిపూడి రామయ్య, సానిపిని రాజేంద్రప్రసాద్, ఆకుల రాజశేఖర్ ఈ కార్యక్రమంలో పరిమి బాబు,పరిమి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలి పిజిషియన్ కాన్సెప్ట్ తో ఆరోగ్యకరమైన కుటుంబం



**అల్లవరం, ఏప్రిల్ 06, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఫ్యామిలి పిజిషియన్ కాన్సెప్ట్ తో ఆరోగ్యకరమైన కుటుంబం సుసాధ్యమవుతుందని ప్రజా ప్రతినిధులు అన్నారు. అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద గురువారం సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన "104 విలేజ్ ఫ్యామిలీ పిజిషియన్ కన్సెప్ట్" ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, ఎంపీడీవో జి.సరోవర్ రావు హాజరై ప్రసంగించారు. గ్రామ కుటుంబ వైద్యురాలు డాక్టర్ ఏ.లక్ష్మి లలిత గ్రామంలోని ప్రజలను పరీక్షించి అవసరమైన వారికి మందులు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గాశ్రీను, పాలకవర్గ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎమ్.షణ్ముకరామ్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్యామలా దేవి జాతర

**బిక్కవోలు, ప్రభాత వార్త ఏప్రిల్ 6 :** బిక్కవోలు మండలం ఉలపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ శ్యామలా దేవి జాతర మహోత్స వములు అంగరంగ వైభవంగా జరిగినాయి ఈ జాతరలో గ్రామంలోని భక్తులందరూ కులమతాలకు సంబంధం లేకుండా పాల్గొన్నారు ఈ జాతర ప్రత్యేకత అమ్మవారికి నైవేద్యంగా భక్తులు అందరూ కోళ్లను, పొట్టేలను మేకలను బలిచ్చే సంప్రదా యం తరతరాలుగా కొనసాగుతుందని ప్రజలు తెలియజేశారు ఈ జాతరలో అధిక సంఖ్యలో భక్తులు, ఇతర గ్రామ ప్రజలు ప్రతిఒక్కరూ జాతర చూడటానికి వచ్చా రు మిరమిట్లు గొలుపే, బాణాసంచాతో, దేవాలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణతో అందంగా అలంకరించి నారు. ముఖ్యంగా మూలవిరాట్ శ్యామలాదేవి అదే విధంగా మహా శక్తి స్వరూపుని బుల్లి బాపనమ్మ సోదరుడు పోతురాజు దేవాలయంలో కొలువు తీరినారు అమ్మవారికి భక్తులు నైవేద్యాలు అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పిం చినారు ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి ఎంపీటీసీ బండారు శివ సర్పంచ్ బండారు రమ్య మరియు విశేషమైన భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వైభవంగా మహాలక్ష్మి అమ్మవారి తీర్థం..



**అంబాజీపేట, ఏప్రిల్ 06, ప్రభాతవార్త :** మండలంలోని మాచవరం గ్రామంలో కొలువైయున్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి తీర్థం గురువారం వైభవంగా జరిగింది. గ్రామస్తులు ఉదయం నుంచి అమ్మవారిని దర్శించుకుని చలివిడి పానకాలు, ముడుపులు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. అంతకుముందు అమ్మవారి పూజఘటాలను పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. శుక్రవారం రాత్రి అమ్మవారి జాతరను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## వెంకటేశ్వరునికి ఘనంగా చక్రస్నానం



**అమలాపురం, ఏప్రిల్6,ప్రభాతవార్త :** అమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి వారి కల్యాణోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారి చక్రస్థానం అనంతరం పూర్ణాహుతి కన్నుల పండుగ జరిగింది.తొలుత సుదర్శన మురళీకృష్ణాచార్యులు అర్చక బృందంవారు శాస్త్రోక్తంగా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు.వేదమంత్రాలతోశాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి మంగళ వాయిద్యాలు,భక్తుల గోవిందనామాల మధ్య స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలతో పల్లకిలో ప్రదక్షిణలు చేసారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో ఉన్న కొనేరులో సుదర్శన చక్రాన్ని స్వామి కోనేరులో పవిత్రస్నానం చేయించారు.ఈ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది.రేపు శుక్రవారం సాయంత్రం స్వామి వారికి శ్రీపుష్పయాగం నిర్వహిస్తారని చైర్ పర్సన్ దూడల వీరీతదేవిఫణి తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్బోర్డు సభ్యులు,ఈఓ దూనబోయిన సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.




## అల్లవరంలో ఘనంగా
## బీజేపీ ఆవిర్భావ దినోత్సవం..

**అల్లవరం, ఏప్రిల్ 06, ప్రభాత వార్త:** భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం అల్లవరం మండలం అల్లవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి అల్లవరం మండల అధ్యక్షుడు సుంకర సాయిబాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో అమలాపురం అసెంబ్లీ కన్వీనర్ అయ్యల భాస్కరరావు, కో కన్వీనర్ ఆకుల వీరబాబు ముఖ్యఅతిధులుగా విచ్చేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రాకాడి వర్మ, అల్లవరం మండల ప్రధాన కార్యదర్శి గూడాల పుల్లయ్య శెట్టి, మండల ఉపాధ్యక్షులు వాసంశెట్టి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి బండి గుప్తాపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మానమ్మకం నువ్వే
## జగనన్న కార్యక్రమంపై అవగాహన...



**అమలాపురం రూరల్, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త):** నేటినుండి ప్రారంభం కానున్న మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంపై అమలాపురం రూరల్ మండలం సమనస గ్రామ సచివాలయంలో గురువారం సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారుధులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్ మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలని సూచించారు. అనంతరం పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కరెళ్ల రమేష్ బాబు, మండల కో ఆప్షన్ సభ్యులు మొసలి సర్జన్ రాజు, ఎంపీటీసీ ఉడుము రామకృష్ణ, సచివాలయ కన్వీనర్లు మామిళ్ళపల్లి పణికుమార్, అక్కిశెట్టి ప్రసాద్, బడుగు చంద్రావతి, గృహ సారధులు పరమట కిషోర్, సుబ్రమణ్యం రాజు, తోలేటి రంగా, కోడూరి శ్రీను, సాధు, కోలా పండు తదితరు పాల్గొన్నారు.

## జగజీవన్ రామ్‌కు భారత రత్న ఇవ్వాలి

**బిక్కవోలు ప్రభాత వార్త ఏప్రిల్ 6 :** బిక్కవోలు మండలం బలభద్రపురం అరుంధతీయుల పేట లో జరిగిన బాబూ జగజీవన్ రామ్ జయంతి సందర్బంగా జరిగిన సమావేశం లో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణా రెడ్డి టీడీపి ఎస్ సి సెల్ నాయకులు ప్రభుత్వం జగజీవన్ రామ్ కు భారత రత్న పురస్కారం ఇచ్చి గౌరవించాలని కోరారు, అలాగే జగజీవన్ రామ్ దేశానికీ చేసిన సేవలకు గుర్తింపు గా రాజధాని లో ఆయన 125అడుగుల కాంశ్య విగ్రహం ఏర్పాటు చేసి ఆయనకు నివాళు లు అర్పించాలని టీడీపి యువ నాయకుడు చాపల సతీష్ కోరారు.

# డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించేందుకు స్టీరింగ్ కమిటీ..

**అంబాజీపేట, ఏప్రిల్ 06, ప్రభాతవార్త :** మండలంలోని మాచవరం గ్రామపంచాయతీలో శాశ్వత డంపింగ్ యార్డ్ లేకపోవడంతో నెలకొన్న సమస్యను పరిష్కరించేందుకు స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. స్టీరింగ్ కమిటీ చైర్మన్ గా సర్పంచ్ శాంతికుమారి తో పాటు, పాలకవర్గ సభ్యులు, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి,ఇన్చార్జి ఎంపీడీవో ఐ.రత్నరాజు, సొసైటీ అధ్యక్షులు కొర్లపాటి కోటబాబు,ఏఎంసి వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజులతో పాటు గ్రామానికి చెందిన వివిధ పార్టీలు, వర్గాలకు చెందిన15 మందిని సభ్యులుగా నియమించారు. అంబాజీపేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపంలో సర్పంచ్ శాంతకుమారి అధ్యక్షతన గురువారం జరిగిన అఖిలపక్ష సమావేశంలో పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. హడ్కోకాలనీ, మాచవరం శివాలయం ప్రాంతాల్లో చెత్తను డంపింగ్ చేసేందుకు స్థానికులు అడ్డుకున్న విషయం తెలిసిందే. దాంతో గత మూడు వారాలుగా గ్రామంలో సేకరించిన చెత్తను తొలగించకపోవడంతో కొండల్లా పేరుకుపోయాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చెత్త వేసే ప్రాంతాలు అయిన హడ్కోకాలనీ, మాచవరం గ్రామాల్లో ఉన్న స్థానిక పెద్దలతో అఖిల పక్ష నాయకులు, పెద్దలు చర్చించాలన్నారు. చెత్త వేయడం వల్ల వారికి వచ్చే ఇబ్బందులను తెలుసుకుని వాటి పై చర్యలు తీసుకుని "చెత్త" సమస్యను పరిష్కరించేలా ప్రయత్నం చేద్దామన్నారు.



గ్రామంలో ఎక్కడా ప్రభుత్వ స్థలం లేదని, డంపింగ్ యార్డుకు అవసరమైన స్థలాన్ని దాతల సహకారంతో కొనుగోలు చేయాలనీ తహసీల్దార్ టి.మంగతాయారు వివరించారు. ఈ సమస్యను పరిష్కరించే దిశగా అందరూ కృషి చేయాలని ఏకగ్రీవంగా తీర్మాణించారు. ఈ సమావేశంలో ఈఓపిఆర్డి బి.మమత, పంచాయతీ కార్యదర్శి జి.జి.వి.కె. కుమార్, ఉప సర్పంచ్ సుంకర పేరయ్య నాయుడు, స్థానికులు బొంతు పెదబాబు, శిరిగినీడి వెంకటేశ్వరరావు,మైపాల తాతాజీ, మైలా ఆనందరావు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, అప్పన శ్రీను, ఉందుర్తి నాగబాబు, మట్టా వెంకటేశ్వరరావు, నక్కా భాస్కర్, సుదాబత్తుల రాము, కుడుపూడి సత్తిబాయి, కోట సత్తిబాబు,పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**అమలాపురం, ఏప్రిల్6,ప్రభాతవార్త :** బార్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం స్థానిక కోర్టు ఆవరణలో జరిగింది.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని బార్ అసోసియేషన్ ఎన్నికల కమిషనర్ కటికదల సత్యనారాయణ ప్రమాణం చేయించారు.అనంతరం వీరిని రెండో అదనపు జిల్లా జడ్జ్ వి.నరేష్ కు వ్యక్తిగతంగా పరిచయం చేశారు.వీరందరినీ పలువురు న్యాయవాదులు అభినందించారు.అనంతరం ఇటీవల ఆత్మహత్యాయత్నం చేసిన యువతని యానం బ్రిడ్జిపై నుంచి దూకి ఆమె ప్రాణాలు కాపాడిన ఏఆర్ కానిస్టేబుల్ ఎ.వీరబాబును బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రత్యేకంగా ప్రశంసించింది.ఈ సందర్భంగా రెండవ అదనపు జిల్లా జడ్జ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం తో పాటు ఐదు వేల రూపాయల నగదును ఆయనకు అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు యు పి లక్ష్మణరావు,ఉపాధ్యక్షుడు కుడుపూడి త్రినాథ్,ప్రధాన కార్యదర్శి బాబీలను నూతన కార్యదర్శి బడుగు భాస్కర్ జోగేష్ దుశ్శాలువాల కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.నూతన కార్యవర్గ లైబ్రరీ కార్యదర్శి గుండాబత్తుల రవితేజ,కార్యవర్గ సభ్యులు ఎన్.వి.సూర్యనారాయణ,వి.ఆర్.విద్యాశంకరం,పినిపే రాధాకృష్ణ,కుడుపూడి అశోక్,గోగి శ్రీదేవి,యాళంగి సత్యనారాయణ,సంసాని శ్రీనివాసరావు,డీబీలోక్, మాకిరెడ్డి ఆదినారాయణ రావు,ఎండి అజాం,సిహెచ్ అజయ్ కుమార్, పెయ్యల శ్రీనివాసరావు,అబ్బిరెడ్డి సురేష్ ,బీర వెంకటరావు, నంబూరు మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు మరింత అందుబాటులోకి

### 104 ద్వారా వైద్య సేవలు


**ప్రత్తిపాడు ఏప్రిల్ 06 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలను మరింత మెరుగుపరచడానికి 104 సేవలను ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రం ద్వారా అందించడానికి ప్రభుత్వం సహకారం అందజేస్తుంది.ప్రత్తిపాడు మండలంలోని లంపకలోవ ఆరోగ్య ఉపకేంద్రము నందు ప్రభుత్వము పెద్దిపాలెం మరియు శాంతిఆశ్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రములకు నూతనంగా ఇచ్చిన 104 వాహనమును ఎంపీపీ గొల్ల క్రాంతి సుధాకర్ ప్రారంభించారు.104 అనేది ఫామిలీ ఫీజిషన్ కాన్సెప్ట్ .ఈ వాహనము ఇకనుండి పెద్దిపాలెం సచివాలయములో నెలలో 2 మార్లు గ్రామములలో సేవలు అందించడం జరుగుతుంది. మరియు ఈ వాహనంలో 64 రకముల మందులు ఉంటాయి .అనారోగ్యముతో అవస్థ పడుతున్న రోగి ఇంటివద్దకే వైద్యాన్ని అందించే లక్ష్యముతో రాష్ట్రప్రభుత్వము ఫామిలీఫీజిషన్ కాన్సెప్ట్ రూపొందించడం జరిగిందని ఈ యెక్క అవకాశమును ప్రజలు సద్వినియోగ



పరుచుకోవాలని పలువురు కోరారు.ఈ కార్యక్రమములో దీ లంపకలోవ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ చైర్పర్సన్ గొంతిన సురెష్, కో ఆప్షన్ సభ్యులు గంటా చంటిబాబు,ఎంపిటీసీ పంది భార్గవి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యధికారివారు బి. వేణు రాధిక, అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యులు దలే చిట్టిబాబు, చినశంకర్ల పూడి గ్రామ సర్పంచ్ ఏపూరి రామారావు,కార్యకర్తలు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన వైద్యాధికారిణికి సన్మానం


**రాజవొమ్మంగి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్, రాజవొమ్మంగి మండలం జెడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిణి డా. సుజి ఇటీవల జరిగిన నీట్ పిజి పరీక్షలో రాష్ట్రస్థాయి 8వ ర్యాంకు సాధించిన విషయం తెలిసిందే. గురువారం జెడ్డంగి పి.హెచ్.సి లో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ చైర్మన్, యం.పి.పి గోము వెంకటలక్ష్మి, సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి రామకృష్ణ, జడ్.పి. టి.సి. వడుగుల జ్యోతి సంయుక్తంగా డా.సుజిని శాలువాలను కప్పి సత్కరించారు. యం.పి.పి గోము వెంకటలక్ష్మి మొమెంటో పుష్పగుచ్ఛాలను ఇచ్చి అభినందించారు. సర్పంచ్ కొంగర మురళీకృష్ణ స్వీట్లను డా. సుజికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్.డి.యస్ చైర్మన్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ పి.హెచ్.సి కి వచ్చే రోగులను సేవలు చేస్తూ మరోవైపు పి.జి లో రాష్ట్రస్థాయి ప్రతిభ చాటడం చాలా కష్టమైన విషయమని అన్నారు. సొసైటీ చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ మా ప్రాంతంలో పనిచేస్తూ పి. జి పరీక్షల్లో ప్రతిభ చాటి ఉన్నత చదువులకు వెళ్లడం గర్వకారణంగా ఉందన్నారు. జడ్పిటిసి వడుగుల జ్యోతి మాట్లాడుతూ మంచి వైద్యులుగా ప్రజల్లో ప్రత్యేక




గుర్తింపును డా. సుజి పొందారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి రామకృష్ణ, ఆసుపత్రి కమిటీ చైర్మన్ యం.పి.పి గోము వెంకటలక్ష్మి, జడ్.పి.టి.సి వడుగుల జ్యోతి, దాట్ల వెంకటేష్ రాజు, అంకం రవికుమార్, తోట దుర్గాప్రసాద్, డా. యామిని ప్రియ, సుధాకర్, కె. లక్ష్మణరావు, కె శామ్యూల్, బి సుధాకర్, బి వెంకటరమణ, దుర్గ, నూకాలమ్మ, సత్యనారాయణ, నాగేశ్వరరెడ్డి, యస్.పద్దరాజు, రమణమ్మ పాల్గొన్నారు.

## నాదెండ్లను కలిసిన లింగోలు

**అమలాపురం రూరల్, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త):** జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను ఆ పార్టీ అమలాపురం రూరల్ మండల అధ్యక్షులు లింగోలు పండు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ డిఎంఆర్ శేఖర్, మున్సిపల్ కౌన్సిలర్ పడాల నానాజీ, నాయకులు కంచిపల్లి అబ్బులు, పెనుమాల జాన్ బాబు,



గారు, ఆర్డీఎస్ ప్రసాద్, వాకపల్లి వెంకటేశ్వరావు, నల్లా వెంకటేశ్వరావు, గంధం శ్రీనివాస్, పాలూరి నారాయణ స్వామి, పోలిశెట్టి దుర్గారావు తదితరులు నాదెండ్ల మనోహర్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.

### మత్స్యకారులలో మరణించిన వారి
## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**యానాం ఏప్రిల్ 6, ప్రభాత వార్త :**యానాం నియోజకవర్గం యానాం పుదుచ్చేరివ్యాప్తంగా ఉన్న మత్స్యకారులకు మత్స్యశాఖ ద్వారా వృద్ధప్య పింఛను పొందుతూ,ఎవరైనా మరణించినట్లయితే అంత్యక్రియల నిమిత్తం వారి కుటుంబానికి (నామినికి) రూ.15 వేలు లీగల్ హెయిర్ ఇవ్వడానికి పుదుచ్చేరి ప్రభుత్వం జీవో జారీ చేసిందని మత్స్యశాఖ అధికారి డి గొంతియ్య ప్రకటనలో పేర్కొన్నారు.ఈ మేరకు గ్రామంలో ఎవరైనా మరణించినట్లయితే మత్స్యశాఖ కార్యాలయం నందు తెలియజేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఆర్థిక సహాయం ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి ప్రారంభమవుతుందని ప్రతి ఒక్కరు దీనిని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## మండల న్యాయ విజ్ఞాన సదస్సు




**అమలాపురం,ఏప్రిల్6, ప్రభాతవార్త :** స్థానిక భూపయ్య అగ్రహారం పిహెచ్సిలో మండల న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో రెండో అదనపు జిల్లా జడ్జి,మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ వి నరేష్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. గుడ్ హెల్త్ ,లీగల్ సర్వీసెస్ ఆథరైజ్డు ఏక్ట్ ,ఫ్రీ లీగల్ ఎయిడ్, వాతావరణ కాలుష్యం వంటి తదితర అంశాలపై చర్చించారు. వికెఎస భాస్కర్ శాస్త్రి ,కెవవి శ్రీనివాసరావు ,డాక్టర్ సూర్య నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ సారధుల సమావేశం

**అమలాపురం,ఏప్రిల్6, ప్రభాతవార్త** :అమలాపురంపట్టణం 2,3,4 వార్డు పరిధిలోని గృహసారథుల సమావేశం వైసిపి నాయకులు ఒంటెద్దు వెంకన్నానాయుడు



స్వగృహం వద్ద గురువారం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి,వైస్ చైర్మన్లు తిక్కిరెడ్డి వెంకటేష్ ,రుద్రరాజు నానీరాజు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు సంసాని బుల్లి నాని, కోనసీమ జిల్లా వైసిపి పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర,జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాధర్,మున్సిపల్ కౌన్సిలర్లు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు

## యానం చాపల మార్కెట్లో
## వసతులు లేక ఇబ్బందులు

### మున్సిపల్ సిబ్బందికి ఆసిలు కట్టమన్నా చేపల వ్యాపారులు

**యానం ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం లో ఇందిరాగాంధీ మార్కెట్లో మౌలిక సదుపా యాల లేక అనేక ఇబ్బందులు



ఎదుర్కొంటున్నా మంటూ చేపల వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం మార్కెట్లో ఆసీలు వసూలు చేయడానికి వచ్చిన మున్సిపల్ సిబ్బందికి ఆశీలు కట్టము అంటూ నిలదీశారు. తమకు నీరు,విద్యుత్ సదుపాయం లేదని, క్లీనింగ్ కూడా సక్రమంగా లేదని, రబ్బరు మ్యాట్లు లేక మార్కెట్కు వచ్చేవారు జారి పడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు తమకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు.

## నారాయణరావు కుటుంబ
## సభ్యులకు ఆర్థిక సహాయం

**యు.కొత్తపల్లి, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త) :** మండలంలోని కొత్త మూలపేట గ్రామానికి చెందిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మచ్చా నారాయణ రావు ఇటీవల



గుండెపోటుతో మృతి చెందారు. వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ ఆధ్వర్యంలో బుధవారం నారాయణరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నారాయణ రావు కుటుంబ సభ్యులకు రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేశారు. నారాయణరావు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. సానుభూతి వ్యక్తం చేసిన వారిలో ఎంపీటీసీ నడిపల్లి సుగుణ, నడిపల్లి నల్లబ్బాయి, మాత కుమార్, చిన్నబ్బాయి తదితరులు ఉన్నారు.

## పదో తరగతి పరీక్షలు ప్రశాంతం

**ముమ్మిడివరం ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షలు గురువారం జిల్లాలోని 111 పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో ఎం కమల్ కుమార్ తెలిపారు గురువారం జరిగిన హిందీ పరీక్షకు జిల్లాలో 19075 మంది హాజరు కావలసి ఉండగా 18906 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 169 మంది గైరు హాజరు అయినట్లు ఆమె తెలిపారు పరీక్షా కేంద్రాలను జిల్లా స్థాయి అధికారులు స్పెషల్ స్క్వాడ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారన్నారు ఎక్కడ మాస్ కాపీయింగ్ కానీ మాల్ ప్రాక్టీస్ గాని జరగలేదన్నారు మొత్తం 99 11 శాతం మంది పరీక్షలు హాజరైనట్లు ఆమె తెలిపారు తాను రెండు పరీక్ష కేంద్రాలను ప్రత్యేక స్క్వాడ్లో 47 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**అల్లవరం, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:** అల్లవరం మండలం యెంట్రుకోన గ్రామ పరిధిలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దేవగుప్తం గ్రామానికి చెందిన మానుపాటి దుర్గాప్రసాద్(25) దుర్మరణం చెందాడు. దేవగుప్తం గ్రామంలోని ఇంటి నుంచి తన స్నేహితుడ్కైన దాసరి నానితో కలిసి ద్విచక్రవాహనంపై బుధవారం రాత్రి యెంట్రుకోన వైపుగా వెళుతుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయే క్రమంలో వీరు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి రోడ్డుచెంతనున్న విద్యుత్తు స్తంభానికి ఢీకొట్టింది. దీంతో వాహనం నడుపుతున్న దుర్గాప్రసాద్ తలకు తీవ్రగాయాలుకాగా చెవి, ముక్కునుంచి తీవ్ర రక్తస్రావం అయ్యింది. దీంతో 108లో ఆసుపత్రికి తరలిస్తుండగా దుర్గాప్రసాద్ మార్గమధ్యలో మృతిచెందాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అల్లవరం ఎస్సై శ్రీనునాయక్ తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## వాడపల్లి వెంకన్నఉత్సవాల మహా పూర్ణాహుతి,చక్ర స్నానం ద్వజావరోహణ.



**ఆత్రేయపురం, మార్చి 6( ప్రభాతవార్త ) :** ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవాలలో భాగంగా మహా పూర్ణాహుతి, చక్రస్నానం ధోజావరోహణ వేద పండితులు ఆలయ అర్చకులు ఆగమొక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు గౌతమీ గోదావరి నదిలో నిర్వహించిన స్వామివారి చక్ర స్నానంలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, సిబ్బంది నారాయణ, రామానుజన్ ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, రెడ్డి చంటి రవిదేవి, మన్యం వెంకట నాగ సూర్య కుమారి భాను, శనగన సత్యనారాయణ, రొట్టె రాజేశ్వరి రాజబాబు, కోపనాతి శారదాంబ, మెర్ల వెంకటేశ్వరరావు, ఎపుగంటి కనకారావు, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ అర్చకులు సిబ్బంది ఉత్సవాల నిర్వహణకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లకు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమాలలో ఆత్రేయపురం మండల పరిషత్ అధ్యక్షులు కుండ అన్నపూర్ణ, జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబు, వాడపల్లి సర్పంచ్ పోచిరాజు బాబురావు దంపతులు, ఎంపీటీసీ సభ్యులు ఏపుగంటి వీర రాఘవులు, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## చరిత్ర అధ్యాపకునికు ఐజేసీఆర్టీ సంస్థ అభినందనలు



**మామిడికుదురు.ఏప్రిల్06 ప్రభాతవార్త :** మామిడికుదురు మండలం పెదపట్నం గ్రామానికి చెందిన సామజికవేత్త, చరిత్ర అధ్యాపకుడు నేదునూరి రాజేష్ కాకతీయుల సామ్రాజ్య చరిత్రపై విశ్లేషణ చేసి రాసిన ఆర్టికల్ అంతర్జాతీయ స్థాయిలో ప్రచురితమయిన సందర్భంగా పలువులు నేదునూరి రాజేష్ ను అభినందించారు.అత్యంత చిన్న వయస్సులోనే అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి పొందడం వలన హర్షం వ్యక్తం చేశారు.ఆయన "కాకతీయుల చరిత్ర సంస్కృతి, సామాజిక , ఆర్థిక,మత పరిస్థితులు" అనే అంశం పై విశ్లేషణ చేసి రాసిన ఆర్టికల్ ను ఐ.జె.సి.ఆర్.టి.(ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ క్రియేటివ్ రిసెర్చ్ థాట్స్) సంస్థ ప్రపంచ వ్యాప్తంగా ప్రచురించింది. రాజేష్ ప్రముఖ విశ్వవిద్యాలయం ఆంధ్రా యూనివర్సిటీ నుంచి చరిత్ర , రాజకీయ శాస్త్రలపై పట్టా పొందారు. గతంలోనూ ఆదుర్రు తోపాటు రాష్ట్రంలో ఉన్న అనేక బౌద్ధ స్థూపాలపై పరిశోధనలు చేసి వాటిని పరిరక్షించి అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశారు. రాజేష్ ప్రస్తుతం మండపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకలుగా పనిచేస్తున్నారు.

## ఫ్యామిలి పిజిషియన్ కాన్సెప్ట్ తో ఆరోగ్యకరమైన కుటుంబం



**అల్లవరం, ఏప్రిల్ 06, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఫ్యామిలి పిజిషియన్ కాన్సెప్ట్ తో ఆరోగ్యకరమైన కుటుంబం సుసాధ్యమవుతుందని ప్రజా ప్రతినిధులు అన్నారు. అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద గురువారం సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన "104 విలేజ్ ఫ్యామిలీ పిజిషియన్ కన్సెప్ట్" ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, ఎంపీడీవో జి.సరోవర్ రావు హాజరై ప్రసంగించారు. గ్రామ కుటుంబ వైద్యురాలు డాక్టర్ ఏ.లక్ష్మి లలిత గ్రామంలోని ప్రజలను పరీక్షించి అవసరమైన వారికి మందులు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గాశ్రీను, పాలకవర్గ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎమ్.షణ్ముకరామ్ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఘనంగా 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### : పార్టీ జెండా ఆవిష్కరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి రంబాల



**కాకినాడ రూరల్,ఏప్రిల్ 6(ప్రభాత వార్త) :** రూరల్ అసెంబ్లీ నార్త్ మండలంలో భారతీయ జనతా పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.రమణయ్యపేట కూరగాయలు మార్కెట్ వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి రంబాల వెంకటేశ్వరరావు , పార్టీ నాయకులు కలిసి జెండా ఆవిష్కరించారు.అనంతరం 43వ పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఖుషి భవన్ లో మండల అధ్యక్షుడు యార్లగడ్డ వెంకట్రాయుడు అధ్వర్యంలో సుమారు రెండు వందల మంది బీజేపీ కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యకర్తలను ఉద్దేశించిన ప్రసంగాన్ని స్క్రీన్ ద్వారా వీక్షించారు. ఈ సమావేశం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటికూరి సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ 1951 జన సంఘ నుండి 1980 లో భారతీయ జనతా పార్టీకి రూపాంతరం చెందిందని ఒక సిద్ధాంతాలతో కూడిన ఏకైక రాజకీయ పార్టీ స్థాపించబడి ఎంతోమంది మహామహులు దేశం కోసం తన ప్రాణాలు సైతం అర్పించి దేశ భవిష్యత్తు గురించి ఆలోచించే ఏకైక పార్టీగా ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్ర మేధావి విభాగం కన్వీనర్ ముత్తా నవీన్ కృష్ణ మాట్లాడుతూ హనుమంతుని జయంతి రోజున ఆవిర్భావ దినోత్సవం రావడం శుభ పరిణామం అన్నారు. రంబాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజల కోసం ఆలోచన చేస్తూ ఏటువంటి స్కాం లు లేకుండా ప్రధాని మోడీ భారతీయ జనతా పార్టీని ప్రపంచ దేశాలలో ఉన్నత స్థాయిలో నిలిపారన్నారు. 1980లో స్థాపించబడి రెండు సీట్లతో మొదలై 303 సీట్లతో ప్రజలు అందరి మన్ననలు పొందింది అని తెలిపారు. ప్రపంచ దేశాలలో ఎక్కువ సభ్యత్వాలు కలిగిన అతిపెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ ఈ రోజున నిలిచిందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పూర్తి స్థాయిలో చెందాలంటే 2024 సార్వత్రిక ఎన్నికలలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం రావాలని ఆ దిశగా రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు నాయకత్వంలో పార్టీ ముందుకు వెళుతుందని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ అధ్యక్షులు చిలుకూరు రాంకుమార్, యువమోర్చా అధ్యక్షులు అనపర్తి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు పితాని లీలావతి, జిల్లా కార్యదర్శి పక్కి మణిబాల ,అగ్రహారపు వెంకటేశ్వర్లు, పెద్దిరెడ్డి రవికిరణ్, పైడా భావనప్రసాద్, పైడా వెంకటనారాయణ, సలాది నాయుడు ,కవి కొండల చలపతి ,మామిడాల శ్రీనివాస్, అప్పాజీ ,ఘంటసాల గోవిందరాజులు, నాగరాజు, వెన్నపు ఈశ్వరరావు, తుమ్మలపల్లి బాబురావు, తాడాల అబ్బాయి, దోమల వెంకన్న, కార్తీక్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

### అంబేద్కర్‌ను అవమానించిన దోషులను శిక్షించాలి



**అమలాపురం రూరల్, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం గోపాలపురం ప్రైవేట్ కాఫీ హెూటల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రం ఉన్న పేపర్ ప్లేట్లను టిఫిన్ తినే ఎంగిలి ప్లేట్లుగా ఉపయోగించిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది. అంబేద్కర్ చిత్రంతో ఉన్న ప్లేట్లు ఎందుకు ఉపయోగిస్తున్నారని హెూటల్ దగ్గరికి వెళ్లి ప్రశ్నించినందుకు దళిత యువకులపై దేశద్రోహం నేరం కింద పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసులు ఎత్తివేయాలని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ చిత్రంతో ఉన్న పేపర్ ప్లేట్లను ఉపయోగించిన హెూటల్ యాజమాన్యాన్ని గాని, ప్లేట్లు తయారుచేసిన వారిని గాని అరెస్టు చేయకుండా ప్రశ్నించిన దళిత యువకులపై కేసులు నమోదు చేయడం పై బాధితులు రాష్ట్ర ఎస్సీ కమిషన్ ను ఆశ్రయించారు. దాంతో విచారణ అధికారిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ హర్షవర్ధన్ గురువారం అమలాపురం సోషల్ వెల్ఫేర్ జిల్లా కార్యాలయంలో విచారణ చేపట్టారు. 18 మంది బాధితులను, పేపర్ ప్లేట్లు ఉపయోగించిన హెూటల్ యజమానిని విచారించి వారు నుండి స్టేట్మెంట్ రికార్డ్ చేశారు. విచారణ జరుగుతున్న ప్రాంతానికి దళిత ప్రజా సంఘాల నాయకులు చేరుకున్నారు. డాక్టర్ అంబేద్కర్ చిత్రంతో ఉన్న పేపర్ ప్లేట్లు ఉపయోగించిన, తయారుచేసిన దోషులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. అంతేకాకుండా ప్రశ్నించిన దళిత యువకులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా సోషల్ వెల్ఫేర్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. అనంతరం హర్షవర్ధన్ ను కలసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా దళిత ఐక్యవేదిక కన్వీనర్ జంగా బాబురావు మాట్లాడుతూ గోపాలపురం సంఘటనలో బాధితులపై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమన్నారు. అంబేద్కర్ ను అవమానించిన దోషులపై కేసులు నమోదు చేయకుండా ప్రశ్నించిన వారిపై దేశద్రోహం లాంటి కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ఘాటుగా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులను అణచివేసే కుట్ర చేస్తుందని, దానికి ఉదాహరణ గోపాలపురం లాంటి ఎన్నో సంఘటనలే కారణమన్నారు. ఇప్పటికైనా గోపాలపురం దళిత యువకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో న్యాయం జరిగే వరకూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు రేవు తిరుపతిరావు, బొంతు రమణ, గెల్లా రాజేంద్ర, కోనాల అంబేద్కర్, గెడ్డం శ్రీనివాస్, నల్లమిల్లి ఉప సర్పంచ్ విప్పర్తి రమణ, గెద్దాడ బుద్ధరాజ్ , మెండి డేవిడ్ అంబేద్కర్, కోట హనుమంతరావు, బడుగు అర్జున్, గోసంగి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## మొన్న పెన్షన్లు ఇంటికి.. ఇప్పుడు గడప గడపకు వైద్యం

### మండల సచివాలయాల కన్వీనర్ దాసరి రమేష్

**గోకవరం, ఏప్రిల్ 6ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల ఇంటి వద్దకే అన్ని ఏర్పాట్లు వచ్చేలా చేస్తున్నారని, మొన్న ఇంటి ఇంటికి పెన్షన్లు ఇచ్చే ఏర్పాట్లు చేశారని, ఇప్పుడు గడప గడపకు వైద్యం అందుబాటులో ఉండేలా చేశారని మండల సచివాలయాల కన్వీనర్ దాసరి రమేష్ అన్నారు. గురువారం గోకవరం పంచాయితీ కార్యాలయం వద్ద ఫ్యామిలి ఫిజిషియన్ కార్యక్రమాన్ని హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రి సూరారెడ్డి ప్రారంభించారు. వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు వరసాల ప్రసాద్, సుంకర వీరబాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దాసరి రమేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారని, ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ అభివృద్ధి వైపు దూసుకుపోతున్నారని అన్నారు. ఇళ్ల వద్దకే పెన్షన్లు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేశారని, ఇప్పుడు గడప గడపకు వైద్యం అందిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో వైఎస్సార్ క్లినిక్ లు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చారని హాస్పిటల్ చైర్మన్ కర్రి సూరారెడ్డి అన్నారు. ఫ్యామిలి ఫిజిషియన్ కార్యక్రమం ద్వారా 14 రకాల వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందని, 100 రకాలకు పైగా మందులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని అన్నారు.



## అగ్ని బాధితులకు సాయం

**అమలాపురం రూరల్, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామ పరిధి పేరివారి కాలనీలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు తమ వంతు సాయం అందించేందుకు రెడ్ క్రాస్ సొసైటీ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చింది. గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొండలు సమక్షంలో గురువారం అగ్ని బాధితులకు నిత్యవసర సరుకులు, వంట సామాగ్రి , మందులు పంపిణీ చేశారు. చింతా శంకరమూర్తి, ఉప్పుగంటి భాస్కరరావు, బట్టు పండు, పి ప్రభాకర్, రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి పి ఎస్ శర్మ, సభ్యులు ఎన్ కృష్ణమూర్తి, ప్రసాద్, ఎన్ పూర్ణిమ, రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పేదలకు వరం

**సఖినేటిపల్లి, ఏప్రిల్ 6,ప్రభాత వార్త :** ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పేదలకు వరం వంటిదని ఎంపిపి వీరా మల్లిఖార్జున రావు అన్నారు. సఖినేటిపల్లి గ్రామం లో ప్యామిలీ డాక్టర్ కార్యక్రమమును ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం ప్రజల ముంగిటకే వైద్య సేవలు అందించే ఈ కార్యక్రమము ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని, 14 రకాల వ్యాదినిర్ధారణ పరీక్షలు,64 రకాల మందులతో 104 వాహనం ద్వారా అందించే ఈ సేవలు వల్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లమందల చిట్టి బాబు, జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, డా. కె పావని, డా. ఎండి,ఎం. ఏ. యూనుస్, వైస్ ఎంపిపి రాపాక దీవెన కుమారి, ఎంపిటిసి కట్టా వెంకాయమ్మ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్ వైజర్స్, హెల్త్ అసిస్టెంట్స్, హెల్త్ అండ్ వెల్నెస్ సి. హెచ్. ఓ.లు,ఏ.ఎన్.ఎం.లు, అషా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ప్రారంభం



**సీతానగరం ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** మండలంలో పత్రికా విలేకరుల సౌకర్యార్థం ప్రెస్ క్లబ్ ప్రారంభించబడినది. ప్రజా చైతన్యానికి, సామాజిక చైతన్యానికి వేదికగా ఉన్న సీతానగరం మండలంలో అనేక దశాబ్దాలుగా పత్రిక విలేకరులు తమ వంతు పాత్ర పోషిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రెస్ క్లబ్ లేకపోవడానికి గుర్తించిన సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కార్యదర్శి పలివెల వీరబాబు స్పందించారు. గత వారం రోజులుగా విలేకరులందరి అవసరాన్ని గుర్తించి ఒక భవనాన్ని అద్దెకు తీసుకుని ఒక కార్యాలయం ఏర్పాటు చేసి అందులో అవసరమైన ఫర్నిచర్ ఫ్యాన్లు మంచినీరు ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేసి ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేశారు. గురువారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కార్యాలయం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరులు ప్రెస్ క్లబ్ ఏర్పాటు సహకరించిన పలివెల వీరబాబు కు ధన్యవాదాలు తెలిపారు. వీరబాబు మాట్లాడుతూ విలేకరులు సమాజంలో ప్రజా సమస్యల ను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం సామాజిక అంశాల పై ప్రజలకు అవగాహన కల్పించడంపై సమస్యలను పరిష్కరించడంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారికి సరైన సౌకర్యాలు లేకపోవడం తనకు బాధ కలిగించిందని విలేకరులంతా పూర్తిస్థాయిలో సమాజానికి మంచి చేయడానికి వారికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని సదుద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు విలేకరులంతా సమస్యలపై అందరిని చైతన్య పరుస్తూ అనంతగా ఎదగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఎస్ ఐ శుభ శేఖర్ మాట్లాడుతూ విలేకరులకు ఒక కార్యాలయం ఏర్పాటు కావడం చాలా ఆనందదాయకమైన సందర్భమని ఏర్పాటులు చేసిన వీరబాబుకు విలేకరులు తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అలాగే వార్తలను ప్రచురించడంలో కచ్చితత్వాన్ని నిర్భయంగా భేషజాలు లేకుండా పత్రికలు తమ పాత్రను పోషించే సందర్భంలో ఖచ్చితమైన వార్తలు అందించడం కూడా అవసరమని అన్నారు. విలేకరులకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## వైస్సార్ ఆసరా విజయవంతంపై వెలుగు

### ఉద్యోగులు..మండల సమైఖ్య లీడర్లకు సన్మానం



**రాజవొమ్మంగి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య సమావేశం గురువారం మండల సమైఖ్య అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ నెల ఒకటో తేదీన రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన వైస్సార్ ఆసరా కార్యక్ర మానికి ఊహించని స్థాయిలో మహిళలను సభాస్థల ప్రాంతానికి తీసుకొని రావడంతో వి.ఓ లీడర్లు, వి.ఓ ఏ లు, వెలుగు ఉద్యోగులు, సమైఖ్య లీడర్లు కృషి చేశారని ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఏ పి.యం ఆదినారాయణ, సీసీలు, సమైఖ్య లీడర్లు వరలక్ష్మి, పూసం లింగమ్మ, సాగిన దేవి, సిబ్బంది రాజశేఖర్, విజయరాజ్ లను ఎంపీపీ సాలువాలను కప్పి సత్కరించారు. ఏపీఎం కు .మేమం టోను ఎంపీపీ అందించి, ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఏపీఎం మాట్లాడుతూ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ బ్యాంకు రుణాలు మంజూరు లో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారని తెలిపారు. ఇలాంటి సమస్యలు ఉంటే నేరుగా తనదృష్టికి తేవాలని సూచించారు. రుణ రికవరీలు, నూతనంగా అప్పులు ఇచ్చేటప్పుడు సకాలంలో చెల్లించేవారిని గుర్తించి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, దాట్ల వెంకటేష్ రాజు, పూసం లింగమ్మ, సాగిన దేవి, ఏపీఎం ఆదినారాయణ, సీసీలు పూర్ణిమ, నిర్మల, గౌరమ్మ, నానిబాబు, సూర్యనారాయణ, సింహాచలం, సిబ్బంది రాజశేఖర్, విజయరాజ్, అనూష, పాతగోలుసుల రమేష్ బాబు, వి.ఓ లీడర్లు, వి.ఓ.ఏ లు పాల్గొన్నారు.

**పాస్ పోర్టు పోయినది**

GUDAPATI PRADEEP అను నాకు విశాఖపట్నం పాస్ పోర్టు కార్యాలయం అధికారులు ది. 03-04-2014న L8300160 నెంబరు గల పాస్ పోర్టు మంజూరు చేసారు. సదరు పాస్ పోర్టు జిరాక్స్ కాపీలు తీయించుకుని రాజమండ్రి నుండి కాటవరంకు వెళ్తున్న సమయంలో నా ఒరిజినల్ పాస్ పోర్టు పోయినది. కావున పాస్ పోర్టు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది చిరునామాకు అందించ కోరుచున్నాను.

**GUDAPATI PRADEEP**
S/o.Gudapati Satyanarayana
D.No. 2-107, 6th Ward, Katavaram
Seethanagaram (M), E.G.Dt. A.P.

**IN THE COURT OF THE HON' BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-IV ADDL.METROPOLITAN MAGISTRATE, MEDCHAL MALKAJGIRI DISTRICT,UPPAL, AT: L.B. NAGAR.**
**O.S.NO. 227 OF 2023**

Between:-
1.Sri.Tatavarthi Prasada Rao, S/o.Late Venkat Rao, Aged about :75 Years, Occ:Retrd.Employee,
2. Sri.Tatavarthi Vasudeva Sai Sekhar, S/o. T.Prasada Rao, Aged about: 30 Years, Occ: Pvt.Service,
(Both are R/o.H.No.23-35/4,R.K.Nagar, Malkajgiri District. Hyderabad-500047.
... **Plaintiffs**

**AND**

1. The Tahsildar,Malkajgiri Mandal, Medchal-Malkajgiri District.
2. All Concerned ...**Defendants**

To,
All Concerned,

**NOTICE**

Whereas the above named plaintiffs filed the case for Declaration of Legal Heirs of deceased Smt...Tatavarthi@Behara Seshagiri W/o.Sri.Tatavarthi Prasada Rao, In respect of suit schedule property against the respondents and the said case is posted to **27.4.2023** for your appearance at 10.30 A.M. before the said court in person or through advocate on the date and time mentioned above, otherwise the matter will be heard on your absence and decided exparte.

**SCHEDULE OF PROPERTY**

All that part and parcel of Two Plots No. 42, admeasuring 177 Sq.Yards, or 148.16 Sq.Meters in Sy.No.179 and Plot No.43, admeasuring $201 \frac{1}{2}$ Sq.Yards or 168.61 Sq.Mtrs. toal admeasuring $378 \frac{1}{2}$ sq.yards or 316.46 sq.mtrs ,situated at Satelite city Grama Panchayati, Morampudi Village, East Godavari District and bounded by: Boundary for **Plot NO.42:** East: 33' Feet width Layout Road-29-0 feet. West: Plot No.41 land-29-0 feet. North: item NO.2 related Plot No.43-55-0 feet,South: 33' Feet Width Layout Road 55-0 feet. Boundary for **Plot NO.43:** East: 33' Feet width Layout Road-33-0 feet. West: Plot No.40 land-33-0 feet. North: Plot NO.44 land -55-0 feet. South: item NO.1 related Plot No.42-land -55-0 feet.

(By Order of the Court)
**Sd/- MALLADI.SRINIVAS,**
Advocate,
Hyderabad:**Ph:9848555935.**

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# అమ్మో.. పిల్లలు !

గర్భందాల్చిన చిన్నారి, నీలిచిత్రాలు చూస్తున్న టీనేజర్లు, రోజు రోజూ ఇలాంటి వార్తలు చూస్తుంటే ఒళ్లు గగుర్పొబడుస్తోంది కదూ! గుండె దద్దరిల్లినా, మెదడు మొద్దుబాలినా.. తేరుకుని హమ్మయ్య మన పిల్లలు కాదని ఊపిరి పీల్చుకుంటాం. మనమేం చేయగలం లెమ్మని ఆలోచనల్ని అక్కడితో తెంపేసి మరో పనిలో మునిగిపోతాం. కానీ ఇది కాల్లో ముల్లు గుచ్చుకోవడం లాంటి చిన్న విషయం కాదు. కాలిబాటే తెగిపోయి జీవనం స్తంభించేంత భయానక పరిస్థితి. ఆ చీడ, పీడలు మరింత పెచ్చరిల్లి మరెందరో రక్కసులుగా మారకుండా, అభంశుభం తెలీని ప్రసూనాలు బలైపోకుండా చూడాల్సిన మరెందరో రక్కసులుగా మారకుండా, అభంశుభం తెలీని ప్రసూనాలు బలైపోకుండా చూడాల్సిన బాధ్యత అమ్మలుగా మనందరి మీదా ఉంది. ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా మానసిక వైద్యులు కొన్ని సూచనలు చేస్తున్నారు. మరి పాటించి మన చిన్నారుల్ని కాపాడుకుందామా..

- కథలనేవి కాలక్షేపానికే అనుకుంటారు చాలామంది. నిజానికవి కౌన్సెలింగ్ మాత్రలు. అందుకే పిల్లకి చక్కటి నీతికథలు చెప్పండి. అలాగే ప్రపంచ ప్రముఖుల గాథలు లేదా వాళ్ల జీవితాల్లో స్ఫూర్తిదాయక సన్నివేశాలు చెప్పండి. అవెంతో ప్రభావం చూపుతాయి. అద్భుతాలు జరిగి పిల్లలు మహోన్నత స్థాయికి చేరినా చేరకున్నా అధమ స్థితి మాత్రం వాటిల్లదు. ఈ పని మొగ్గదశలోనే చేయాలి.



- ఒకసారి తప్పుదారి పట్టారంటే అది ఎంత దూరమైనా తీసుకెళ్లొచ్చు. ఘోర పతనావస్థలోకి నెట్టేయొచ్చు. కనుక గాడి తప్పకుండానే, చెడు రుచి చూడకుండానే జాగ్రత్తపడండి. లేదంటే చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందమౌతుంది.
- మన పిల్లలు బోల్డన్ని విషయాలు నేర్చుకోవాలనే ఉద్దేశంతో ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్‌లు ఇచ్చేయడం సాధారణమైంది. కానీ సాంకేతిక నిపుణుల సాయం తీసుకుని అశ్లీల వెబ్‌సైట్లు ఓపెన్ కాకుండా చూడండి. అలాగే వాళ్ల ఎలాంటి అంశాలను చూస్తున్నారో బ్రౌజింగ్ డేటా గమనిస్తుండండి.
- మీ చిన్నారుల చూపులు, చేష్టలు, ప్రవర్తనా శైలిని కనిపెడుతూ ఉండండి. ఏదైనా తేడా కనిపిస్తే చూసీ చూడనట్టు వదిలేయొద్దు. ఫలానా వ్యక్తి చెడు పని చేయడం వల్ల జైల్లో మగ్గిపోతున్నారు. లాంటి సంఘటనలు గుర్తుచేయండి. పరిణామాలు ఎంత తీవ్రమో చెప్పండి. అవి భయాన్ని కలిగిస్తాయి. పశ్చాత్తాపమూ మొదలవుతుంది.
- వాళ్ల ప్రవర్తన వికృతంగా ఉందని అనుమానం వచ్చినా, స్పష్టంగా తెలిసినా నిర్లక్ష్యం చేయొద్దు. క్లినికల్ సైకాలజిస్టును సంప్రదించి మార్పుకు యత్నించండి. లేదంటే భీరీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది. ❑



# సర్వమానవాళికై బలైన ప్రభువు

నేడు గుడ్‌ఫ్రైడే సందర్భంగా

**నేడు** 'గుడ్‌ఫ్రైడే'. యేసుక్రీస్తు సర్వ మానవాళి కోసం తన ప్రాణాన్ని బలిగా ఇచ్చిన దినాన్ని 'శుభశుక్రవారం' అంటారు. ఆయన మరణం ద్వారా మానవుడికి పాపం నుంచి విముక్తి లభించింది. మనందరి దోషాలను తనపై వేసుకుని, మనకు రావాల్సిన శిక్షను ఆయన పొందారు. పిల్లలు పుట్టినప్పటి నుంచి ఎవరూ అబద్దాలు చెప్పమని, దొంగతనం చేయమని, ఇతరులను హింసించమని బోధించరు. కానీ ఏదైనా తప్పు చేసినప్పుడు వారిని అడిగితే వెంటనే 'లేద'ని అంటారు. ఎందుకని? మనలో ఉండే పాప స్వభావం బట్టి మనలో ఏదీయు మంచిది లేదు. మనం ఎప్పుడూ ఇతరులను విమర్శిస్తూ, మనల్ని మనమే గొప్పగా చెప్పుకుంటూ, హెచ్చించుకుంటూ ఉంటాం. ఇది మానవ సహజ లక్షణం. ఇది తప్పని తెలిసినా, మళ్లీ మళ్లీ పొరపాట్లను చేస్తూనే ఉంటాం. మనల్ని ప్రేమించే వారినే మనం ప్రేమిస్తాం. మనల్ని హింసించేవారిని, విమర్శించేవారిని ప్రేమించలేం. ఇది మనకెంతో కష్టం కూడా. అయితే యేసుక్రీస్తు ఏ తప్పు చేయలేదు. ఆయన జన్మమే పరిశుద్ధమైనది. ఆయన జీవించిన ముప్ఫై మూడున్నర సంవత్సరాలు నీతిగా, నిజాయితీ బతికారు. రోగులను స్వస్థపరిచారు. చనిపోయిన వారిని బతికించారు. ఎవరికీ అన్యాయం కానీ కీడుకాని తలపెట్టలేదు. చివరికి మనకోసం తన ప్రాణాలను ఇచ్చారు. అందుకే ఇది గుడ్‌ఫ్రైడే అయింది. ఆయన మరణం ద్వారా పాపపు లోకం నుంచి ప్రభువుకు విడుదల, మనకు 'రక్షణ' అనే ధన్యత లభించింది. అందుకే ఇది 'శుభశుక్రవారం'గా కీర్తించబడింది. గుడ్‌ఫ్రైడే నాడు క్రైస్తవులు యేసుక్రీస్తు సిలువపై పలికిన ఏడుమాటల్ని ధ్యానిస్తారు. ఆ మాటలు ఎంతో అర్థంతో కూడినవే కాదు, అవి మనకూ ఆదర్శమైనవి, కాబట్టి ప్రతి సంవత్సరం గుడ్‌ఫ్రైడే నాడు 'ఏడు' మాటల్ని ధ్యానిస్తారు. ఆ మాటలు, వాటి అర్థం గురించి మనం తెలుసుకుందాం.

**1. యేసు 'తండ్రీ, వీరెమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను' (లూకా 23:34).** దేవాదిదేవుడైన యేసుక్రీస్తును సిలువ వేసి హతమార్చడం ఎంతటి ఘోరపాపమో ప్రజలు గ్రహించలేని స్థితిలో ఉండడం బట్టి ప్రభువు క్షమించమని వేడుకున్నాడు. ఆనాటి యూదులు ప్రభువును సిలువ వేశారు. కానీ ప్రభువే తన ప్రాణాల్ని మనకోసం త్యాగం చేశారు. 'ఎవడును నా ప్రాణము తీసికొనడు, నా అంతట నేనే దాని పెట్టుచున్నాను. దాని పెట్టుటకు నాకు అధికారము కలదు, దాని తిరిగి తీసుకొనుటకును నాకు అధికారము కలదు, నా తండ్రి వలన ఈ ఆజ్ఞ పొందితిననెను' (యోహాను 10:18). మనకోసం చనిపోయేందుకే ప్రభువు ఈలోకానికి వచ్చాడు. ఆయన మరణం ద్వారా మనకు నిత్యరాజ్యభాగ్యం లభించింది.

**2. 'నేడు నీవు నాతోకూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను' (లూకా 23:43).** యేసుప్రభువుతోపాటు ఇద్దరి దొంగలను కూడా సిలువ వేశారు. కుడివైపున ఒకరిని, ఎడమవైపున ఒకరిని సిలువ వేశారు. వారిలో ఒక దొంగ పశ్చాత్తాపంతో ప్రభువును క్షమాపణ వేడుకున్నాడు. మొదట ఇద్దరు దొంగలు ప్రభువును అపహాసిం చారు. అయితే వీరిలో ఒకరికి కనువిప్పు కలిగింది. మనం చేసిన దొంగ తనం, పాపాలకు తగిన శిక్షను అనుభవిస్తున్నాం. అయితే ఈయన (యేసుక్రీస్తు) ఏపాపం చేయలేదు అని మనసులో పశ్చాత్తాపంతో కూడిన భావన మెదిలింది. దీంతో ఆ దొంగ ప్రభువును క్షమించమని వేడుకున్నాడు. తన రాజ్యంలో జ్ఞాపకం చేసుకోమని కోరాడు. దీంతో ప్రభువు ఆ దొంగను క్షమించడం మాత్రమే కాదు, తనతోపాటు పరదైసులో ఉంటావని అభయమిచ్చాడు.

**3. 'అమ్మా, ఇదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను, తరువాత శిష్యుని చూచి-యిదిగో నీ తల్లి అని చెప్పెను' (యోహాను 19:26,27).** యేసుక్రీస్తు ఇంటికి పెద్దకుమారుడు కావున, తన బాధ్యతల్ని మరణించే సమయంలో కూడా మర్చిపోలేదు. మరియ, యోసేపులకు కుమారులు ఉన్నారు. యోసుపు అప్పటికే మరణించాడు. దీంతో ప్రభువు తల్లి పోషణబాధ్యతల్ని తన ప్రియశిష్యుడైన యోహానుకు అప్పగించాడు. ఇది నేటి కుమారులకు తమ తల్లిదండ్రుల బాధ్యతల్ని విస్మరించకుండా ప్రభువు ఆదర్శవంతంగా మనకు చూపించాడు.

**4. 'ఎలోయీ, ఎలోయీ, లామ సబక్తానీ' ఈ మాటకు అర్థం 'నా దేవా, నా దేవా, నన్ను ఎందుకు చెయ్యివిడిచితివని' (మార్కు 15:34)** అన్నాడు. యేసుప్రభువు తాను జీవించనంత కాలం ప్రతిచోట కూడా 'నా తండ్రి' అని చెప్పేవాడు. తన శిష్యులతోకాని, యూదులు, యాజకులతో 'నా తండ్రి' అని సంబోధించేవాడు. అయితే సిలువలో మాత్రం తండ్రి, కుమారుల అనుబంధం తెగిపోయింది. మన దోషాన్ని ప్రభువు తనపై వేసుకోవడం వల్ల ఆయన నేరస్తుడిగా మార్చబడ్డాడు. అందుకే తండ్రి అయిన దేవుడు తన కుమారుడి చేయిని విడిచిపెట్టి, ధర్మశాస్త్రం ప్రకారం శిక్షను విధించాడు. అందుకే ప్రభువు ఈ ఒక్కచోట మాత్రం 'నా దేవా' అని అన్నాడు.

**5. 'నేను దప్పిగొనుచున్నాననెను' (యోహాను 19:28).** మనందరి నిమిత్తం యేసుప్రభువు సిలువలో దాహంతో అలమటించాడు.

**6. 'సమాప్తమైనదని చెప్పి' (యోహాను 19:30).** యేసుప్రభువు తన ప్రాణాల్ని మనకోసం అర్పించేందుకు వచ్చాడు కాబట్టి, తాను వచ్చిన పనిని పూర్తిచేసి, తన తండ్రిని మహిమపర్చినందుకు సంతృప్తితో సమాప్తమైందని చెప్పాడు.

**7. 'తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను' (లూకా 23:46).** ప్రభువు తన ఆత్మను తన తండ్రి చేతికి అప్పగించి, ప్రాణాల్ని వదిలాడు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ విశ్వాసులు ఈ ఏడు మాటల్ని ధ్యానిస్తారు. ప్రభువు త్యాగం బట్టి ప్రజలకు గొప్ప రక్షణ భాగ్యం లభించింది. యేసుక్రీస్తు మూడవరోజు సమాధిలో నుంచి లేచి, నలభైరోజులు తన శిష్యులకు, మరికొందరికి కనిపించి, పరలో కానికి ఆరోహణమయ్యారు. అంతేకాదు ఈ సత్యసువార్తను ప్రజలకు చెప్పి, వారిని శిష్యులుగా చేయమని తన శిష్యులకు ఆజ్ఞాపించి, వెళ్లిపోయాడు. ఆనాటి నుంచి నేటి వరకు ప్రభువు జన్మ, మరణ, పునరుత్థానం గూర్చి సత్యసువార్త ప్రకటించబ డుతూనే ఉంది. ఈ సత్యాన్ని అంగీకరించేవారు మాత్రం పరలోక భాగ్యాన్ని పొందగలరు. లేకపోతే నిత్యనరకం వారి కోసం ఎదురుచూస్తోంది. క్రైస్తవులు బలవంతంగా మతమార్పిడుల కు పాల్పడేవారు కారు. కేవలం ప్రభువు ఆజ్ఞను బట్టి, సువార్తను ప్రకటిస్తున్నారే తప్ప బలవంతంగా దేవుడిని నమ్ముకోమని చెప్పరు. ఏది ఏమైనా నేటికీ క్రైస్తవ కుటుంబాల్లో జన్మించి, దేవుడి రక్షణ సువార్తను గ్రహించలేని స్థితిలో అనేకులు ఉన్నారు. ఇదెంతో విచారకరం. ఇకనైనా దేవుడి వెలుగులో పయనిస్తే, సదా ప్రభువును స్తుతించే భాగ్యం లభిస్తుంది.

**- పి.వాణిపుష్ప**



మనలో కొందరికి నిద్ర సరిగా పట్టదు. ఇంకొందరికి పొట్ట దగ్గర కొవ్వు పేరుకుంటుంది. ఇంకొందరు స్థూలకాయంతో బాధపడుతుంటారు. ఇలాంటి అనేక సమస్యల నుంచి బయటపడేందుకు అర్ధ మత్స్యాసనం ప్రయత్నించండి.

# ఎన్నో సమస్యలకు పరిష్కారం..




**ఇలా చేయాలి...** మొత్తం శరీరమంతా సౌఖ్యంగా, సదుపాయంగా ఉండేలా కూర్చుని కాళ్లను తిన్నగా ముందుకు చాపాలి. ఎడమ కాలిని మడిచి, మడాన్ని కుడి పిరుదు వద్దకు తీసుకెళ్లాలి. ఎడమ మోకాలిని కుడి పాదానికి తాకించాలి. అంటే కుడి కాలి పాదం ఎడమ మోకాలి వద్ద నేలమీద ఉంటుంది. వెన్నెముక నిటారుగా బిగపట్టినట్టు కాకుండా రిలాక్స్‌డ్‌గా ఉండాలి. ఎడమ చేతిని కుడి మోకాలి పక్కనుంచి తీసుకెళ్లి కుడి పాదపు చీలమండను పట్టుకోవాలి. మొదట్లో ఇలా చేయడం కష్టమనిపిస్తేకంగారుపడొద్దు. కొన్ని రోజుల తర్వాత చేయడం తేలికవుతుంది. వీపు పై భాగాన్ని కుడివైపునకు తిప్పండి. మీకు వీలైనంత వరకూ మాత్రమే చేయండి. కుడిచేతిని వెనుకవైపు పెడుతున్నప్పుడు కుడి భుజం మీది నుంచి చూడండి. మామూలుగా శ్వాస తీసుకుని వదులుతూ శరీరమంతటినీ సౌఖ్యంగా ఉంచుతూ ఈ భంగిమలో కొన్ని నిమిషాలు ఉండి నెమ్మదిగా యథాస్థితికి రండి. ఇదే విధంగా రెండో కాలితో చేయండి.

**ఇవీ ప్రయోజనాలు...**
- నిద్రలేమికి చెక్ పెట్టొచ్చు. పొట్ట, నడుము దగ్గర పేరుకున్న కొవ్వు కరుగుతుంది.
- ఊబకాయం నుంచి బయటపడి సన్నగా, నాజూగ్గా ఉండొచ్చు.
- హృద్రోగాలు, టైప్-2 డయాబెటిస్, మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు, ఆస్టియో ఆర్థరైటిస్‌ల నుంచి ఉపశమనం లభిస్తుంది.
- కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధిస్తుంది. నీ ఉబ్బసం లాంటి శ్వాస ఇబ్బందులు తగ్గుతాయి.
- వెన్నెముక బలంగా ఉంటుంది. నడుం నొప్పి రాదు. నీ శరీరమంతా దృఢంగా తయారవుతుంది.

**ఎవరు చేయకూడదు...** జీర్ణాశయంలో అల్సర్లు ఉన్నవాళ్లు వెన్నెముక సమస్యలతో బాధపడు తున్నవాళ్లు, గర్భిణీలు ఈ ఆసనం జోలికి వెళ్ల కూడదు. ❑

# రీహైడ్రేట్ అవ్వండిలా..

వేసవిలో బయటికి వెళ్లాలంటేనే భయమేస్తుంది. చిన్న పిల్లల్ని, పెద్దవాళ్లని కంటికి రెప్పలా కాపాడుకోవాలి. బయటి కెళ్లొచ్చిన వెంటనే రీహైడ్రేట్ అవ్వాలంటే కొన్ని చిట్కాలను పాటిస్తే సరి. . అవేంటంటే..



**నీళ్లు...** శరీరాన్ని హైడ్రేట్ చేసే నీటితో ఈ సమస్య నుంచి బయటపడొచ్చు.

**కాఫీ, టీ...** మితమైన మోతాదులో కాఫీ, టీలతో శరీరానికి శక్తి వస్తుంది. అలాగే బాదంపాలు, టీలో దాల్చినచెక్క, లెమన్‌గ్రాస్, జాజికాయ వంటివి చేర్చడం ద్వారా హైడ్రేట్ అవొచ్చు.

**లోఫ్యాట్ మిల్క్...** పాలల్లో అధిక ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి శరీరంలోని నీటినిల్వలను సమతుల్యం చేయడానికి ఉపయోగపడతాయి.

**పండ్లు, కూరగాయలు..** కొన్ని పండ్లు కూరగాయల్లో 80-90 శాతం నీరు ఉంటుంది. డీహైడ్రేట్ అయ్యేటప్పుడు పండ్ల రసాలవల్ల ఉపశమనం పొందొచ్చు. విటమిన్ సి ఉన్న పండ్లు, కూరగాయలకు ప్రాధాన్యతనిస్తే సత్వర ఫలితాన్ని పొందొచ్చు.

**ఓరల్ హైడ్రేషన్ సొల్యూషన్స్...** సమస్య ఎక్కువై వాంతులు, విరేచనాలు వంటివి వస్తే.. ఓరల్ హైడ్రేషన్ సొల్యూషన్స్ వినియోగించాలి. ఇందులోఎక్కువ శాతం సోడియం, క్లోరైడ్, ఎలక్ట్రోలైట్స్ ఉండటం వల్ల అలసట, నీరసం తగ్గుతాయి. ఇవి అందుబాటులో లేనప్పుడు లీటర్ నీళ్లలో, 6 చెంచాల చక్కెర, అర చెంచా ఉప్పు కలిపి తాగవతే ఎండ దెబ్బ నుంచి బయట పడొచ్చు. ❑

## చెలి చిట్కా



కొవ్వొత్తులని కొద్దిసేపు ఫ్రిజ్‌లో ఉంచి ఆపై వెలిగిస్తే ఎక్కువ సేపు వెలుగుతాయి. ❑

# ఒత్తిడి తగ్గించే మొక్కలు

కొందరు మొక్కల పెంపకం పెద్ద శ్రమ అనుకుంటారు. పొద్దున్నే కూరలు తరగడం దగ్గర్నుంచి రాత్రి ఖాళీ అయిన వంటపాత్రలను శుభ్రపరిచే వరకూ నిరంతరం ఏదో పని చేస్తూనే ఉంటాం. వీటితో పోలిస్తే మొక్కల్ని పెంచడంలో అలసటే కలగదు. మనకు నచ్చే మంచి వ్యాపకం. మీరూ ప్రయత్నించి ఆనందాలను మీ ఖాతాలో జమచేసుకోండి. ప్రత్యేక పోషణ అవసరం లేని ఈ ఔషద మొక్కలతో పని మొదలుపెట్టండి. చిన్న కుండీల్లో సైతం వీటిని సునాయాసంగా పెంచేయొచ్చు.



**ఖస్ ఖస్...** గడ్డిని పోలిన ఈ మొక్కలో యాంటీ ఇన్ ఫ్లమేటరీ, యాంటీ సెప్టిక్ గుణాలున్నాయి. మంట, గాయాలను తగ్గిస్తుంది. నరాల వ్యవస్థను క్రమబద్ధం చేస్తుంది. అర్థరైటిస్, కీళ్లరోగాలు, కండరాల నొప్పులు చర్మం పగుళ్ల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కోపం, ఆందోళన, హిస్టీరియాల చికిత్సలో దీన్ని ఔషధంగా ఉపయోగిస్తారు.



**లెమన్ బామ్...** పుదీనాను పోలి ఉండే లెమన్ బామ్ ఆకులు నిమ్మ సువాసనలు వెదజల్లుతాయి. వేసవిలో పూలు పూసి తేనెలా మధురంగా ఉంటాయి. పురుగూపుట్రా, దోమకాటుతో వచ్చే దద్దుర్లు, బొబ్బలకు లెమన్ బామ్ ఆకు లేపనం ఔషధంలా పనిచేస్తుంది. ఈ ఆకుల కషాయంతో జలుబు, జ్వరాలు, అజీర్ణం, నరాల ఒత్తిడి, థైరాయిడ్ సమస్యలు, ఆందోళన, నిద్రలేమి, వాతరోగం, తలనొప్పులు తగ్గుతాయి. ఇంత ఉపయుక్త మైన మొక్క ఇంట్లో ఉంటే ప్రయోజనమేగా! ఇంత మంచి మొక్కను పెంచుకోవడం సంతోషమే కదా ! ❑

# చిట్టి ముత్యాల లడ్డు



**కావలసిన పదార్థాలు...**
శనగపిండి - 2 కప్పులు, యాలకులపొడి - 1 టీ స్పూన్, లెమన్ ఎల్లోకలర్ - చిటికెడు, పంచదార-2 1/2 కప్పులు, ఆరెంజ్ కలర్ - చిటికెడు, రిఫైండ్ నూనె- వేయించటానికి తగినంత

**తయారు చేసే విధానం ...**
శనగ పిండిలో 2 కప్పుల నీళ్లు కలిపి దీనిలో కొంత భాగానికి ఆరెంజ్ కలర్ మరియు ఇంకొంత భాగానికి లెమన్ రంగును చేర్చి చిన్న రంధ్రాలు జల్లిడ సహాయంతో దోరగా వేయించుకోండి. మందపాటి గిన్నెలో పంచదారకు కప్పు నీళ్లు చేర్చి తేతపాకం తయారు చేసుకున్న బూందీని పాకంలో సుమారు ఒక గంటసేపు ఉంచి యాలకుల పొడి, కలిపి లడ్డుగా చుట్టుకోండి.❑


# పుచ్చకాయ కేకు



పుట్టినరోజు, పెళ్లిరోజు, వస్తే మనకి ముందుగా గుర్తుకొచ్చేది కేక్. కోయడం వరకూ సరదానే కానీ ఆ క్రీంతో వచ్చే కెలోరీలు మొయ్యడం కష్టమే. అందుకే కెలోరీలు, కొవ్వులేని కేకులని కోయడం ట్రెండుగా మారింది. పుచ్చకాయ ముక్కలని కేక్‌బేస్‌గా ఏర్పాటు చేసి దానిపూ వివిధ రకాల పండ్లని అచ ్చంగా కేక్ తరహాలోనే అలంకరించి కేక్‌లా కోస్తున్నారు. అటు ఆరోగ్యానికీ మంచిది కావడంతో ఇదో ట్రెండుగా మారుతోంది. ❑

ముఖానికి కళ్లు అందాన్నిస్తే.. వాటికి వన్నె తెచ్చేవి కనురెప్పలు. అవి అందంగా కనిపించడం కోసం ఎన్నో రకాలుగా ప్రయత్నిస్తుంటాం. ఇటీవలి కాలంలో అయితే కృత్రిమ కనురెప్పలను కూడా ఉపయోగిస్తున్నారు. అయితే ఇలాంటి పద్ధతుల జోలికి వెళ్లకుండా సహజమైన చిట్కాలను ఉపయోగించడం ద్వారా కూడా కనురెప్పలను ఒత్తుగా, అందంగా, కర్వీగా కనిపించేలా చేయచ్చు. దీనికోసం పెద్దగా కష్టపడాల్సిన అవసరం కూడా లేదు. వంటగదిలో మన చేతికి అందుబాటులో ఉండే పదార్థాలతోనే కనురెప్పలు ఒత్తుగా పెరిగేలా చేయచ్చు.

# కనురెప్పలు పెరగాలంటే..



- ఆముదంలో కనురెప్పలను అందంగా తీర్చిదిద్దే గుణాలున్నాయి. ఈ ఫలితాన్ని పొందడానికి శుభ్రమైన బ్రష్ లేదా దూదిని తీసుకొని దాన్ని ఆముదంలో ముంచి నిద్రపోయే ముందు కనురెప్పలకు రాసుకోవాలి. మరుసటి రోజు ఉదయాన్నే గోరువెచ్చటి నీటితో కడిగేస్తే చక్కటి ఫలితం కనిపిస్తుంది. ఈ చిట్కాను క్రమం తప్పకుండా రెండు నెలల పాటు పాటిస్తే. ఒత్తయిన కనురెప్పలు సొంతమవుతాయి. అయితే ఆముదం వల్ల కొందరిలో దద్దుర్లు, ఇతర ఎలర్జీలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఈ చిట్కాను పాటించే ముందు ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం తప్పనిసరి.
- గ్రీన్‌టీలో ఉన్న ఫ్లేవనాయిడ్స్ కనురెప్పల వెంట్రుకలు ఒత్తుగా పెరిగేందుకు దోహదపడతాయి. వేడి నీటిలో గ్రీన్‌టీ బ్యాగ్‌ను ఉంచి చల్లారనివ్వాలి. ఆ తర్వాత టీ బ్యాగ్‌ను బయటకు తీసేయాలి. ఈ నీటిలో దూది ఉండను ముంచి బాగా పిండాలి. దాంతో కనురెప్పల వెంట్రుకలకు మొదళ్ల నుంచి చివరి దాకా రాయాలి. పావుగంట తర్వాత చల్లటి నీటితో కడిగేస్తే సరిపోతుంది.
- కొబ్బరి పాలలో దూదిని ముంచి ఐలాషెస్‌కు రాసుకుని పది నిమిషాల అనంతరం చల్లటి నీటితో కడిగేస్తే సరిపోతుంది. ఈ చిట్కాను రోజు పాటించడం ద్వారా మంచి ఫలితం కనిపిస్తుంది.
- కొబ్బరి పాలే కాదు.. కొబ్బరి నూనె కూడా కనురెప్పల వెంట్రుకలు ఒత్తుగా పెరిగేలా చేస్తుంది. దీనిలో ఉండే సహజకొవ్వులు, ప్రొటీన్లు, లారిక్ ఆమ్లం, విటమిన్ ఇ, ఐరన్ వంటివి కనురెప్పల వెంట్రుకలు ఒత్తుగా పెరిగేందుకు దోహదం చేస్తాయి. రోజూ కనురెప్పలకు ఈ నూనె రాసుకొని కాసేపు మర్దన చేసుకొంటే చక్కటి ఫలితం కనిపిస్తుంది.

**.. ఇవి గుర్తు పెట్టుకోవాలి....**

- పై చిట్కాలను పాటించేటప్పుడు మీరు ఉపయోగించే మిశ్రమం కళ్లలోకి వెళ్లకుండా జాగ్రత్తపడాలి. దీనికోసం వాటిని అప్లై చేసుకోవడానికి ఉపయోగించే దూదిని బాగా పిండి ఆ తర్వాత మాత్రమే రెప్పలకు రాసుకోవాలి.
- కొంతమందికి పదేపదే కళ్లను నలుపుకొనే అలవాటు ఉంటుంది. ఇలా చేస్తే కనురెప్పల వెంట్రుకలు రాలిపోయి. కళ్ల అందం దెబ్బతినే అవకాశం ఉంటుంది. అందుకే ఈ అలవాటును మానడం మంచిది.
- గాలిలోని దుమ్ము, ధూళి, ఇతర మలిన పదార్థాలు ఐలాషెస్‌పై చేరి వాటి అందాన్ని దెబ్బతీయడమే కాకుండా అవి రాలిపోయేలా చేస్తాయి. అందుకే రోజూ ఐలాష్ బ్రష్ ఉపయోగించి వాటిని ఐదు నిమిషాల పాటు శుభ్రం చేసుకోవాలి.
- రసాయనాలతో తయారైన మస్కారా, ఐలైనర్‌లను ప్రత్యేక సందర్భాల్లో మినహా రోజూ ఉపయోగించడం మానుకోవాలి.
- కొందరికి తమ వృత్తిరీత్యా ఐ మేకప్ వేసుకోవాల్సి ఉంటుంది. అలాంటి వారు నిద్రపోయే ముందు దాన్ని తొలగించుకోవాలి.
- కొంతమది తమ కళ్ల అందంగా కనిపించడానికి ఐలాషెస్‌ను కర్లింగ్ చేస్తూ ఉంటారు. ఇలా చేయడం వల్ల కనుర్ప్పెల వెంట్రుకలు బలహీనంగా తయారై రాలిపోతాయి. ముఖ్యమైన విషయం ఏంటంటే మస్కారా రాసుకొన్న తర్వాత కర్లింగ్ చేసుకోకూడదు. ❑

# 'దసరా' విజయం ప్రేక్షకులందరిదీ'

నాని హీరోగా నటించిన తాజా చిత్రం దసరా. మార్చి 30న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుద లైంది.. బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది.. ఈచిత్రంలో కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటించింది.శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించారు. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ వస్తోంది. ఈసందర్భంగా కరీంనగర్‌లో దసరా బ్లాక్‌బస్టర్ ధావత్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెలకు బిఎండబ్ల్యు కారును నిర్మాత సుధాకర్ చెరుకూరి




బహూకరించారు. దసరా యూనిట్ సభ్యులందరికీ 10 గ్రాముల బంగారు కాయిన్స్‌ను కానుకగా ఇచ్చారు. హీరో నాని మాట్లాడుతూ, దసరా సినిమాను బ్లాక్‌బస్టర్ చేసిన ప్రేక్షకులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు అని అన్నారు. థియేటర్లలో ఎంత పెద్దగా సెలబ్రేట్ చేసుకుంటున్నారో మేం చూశామని, మా కడుపు నిండిపోయిందన్నారు.. ఈ చిత్రం గెలుపు యూనిట్‌తోపాటు ప్రేక్షకులందరిదీ అన్నారు. ప్రేక్షకులకు మరోసారి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, దీక్షిత్ శెట్టి తదితరులు మాట్లాడారు.

# విడుతలై పార్ట్1 తెలుగు వెర్షన్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తమిళ చిత్రం విడుతలై పార్ట్1 తెలుగు వెర్షన్ విడుదలకు సిద్ధంగా ఉంది.. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ ఈ విషయాన్ని ప్రముఖ నిర్మాత ఎలైడ్ కుమార్‌తో పాటు దర్శకుడు వెట్రిమారన్‌ను కలిసి తెలిపారు. గురువారం మేకర్స్ ఈసినిమా టైటిల్‌తోపాటు విడుదల తేదీని ప్రకటించారు.. తెలుగులో విడుతలై



పార్ట్1 పేరుతో రూపొందుతున్న ఈచిత్రం ఏప్రిల్ 15న తెలుగు రాష్ట్రాల్లో విడుదల కానుంది.. వెట్రిమారన్ రచన, దర్శకత్వం వహించిన చిత్రం విడుతలై పార్ట్1. ఈచిత్రం ఒక తీవ్రమైన క్రైమ్ ప్రొసీజర్ థ్రిల్లర్ అన్నారు. ఇది తిరుగుబాటు నాయకుడైన పెరుమాళ్, ఆపరేషన్ ఘోస్ట్ హంట్ కింద అతన్ని పట్టుకోవటానికి ప్రయత్నాలు చేస్తున్న పోలీసు అధికారులు చుట్టూ తిరుగుతుంది.. సూరి కుమారేశన్ పాత్రను పోషిస్తున్నారు. గౌతమ్ మీనన్, రాజీవన్ మీనన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం మార్చి 31న విడుదలై ప్రశంసలు అందుకుంది. ఇళయరాజా సంగీతం అందిస్తున్నారు. ఏప్రిల్ 15న గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తెలుగులో విడుదల కానుంది.

# 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో'

బిగ్‌బెన్ సినిమాస్ బ్యానర్‌లోరాబోతున్న చిత్రం అన్నపూర్ణ ఫొటో స్టూడియో..చైతన్యరావు హీరోగా, లావణ్య హీరోయిన్‌గా నటిస్తున్నారు.. తాజాగా ప్రిన్స్ హెన్రీ సంగీతం అందించిన



చిత్రం నుంచి మొదటి లిరికల్ సాంగ్‌ను నటుడు ప్రియదర్శిచే విడుదల చేశారు.. కథా నేపథ్యాన్ని బట్టి 80ల్లో నాటి రెట్రోమ్యూజిక్‌ను గుర్తుచేసేలా కంపోజింగ్, ట్యూన్ కన్పిస్తున్నాయి.. ప్రియదర్శి మాట్లాడుతూ, పాట చాలా బాగుందన్నారు. మంచి టీం దొరికిందన్నారు.. ఇలాంటి కథలు ఎంచుకున్నందుకు చైతన్యకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. ఈచిత్రంమంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో చైతన్యరావు, సంగీత దర్శకుడు ప్రిన్స్ హెన్రీ, శ్రీనివాస్ మౌళి, నిర్మాత యష్ గంగినేని, దర్శకుడు చెందు ముద్దు మాట్లాడారు. త్వరలో ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతోందని మేకర్స్ తెలిపారు.



రవితేజ తాజా చిత్రం 'రావణాసుర'.. సుధీర్‌వర్మ దర్శకత్వంలో ఈచిత్రం రూపొందింది.. ఈచిత్రం ఏప్రిల్7న (శుక్రవారం) విడుదల అవుతోంది.. ఈసందర్భంగా ఈచిత్రంలో కథానాయికల్లో ఒకరైన మేఘా ఆకాష్ మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు మీకోసం.

# ఛాలెంజింగ్ రోల్ చేశా

**ఈచిత్రంలోకి ఎలా వచ్చారు?**
సుధీర్‌వర్మగారు ఈకథ చెప్పారు. కథ చాలా బాగుంది.. అయితే ఇందులో నాది సవాల్‌తో కూడిన పాత్ర..ఇది నాకు డిఫరెంట్ రోల్.. ఇలాంటి పాత్ర ఇది వరకుచేయలేదు. ఈ ఛాలెంజ్‌ను తీసుకోవాలని నిర్ణయించుకున్నాను. ఒక రెండు రోజులు తర్వాత ఓకే చెప్పాను..

**మీ పాత్రలో ఉన్న ఛాలెంజ్ ఏంటి?**
ఇందులో నాది చాలా ఆసక్తికరమైన పాత్ర. కామెడీ, ఇంటెన్స్, ఇలా అన్ని వేరియేషన్స్ ఉన్న పాత్ర.. ఇందులో కొన్ని సీన్లు ఉన్నాయి.. అలాంటి సీన్లు నాకు కొత్త.. అది సవాల్‌గా అన్పించింది.. ఈ కథలో నాది కీలకమైన పాత్రే. జర్నీ చాలా సరదాగా సాగింది.

**రవితేజగో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**
రవితేజగారు పెద్దస్టార్. అంత పెద్దస్టార్ అయినప్పటికీ సెట్‌లోనాకు ఏదైనా సీన్ కష్టం అన్పిస్తే.. నాకు వచ్చే వరకుఎదురుచూస్తారు. డైలాగులు ప్రాక్టీసు చేయిస్తారు. బ్రేక్‌లో అయన చెప్పే మాటలు చాలా సెన్సిబుల్‌గా ఉంటాయి.. రవితేజగారి నుంచి చాలా విషయాలునేర్చుకున్నాను. ఆయనతో వర్క్‌చేయటం గ్రేట్‌ఎక్స్‌పీరియన్స్.

**ఈ కథలో మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు ఏంటి?**
కథ అంతా చాలా కొత్తగా అన్పించింది.. స్టోరీలైన్ చాలా నచ్చింది.. చాలా డిఫరెంట్‌గా ఉంది.. ఓ పెద్ద హీరో ఈ కథను చేయటం సర్‌ప్రైజ్‌గా అన్పించింది.

**రావణాసుర గురించి ఒక్కలైన్‌లో చెప్పాలంటే?**
టైటిల్‌లో 'హీరోయిన్స్ డునాట్ ఎగ్జిస్ట్' అన్నారు కదా.. అదే ఇందులో చాలా ముఖ్యమైన పాయింట్

**రావణాసుర నుంచి ప్రేక్షకులు ఏం ఆశించవచ్చు?**
ఈచిత్రంలో చాలా ట్విస్ట్ అండ్ టర్న్లు ఉంటాయి.. ప్రతి మలుపులో ఒక సర్‌ప్రైజ్ ఉంటుంది.. ప్రేక్షకులందరూ కచ్చితంగా థ్రిల్ ఫీలవుతారు.

**ఈచిత్రంలో ఫరియా, పూజిత, అను కూడ ఉన్నారు కదా.. వారితో మీ కాంబినేషన్ ఎలా ఉంటుంది?**
నాకు ఫరియా, పూజితో కాంబినేషన్ సీన్లు ఉన్నాయి.

**సుధీర్‌వర్మతో పనిచేయటం ఎలా అన్పించింది?**
సుధీర్‌వర్మగారు చాలా కాన్ఫిడెంట్‌గా ఉంటారు. తనకేం కావాలో చాలా క్లారిటీ ఉంటుంది. అయనకి ఓపిక, సహనం ఎక్కువ. మొదటిరోజు రవితేజగారితో షూట్ చేస్తున్నపుడు నాకు డైలాగులు సరిగ్గా రాలేదు.సుధీర్‌వర్మగారు నా దగ్గరికి వచ్చి కావాల్సినంత సమయం ఇచ్చి రిలాక్స్ అవ్వమని చెప్పారు.. కాసేపటికి కుదురుకుని మళ్లీ నేర్చుకున్నాను. ఒక యాక్టర్‌కి చాలా కంఫర్ట్ జోన్ ఇస్తారాయన.

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**
విజయ్ అంటోనీగారితో ఒక సినిమా ఉంది. అలాగే మా అమ్మగారి సమర్పణలో కూడ ఒక సినిమా చేస్తున్నా.. తెలుగులోకొన్ని కథలు వింటున్నా.

# కుమార్ కాసారంపై ప్రశంసల జల్లు



నెల్లూరు జిల్లా వెంకటగిరికి చెందిన కుమార్ కాసారంకు చిన్నప్పటి నుంచి సినిమాలంటే మక్కువ. బిటెక్ పూర్తి చేసిన తర్వాత సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తూ షార్ట్ ఫిల్మ్‌లో యాక్ట్ చేయటం మొదలుపెట్టారు. అయినప్పటికీ సినిమాలపై అతని ప్రేమ ఎపుడూ తగ్గలేదు. సినిమా పరిశ్రమలో వృత్తిని కొనసాగించటానికి తన ఉద్యోగాన్ని సైతం విడిచిపెట్టారు.. మజిలీ, ఓ బేబీ, సర్‌అండ్ కొండ వంటి సినిమాల్లో యాక్టర్‌గా నిడివి తక్కువ ఉన్నప్పటికీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నారు. మీటర్ మూవీ దర్శకుడు రమేష్ యూట్యూబ్‌లో కుమార్ కాసారం షార్ట్‌ఫిల్మ్‌ను చూసి ఇంప్రెస్ అయి మీటర్ మూవీలో మంచి పాత్ర లభించింది. అంతేకాదు హీరో కిరణ్ అబ్బవరం మీర్ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో వీరిద్దరి షార్ట్‌ఫిల్మ్ జర్నీని గుర్తుచూస్తే, కుమార్ కాసారం ప్రతిభ, కృషిని అందరి ముందు అభినందించటంతో కిరణ్ అబ్బవరం మీద ప్రేక్షకులకు అభిమానం మరింత రెట్టింపైంది. ఇదిలా ఉండగా కుమార్ కాసారం ఇప్పటికే ఓపెద్ద బ్యానర్‌లో హీరోగా ఓచిత్రాన్ని పూర్తిచేశారు.

మాస్ మహారాజా రవితేజ తాజా చిత్రం రావణాసుర.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మించారు.. హీరో సుశాంత్ కీలకపాత్రలో నటించారు.. ఈచిత్రం ఏప్రిల్7న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మిత అభిషేక్ నామా ఈచిత్రం విశేషాలను మీడియాతో పంచుకున్నారు.

# 'రావణాసుర'లో రవితేజను చూసి ప్రేక్షకులు షాక్ అవుతారు



**రావణాసుర కర్త, కర్మ, క్రియ మీరే అని అందరూ చెబుతున్నారు?**
లేదండీ.. అంతా హీరో రవితేజగారిది.. ఆయనే కథని ఫైనల్ చేసి నన్ను పిలిచి సినిమా చేయమని చెప్పారు.. రవితేజగారు కూడ ఇందులో ఒక నిర్మాత.

**శ్రీకాంత్ ఈ కథ మీకు చెబుతన్నపుడు మీకు ఎక్సయిటింగ్‌గాఅన్పించిన అంశాలు ఏంటి?**
ఇంతవరకూ రవితేజగారు ఇలాంటి సినిమా చేయలేదు.. ఈసినిమా చూసిన తర్వాత రవితేజగారు ఇలా కూడ చేయగలుగుతారా;? అని ప్రేక్షకులు షాక్ అవుతారు.. కొత్త కాన్సెప్ట్. ఇది వర్క్ అవుట్ అయితే హీరోలు ఇలాంటి మరిన్ని కథలు ప్రయత్నిస్తారు.

**ఒకపుడు చిన్న సినిమాలు సొంతగా చేసు కునేవారు. ఇపుడు పెద్దసినిమాలు కూడ సొంతగావిడుదల చేసుకునే పరిస్థితి రావటానికి కారణం?**
అది నిర్మాత బట్టి ఆధారపడి ఉంటుంది.. ఈసినిమాను ప్రపంచ వ్యాప్తంగా, మనమే సొంతగా విడుదల చేస్తామనిముందే అనుకున్నాం.. లాభమైనా నష్టమైనా మనం బలంగా నమ్మిన కంటెంట్‌ను మనమే విడుదల చేద్దామని భావించాం.

**మరి ఇందులో రిస్క్ ఉంటుందా?**
ఒక కథ నచ్చి, దానిపై నమ్మకంతోనే డబ్బుపెట్టాం.. నమ్మకం ఉన్నపుడు వేరేవాళ్లకి ఇవ్వటం ఎందుకు? మేం నమ్మిన సినిమా మేమే విడుద లచేస్తున్నాం.. కథ విన్నపుడు నుంచే రావణాసురపై నమ్మకంగా ఉన్నాం.

**రవితేజకు ఈ మూవీ ఎలా ఉండబోతుంది?**
ప్రేక్షకులు థ్రిల్ అయిపోయి షాక్‌లో ఉంటారు. రవితేజగారిని ఇంతక కొత్త కోణంలో చూసే సరికి అదిరిపోయింది కదా అనే ఫ్యాక్టర్ వస్తుంది.. ఇంటర్వెల్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంటుంది.. ప్రేక్షకులకు కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.

**సుశాంత్ పాత్ర గురించి?**
ఒక ఇన్నొసెంట్ ఫేస్‌తో ఫ్రెష్‌గా ఉండాలని సుశాంత్‌ను అనుకున్నాం.. ఇందులో ఆయన చాలా కొత్తగా కన్పిస్తారు.

**అభిషేక్ పిక్చర్స్ సినిమాలు పాన్‌ఇండియా రిలీజ్ అవుతుంటాయి కదా.. రావణాసుర ఎందుకు చేయలేదు?**
ఇక్కడ విడుదలైన తర్వాత ఇదే సబ్జెక్టుతో పాన్‌ఇండియా ప్లాన్ చేయాలనే ఆలోచన ఉంది.

**మీరు సుధీర్ వర్మగారు చేసిన కేశవ ఓకే అన్పించింది.. మరి రావణాసుర ఎలా ఉంటుంది?**
నిర్మాతగా నాకు కేశవ కమర్షియల్‌గా వర్కవుట్ అయ్యింది.. అయితే బ్లాక్‌బస్టర్ మిస్ అయ్యింది. రావణాసురతో బ్లాక్‌బస్టర్ వంద శాతం కొడతాం.

**రావణాసురకు సీక్వెల్ ఉంటుందా?**
ప్రేక్షకులు గొప్పగా ఆదరిస్తే సీక్వెల్ చేస్తాం. రావణాసుర కథకి ఆ అవకాశం ఉంది.

**'ప్రేమవిమానం' ఎంతవరకు వచ్చింది?**
పూర్తయింది.. నెక్ట్స్‌మంత్ విడుదల చేస్తున్నాం.

**డెవిల్ ఎపుడు?**
క్లైమాక్స్ నడుస్తుంది.. రెండు మూడు నెలల్లో విడుదల చేస్తాం.. డెవిల్ 2కూడ ఉంది.

**కొత్త ప్రాజెక్టుల గురించి?**
2024లో దాదాపు ఏడు సినిమాలు లాంచ్ చేస్తాం.

# హనుమంతుని పాత్రలో దేవదత్త నాగే



ఇండియన్ టాప్ స్టార్ ప్రభాస్, కృతిసనన్ జోడీగా నటించిన సినిమా ఆదిపురుష్... ఓంరౌత్ దర్శకత్వం వహిస్తున్నారు. రామాయణ ఇతిహాసం ఆధారంగా రూపొందించారు. ప్రభాస్ రాముడిగా కన్పించనున్నారు.. ఈచిత్రం లో హనుమంతుని పాత్రలో దేవదత్త నాగే నటించారు.. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా దేవదత్త హనుమాన్ గెటప్‌లో ఉన్న లుక్‌ను విడుదల చేశారు. దీంతోపాటు రిలీజ్ చేసిన ఓ పాట ట్యూన్‌తో పాటు లిరిక్స్ అద్భుతంగా ఉన్నా యి.. ఈ పాటన చూస్తే బ్యాగ్రౌండ్‌న అదిరి పోతుందని ముందు అన్పి స్తోంది. హనుమంతుడు అంటే బలం, విధే యత మూర్తీభరించిన యోధుడు.. ఆ విషయమై హైలెట్ అయ్యేలా అదిపురుష్ మేకర్స్ శ్రీ భజరంగ భళీ పోస్టర్‌ను ఆవిష్క రించారు.. త్వరలో ప్రమోషన్స్‌ను మరింత వేగంగా స్టార్ట్ చేయనున్నారు. ఏడాది జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 9న కీరవాణి, చంద్రబోస్‌లకు సత్కారం

ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలో నాటునాటు పాటకు ఆస్కార్ అందుకున్న ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, గీతరచయిత చంద్రబోస్‌లను ఈనెల 9న హైదరాబాద్ శిల్పకళావేదికలో సన్మానం జరుగుతుందని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తెలిపింది.. కార్యక్రమంలో సినీ పరిశ్రమకు సంబధించిన నటీనటులు, నిర్మాతలు, దర్శకులు, రచయితలు, సాంకేతిక నిపుణులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ మేరకు గౌరవ కార్యదర్శి కెఎల్ దామోదర్ ప్రసాద్ ఒక ప్రకటన చేశారు.




# నేషనల్ థ్రిల్లర్ మూవీ 'స్పై'

కార్తికేయ2 నేషన్‌వైడ్ బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత నిఖిల్ తన తర్వాతి పాన్‌ఇండియన్ మూవీ 'స్పై'తో రాబోతున్నారు.. పాపులర్ ఎడిటర్ గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రాన్ని చరణ్‌తేజ్ ఉప్పలపాటి సిఇఒగా ఈడీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై కె.రాజశేఖరరెడ్డి భారీఎత్తున నిర్మిస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈచిత్రాన్ని వేసవిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈచిత్రం నాన్ థియేట్రికల్ రైట్స్‌ను అమెజాన్, స్టార్ నెట్‌వర్క్ కలిసి సొంతం చేసుకున్నాయి.. ఈచిత్రంలో నిఖిల్ సరసన ఐశ్వర్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది..ఆర్యన్ రాజేష్ కంబ్యాక్‌లో ప్రత్యేకపాత్రలో కన్పించనున్నారు. యాక్షన్ ప్యాక్డ్ స్పై థ్రిల్లర్‌గా ఈచిత్రం రూపొందుతోంది.. ఈచిత్రానికి నిర్మాత కె.రాజశేఖరరెడ్డి కథను అందించారు. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.



# అణుయుద్ధం అంచుల్లో ఉన్నాం: ఉత్తర కొరియా



**ప్యాంగ్యాంగ్, ఏప్రిల్ 6:** అమెరికా-దక్షిణ కొరియా సైనిక విన్యాసాలతో కొరియా ద్వీపకల్ప వాతావరణం గరంగరంగా ఉంటోంది. వీటిని ఎప్పటికప్పుడు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్న ఖండిస్తూనే ఉన్నారు. దీనికి తోడు ప్రతిగా క్షిపణి ప్రయోగాలు కూడా నిర్వహిస్తున్నారు. తాజాగా ఉత్తరకొరియా తీవ్ర హెచ్చరికలు చేసింది. అమెరికా-దక్షిణ కొరియా విన్యాసాల ద్వారా ఉద్రిక్తతలు పెంచుతున్నాయని, అణుయుద్ధం అంచుకు నెడుతున్నాయని మండిపడింది. ఈ రెచ్చగొట్టే చర్యలకు తగినస్థాయిలో సమాధానం ఉంటుందని ఉత్తరకొరియా స్పందించింది. ఉత్తరకొరియాకు వ్యతిరేకంగా అమెరికా, దాని మిత్రదేశాల నిర్లక్ష్య సైనిక ఘర్షణలు, కొరియా ద్వీపకల్ప ప్రాంతాన్ని వినాశకర అణు యుద్ధం అంచుకు నడిపిస్తున్నాయి. ఈ ప్రాంతంపై వేలాడుతున్న అణుయుద్ధ మేఘాలు సాధ్యమైనంత త్వరగా తొలగిపోవాలని అంతర్జాతీయ సమాజం కోరుకుంటోంది. యుద్ధ విన్యాసాల వల్ల ఈ ప్రాంతం ఆయుధ సామగ్రితో నిండిపోయింది. అది ఏ క్షణమైనా పేలిపోతుంది అని వ్యాఖ్యానించింది. వాటిని దురాక్రమణకు సన్నాహాలుగా అభివర్ణించింది. యుఎస్, దక్షిణ కొరియా భారీ సైనిక విన్యాసాలపై కిమ్ పదునైన వ్యాఖ్యలతో అలజడి సృష్టించారు. అసలైన యుద్ధానికి సిద్ధంగా ఉండాలంటూ సైన్యాన్ని ఆదేశించారు. ఇరు దేశాల మధ్య యుద్ధ క్షేత్ర సమన్వయాన్ని మెరుగుపర్చుకోవడం, అమెరికా తన మిత్రపక్షాల రక్షణకు ఎంత అండగా ఉండనుందో చాటచెప్పడానికే ఈ విన్యాసాలను నిర్వహిస్తున్నట్లు దక్షిణ కొరియా గతంలో వెల్లడించింది.



## మంత్రిని బలి తీసుకున్న కరోనా

**జార్ఖండ్, ఏప్రిల్ 6:** జార్ఖండ్ విద్యాశాఖ మంత్రి జగన్నాథ్ మెహతో కన్నుమూశారు అనారోగ్యంతో చెన్నైలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతన్న 56యేళ్ల మెహతో గురువారం ఉదయం మరణించారు. నవంబరు 2020లో కొవిడ్ బారినపడిన తర్వాత జగన్నాథ్ మెహతో ఊపిరితిత్తుల మార్పిడి చేయించుకున్నారు. జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) సీనియర్ నాయకుడి మరణాన్ని ముఖ్యమంత్రి హేమంత్ సొరెన్ ధృవీకరించారు. ఇది కోలుకోలేని నష్టం. మా టైగర్ జగన్నాథ్ దా ఇక లేరు. ఈ రోజు జార్ఖండ్ ఒక గొప్ప ఉద్యమకారుడిని, పోరాట యోధుడిని, కష్టపడి పనిచేసే ప్రజాదరణ కలిగిన నాయకుడిని కోల్పోయింది. జగన్నాథ్ మెహతో చెన్నైలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. చనిపోయిన వారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని, ఈ కష్ట సమయాన్ని భరించే శక్తిని ఆ కుటుంబానికి ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. కాగా గిరిదిహ్‌లోఇన డుమ్రీ అసెంబ్లీ స్థానానికి ప్రాతినిధ్యం వహించిన మెహతో గత నెలలో రాష్ట్ర బడ్జెట్ సెషన్‌లో అనారోగ్యం పాలవడంతో ఆయనను వెంటనే విమానంలో చెన్నైకి తరలించిన విషయం విదితమే.

## కోపంలో మొబైల్‌ఫోన్ మింగేసిన యువతి

**భోపాల్, ఏప్రిల్ 6:** ఇంట్లో పిల్లలు అలగడం, కోపడడం మనం చూస్తూనే ఉంటాం. ఈ క్రమంలో చిన్నారులు తొందరపడి ఏది పడితే అది చేస్తూ ఉంటారు. కొందరు తమను తామే గాయపరుచుకుంటే, ఇంకొందరు ఇతరులకు గాయం చేస్తుంటారు. ఏదేమైనా ఆ తర్వాత పరిణామాలను మాత్రం వాళ్లు ఊహించరు. సరిగ్గా ఈ తరహా ఘటనే మధ్యప్రదేశ్‌లో చోటు చేసుకుంది. సోదరుడిపై కోపంతో ఓ యువతి ఏకంగా ఫోన్ మొత్తాన్ని మింగేసింది. వివరాల్లోకి వెళితే, మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లాలో 18 యేళ్ల యువతి తన సోదరుడితో చైనా మొబైల్ ఫోన్ విషయంలో గొడవ మొదలైంది. వీరిద్దరి మధ్య మొదలైన ఈ సమస్యకు ఎంతసేపటికి పరిష్కారం లభించలేదు. దీంతో ఆ యువతికి పట్టరని కోపం వచ్చింది. ఆవేశంలో గొడవకు కారణమైన ఫోన్‌ను తీసుకుని ఆ యువతి అమాంతం మింగేసింది. కోపంతో సెల్‌ఫోన్ మింగిన వెంటనే ఆమెకు విపరీతమైన కడుపునొప్పి, నిరంతరం వాంతులు అవుతూ ఉన్నాయి. దీంతో కుటుంబసభ్యులు హుటాహుటిన ఆమెను గ్వాలియర్స్‌లోని జయరోగ్య ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు అల్ట్రాసౌండ్, ఇతర పరీక్షలు నిర్వహించి యువతి కడుపులో మొబైల్ ఫోన్ ఉందని తేల్చారు. ఆ తర్వాత వైద్యుల బృందం ఆపరేషన్ చేసి ఆమె కడుపులో ఉన్న మొబైల్ ఫోన్‌ను విజయవంతంగా బయటకు తీశారు. వైద్యులు దాదాపు రెండు గంటల పాటు ఎమర్జెన్సీ సర్జరీ చేసి యువతి కడుపులోంచి మొబైల్‌ను బయటకు తీశారు. ప్రస్తుతం ఆమె నిలకడగా ఉందని జయరోగ్య ఆసుపత్రి వైద్యులు తెలిపారు.



## విదేశీ జైళ్లలో 8437 మంది భారతీయులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** విదేశీ జైళ్లలో సుమారు 8437 మంది భారతీయ ఖైదీలు మగ్గుతున్నారని విదేశాంగశాఖ, హోంశాఖలు జాబితా రూపొందించాయి. అత్యధికంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 1966 మంది భారతీయులు ఖైదీలుగా మగ్గిపోతున్నట్లు తేలింది. వీరిలో కొందరు విచారణ ఖైదీలున్నారు. ఆ తర్వాత సౌదీ అరేబియాలో 1362 మంది, నేపాల్‌లో 1222 మంది ఖైదీలుగా ఉన్నట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. కేంద్ర సహాయ మంత్రి వి.మురళీధరన్ మాట్లాడుతూ తమ వద్ద అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భారతీయ ఖైదీలు, విచారణఖైదీలు విదేశీ జైళ్లలోప్రస్తుతం 8437 మంది ఉన్నట్లు తెలిపారు. కొన్ని దేశాల్లో కఠినమై,న చట్టాలు అమలులో ఉన్నందున స్థానిక అధికారులు కూడా ఈ సమాచారాన్ని సాధించలేక పోతున్నారని అన్నారు. 31 దేశ్యాలతో భారత్ శిక్షపడిన వ్యక్తులను బదలీచేసేందుకు ఒప్పందాలుచేసుకుందని, దీనివల్ల విదేశీ జైళ్లలో ఉన్న భారతీయులు భారత్‌కు వచ్చేందుకు వీలువుతుందని, అయితే వారి శిక్షాకాలం భారత్‌లో అనుభవించాల్సి ఉంటుందన్నారు.

31 దేశాలపరంగా ఒప్పందాలుజరిగిన వాటిలో ఆస్ట్రేలియా, బహ్రెయిన్, బంగ్లాదేశ్ బోస్నియా, హెర్జెగోవినా, బ్రెజిల్, బల్గేరియా, కంబోడియా, ఈజిప్టు, ఎస్తోనియా, ఫ్రాన్స్, హాంకాంగ్, ఇరాన్, ఇజ్రాయిల్, ఇటలీ, కజకిస్తాన్, కొరియా, కువైట్, మాల్దీవులు, మారిషస్, మంగోలియా, ఖతార్, రష్యా, సౌదీ అరేబియా, సోమాలియా, స్పెయిన్, శ్రీలంక, థాయిలాండ్, టర్కీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బ్రటన్, వియత్నాం దేశాలతో ఈ ఒప్పందాలుచేసుకున్నట్లు విదేశాంగమంత్రి వివరించారు. యూరోపియన్ కూటమిలోని దేశాలతో కూడా ఖైదీల బదలీలకు ఒప్పందంచేసుకుందని, వీటిద్వారా వారి సొంతదేశాలకు వెళ్లినప్పటికీ అక్కడ శిక్షాకాలం పూర్తిచేయాల్సి ఉంటుందని మురళీధరన్ వివరించారు.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ కేసులు

### *68.45 కోట్లకు పెరిగిన బాధితులు- 68.35 లక్షలకు చేరిన మృతులు*

**జెనీవా, ఏప్రిల్ 6:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. భారత్‌లోనూ ఇదే తీరు కనిపిస్తోంది. గురువారం నాటికి మొత్తం ప్రపంచ వ్యాప్తంగా 68.45 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.35 లక్షలమంది చనిపోయారు. మరో 39,780 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.74 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.80 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6427 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.90 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తరఅ మెరికా దేశాల్లో మొత్తం 12.58 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 16.23 లక్షలమరణాలు సంభవించాయి. మరో 7038 కేసుల పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.14 కోట్లవరకూ నమోదుకాగా మరో 27.78 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.54 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.41 లక్షలమంది చనిపోయారు. మరో 15,521 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,185 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6,31,166 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,58,670 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,647 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్ప దేశాల్లో 1.40 కోట్లకుపైగా నమోదుకాగా 26,715 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,52,725 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు ఆయా దేశాలు హెల్త్‌బులిటెన్లు విడుదలచేసాయి.

## హైకోర్టు జోక్యంతో ఇల్తిజాముఫ్తీకి పాస్‌పోర్టు జారీ



**శ్రీనగర్, ఏప్రిల్ 6:** జమ్ముకాశ్మీర్ నాయకురాలు మాజీ ముఖ్యమంత్రి పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీకుమార్తె ఇల్తిజా ముఫ్తీ ఎట్టకేలకు రెండేళ్ల కాలపరిమితి కలిగిన పాస్‌పోర్టు సాధించుకుంది. విదేశాల్లో ఆమె ఉన్నత చదువులు చదువుకునేందుకు దరఖాస్తుచేసుకుంటే సిఐడి అధికారులు ఆమెకు వ్యతిరేకంగా నివేదిక ఇచ్చినట్లు ఆమె ఆరోపించారు. 35 ఏళ్ల ఇల్తిజా జమ్ముకాశ్మీర్ హైకోర్టును ఆశ్రయించారు. ఉన్నతచదువులకోసం విదేశాలకు వెళ్లాలనుకుంటున్నానని, అందుకు అనుగుణంగా తన ప్రయాణ పత్రాలకు అవసరమైన క్లియరెన్సులు ఇవ్వకుండా జాప్యంచేస్తున్నారని ఆమె తెలిపారు. తన పాస్‌పోర్టు జనవరి రెండవ తేదీ కాలం తీరిందని, కొత్త పాస్‌పోర్టుకు ముందుగానే దరఖాస్తుచేసానని ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. ఇందుకు సంబంధించి ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు, అదనపు సొలిసిటర్‌జనరల్‌ఇల్తిజాలకు లేఖరాస్తూ ఇల్తిజా ఉన్నత చదవులకు పాస్‌పోర్టు జారీచేసామని, ఏప్రిల్ ఐదవ తేదీనుంచి 2025 ఏప్రిల్ నాల్గవ తేదీవరకూ చెల్లుబాటు అవుతుందని వెల్లడించింది. స్పెషల్ డైరెక్టర్‌జనరల్ ఆఫ్‌పోలీస్ సిఐడి విభాగం అధికారులు ఆమెకు పాస్‌పోర్టు జారీకి సుముఖంగా లేరని అందువల్లనే జాప్యంజరిగిందన్నారు. పాస్‌పోర్టు అధికారి దవీందర్‌కుమార్ ఒక సమగ్రనివేదికను సిఐడినుంచి కోరితే వారు ఇవ్వలేదని, ముందుగా ఇచ్చిన నివేదికనే ఇచ్చారని పాస్‌పోర్టు అధికారులు తెలిపారు. యుఎఇలో మాస్టర్స్ డిగ్రీచేసేందుకు వెళుతున్న ఇల్తిజాకు ఇపుడు పాస్‌పోర్టు జారీ అయిందని కుమార్ కోర్టుకుసైతం తెలిపారు. సిఐడి ఇచ్చిన ముందు నివేదిక పూర్తిగా అవాస్తవాలతో కూడి ఉందని, నా హక్కులను హరించివేస్తున్నారని, ప్రతికూల నివేదికలు ఇచ్చి నాకు పాస్‌పోర్టు రాకుండా అడ్డుకున్నారని ఇల్తిజా ఆరోపించారు. గడచిన ఏడాది మార్చిలో కూడా మెహబూబా ముఫ్తీ పాస్‌పోర్టు కాలపరిమితి తీరింది. ఆమె 80 ఏళ్ల తల్లి గుల్షన్ నజీర్‌కు కూడా పాస్‌పోర్టు జారీకి సిఐడి నివేదిక ప్రతికూలంగా ఇచ్చింది. మెహబూబా దరఖాస్తు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. అయితే ఆమె తల్లికి మాత్రం ప్రయాణపత్రాలను మంజూరుచేసారు. అదికూడా హైకోర్టు ఆదేశాలతోనే జరిగిందని ఇల్తిజా చెప్పుకొచ్చారు.

# నియంతృత్వంవైపు నడిపిస్తున్న ప్రధాని మోదీ ధోరణులు



## విపక్షాల ఐక్యత సమావేశంలో మల్లికార్జున్ ఖర్గే

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** మోడీ ప్రభుత్వం నిర్వహించిన రెండో విడత బడ్జెట్ సమావేశాలు అర్ధవంతమైన చర్చలులేకుండా అర్ధాంతరంగా ఏకపక్షంగా ముగించారని, ఇదే వైఖరిని అధికారపక్షం కొనసాగిస్తే దేశం నియంతృత్వంపు వెళుతుందని 19 ప్రతిపక్ష పార్టీలనాయకులు హెచ్చరించారు. కాంగ్రెస్, టిఎంసి, బిఆర్ఎస్, సమాజ్‌వాదిపార్టీలతోసహా మొత్తం 19 పార్టీలు గురువారం ఢిల్లీలో మీడియా సమావేశం ర్వహించారు. పార్లమెంటునుంచి విజయ్‌చౌక్‌వరకూ పాదయాత్రను నిర్వహించారు. తర్వాత కనిస్టట్యూషన్ క్లబ్‌లో మీడియాతోమాట్లాడారు. కాంగ్రెస్ అద్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఇతర నాయకులు విపక్ష పార్టీల ఐక్యతను మరింత ముందుకు తీసుకెళ్లాలనినిర్ణయించారు. ఆదాని అంశంపై జెపిసి డిమాండ్‌ను పక్కదోవ పట్టించేందుకే మోడీప్రభుత్వం విపక్షాలపై సాకులు రుద్దుతోందని, సభకు అంత రాయం కలిగిస్తున్నట్లు చెప్పు కొస్తోందని ఆ రో వి ంచారు. టిఎంసి, బిఆర్ఎస్, ఆమ్ ఆద్మీపార్టీ, సమాజ్‌వాది పార్టీలు ఈసారి ఒకేవేదికపైకి వచ్చాయి. అంతకుముందు జరిగిన సందర్భాల్లో ఈపార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయలేదు ఇపుడు ఆదాని వ్యవహారంలో ప్రభు త్వం అను సరిస్తు నన తాత్సా రవైఖరికి నిరసన గానే 19 పార్టీలు ఒకేతాటిపైకి వచ్చినట్లు సీనియర్‌నేతలు వెల్లడించారు. 50 లక్షలకోట్ల బడ్జెట్‌ను కేవలం 12 నిమిషాల్లోనే ఆమోదించారని, నిరంతరం ప్రతిపక్ష పార్టీలను విమర్శించడమే పనిగాపెట్టుకున్న బిజెపినేతలకు కీలకమైన బడ్జెట్‌పై చర్చించే ఆసక్తిలేదన్నారు. ఎప్పుడు నోటీసు ఇచ్చినా విపక్షాలను మాట్లాడేందుకు అనుమతించడంలేదని, తన 52ఏళ్ల ప్రజాజీవితంలో మొదటిసారి వింత అనుభవం ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ సంఘటనలు గతంలో ఎప్పుడే జరగలేదని మోడీ హయాంలోనే జరుగుతోందన్నారు. భారత్‌జోడో యాత్ర తర్వాత బిజెపి రాహుల్ గాంధీ అంటేనే భయపడుతోందని తమిలనాడునేత టిఆర్‌బాలు విమర్శించారు. మొట్టమొదటిసారి అధికారపక్ష సభ్యులు సభను కొన సాగనీయకుండా అడ్డుకోవడంజరిగిందని అన్నారు. బిఆర్ఎస్ ఎంపి కేశవరావు మాట్లాడుతూ పార్టీలకు విధివిదానాలు వేరుగా ఉంటాయని అయితే అవన్నీ కలిసి ఒకేవేదికపైకి వచ్చాయని, మమ్మల్ని వేరుచేయాలన్న ప్రయత్నాలు అన్నీ బెడిసికొట్టాయని, ఇపుడు అన్ని విపక్ష పార్టీలు పటిష్టవేదికగా మారాయని అన్నారు. రేపు ఏంజరుగుతుందన్నది మాకు వదిలేయండి ఎంత సమిష్టిగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఎదుర్కొంటారో మీరే చూస్తారు అని ప్రకటించారు.18నుంచి 19 పార్టీలు ఆదాని అంశాన్ని లేవనెత్తాయని, రెండున్నరేళ్లలోనే 12 లక్షలకోట్లకు ఎలా ఎదిగిందని వారు సమాధానం ఇవ్వాలన ఇపట్టుబట్టారు. జెపిసి దర్యాప్తు జరిపించాల్సిందేనని పేర్కొన్నారు. ఆదాని అంశంలో ప్రభుత్వం కుంటిసాకులు చెపుతోందని, ఆదానికి మోడీకి ఏదో రహస్యం దాగి ఉందని ఖర్గే అన్నారు. ఎప్పుడు పార్లమెంటులో ఆదాని అంశం లేవనెత్తినా రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలంటే బిజెపి సభ్యులు ముందుకువచ్చారని గుర్తుచేసారు. జెపిసి దర్యాప్తునకు ఆదేశిస్తే విపక్షపార్టీల ఎంపిలకు అందుకు సంబంధించిన పత్రాలు చూసేందుకు వీలవుతుందన్నారు. రాహుల్ అనర్హత వేటుపై స్పందించిన అన్ని పార్టీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆదాని అంశంపైనా, కులగణన చేపట్టాలన్న డిమాండ్లతో ప్రనతిపక్షాలు ముందుకు వెళతాయన్నారు. భవిష్యత్తు కార్యాచరణపై అన్ని పార్టీల అధ్యక్షులతో చర్చలుజరిపి నిర్ణయిస్తామని, ముందు కులగణన మా అజెండాలో కీలకమని అన్నారు. సిపిఐ, సిపిఎం, ఆర్జేడి, ఐయుఎంఎల్, జెడియు పార్టీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5328, మృతి 6 మంది

### దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,47,39,054

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5328 కేసులు నమోదయ్యాయి. మృతి ఆరుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,39,054 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,82,538 మంది కోలుకోగా 25,587 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,929కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,46,870కి చేరగా, 79,94,545 మంది వరకు కోలుకున్నారు. 1,48,451మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,42,466కి చేరింది. అందులో 67,62,594మంది కోలుకున్నారు. 71,643మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,78,661కి చేరింది. అందులో 40,36,856 మంది కోలుకున్నారు. 40,328మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,97,744కి చేరింది. అందులో 35,58,478 మంది కోలుకున్నారు.

## బిజెపిలో చేరిన ఎకె ఆంటోని కుమారుడు

### ఒక్క కుటుంబంకోసం కాదు దేశం కోసం పనిచేస్తా

### పియూష్ గోయల్ సమక్షంలో పార్టీలోచేరిన అనిల్ కె ఆంటోని



**తిరువనంతపురం, ఏప్రిల్ 6:** కాంగ్రెస్ పార్టీనుంచి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించిన కొన్నరోజులకే కాంగ్రెస్ వృద్ధనేత, గాంధీ కుటుంబానికి విధేయుడుగా ఉన్న ఎకె ఆంటోని కుమారుడు అనిల్ ఆంటోని భారతీయ జనతాపార్టీలో చేరారు. అనిల్ ఆంటోని తండ్రియుపిఎ హయాంలో రక్షణశాఖ మంత్రిగా కూడాపనిచేసారు. కేంద్ర మంత్రులు పియూష్‌గోయాల్; వి మురళీధరన్‌ల సమక్షంలో ఆయన పార్టీలోచేరారు. గురువారం అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కూడా ధర్మాన్ని అనుసరించి వ్యవహరిస్తున్నారని, ఒక కుటుంబం కోసం కాదని, దేశం కోసం పనిచేయాలన్నదే తన ధర్మమని అనిల్ పేర్కొన్నారు. ఆంటోని తిరువనంతపురానికి వచ్చిన తర్వాత ఈ తండ్రీ కుమారులిద్దరూ వేరపడినట్లు తెలుస్తోంది. ఎకె ఆంటోని రాజ్యాసభ పదవీకాలం పూర్తికావడంతో ఆంటోని తిరువనంతపురానికి చేరుకున్నారు. బిజెపిలో చేరిన అనిల్ మాట్లాడుతూ తన రాజకీయ కెరీర్ వృద్ధికి తన తండ్రి ఎంతమాత్రం ఉపయోగపడలేదని అన్నారు. ఆంటోని కుమారుడి వైఖరికి పూర్తిగా అసంతృప్తికి గురయినట్లు తెలిపారు. అయితే అనిల్‌మేజర్ అయినందున ఏంచేయాలన్న నిర్ణయం తీసుకునే హక్కు స్వేచ్ఛ ఆతడికి ఉన్నాయన్నారు. 36 ఏళ్ల అనిల్ కె ఆంటోని నాలుగురోజులక్రితమే బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలను ఢిల్లీలో కలిసి చర్చలుజరిపారు. జనవరిలోనే ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసారు. బిబిసి డాక్యుమెంటరీపై విమర్శలుచేసారు. పార్టీనుంచి రాజీనామాచేస్తూ ప్రధానిమోడీనే లక్ష్యంగాచేసుకుని ఈ డాక్యుమెంటరీ తీసారన్నారు. పార్టీకి సంబంధించిన అన్నివిభాగాల పదవులనుంచి వైదొలుగుతున్నట్లు సోషల్‌మీడియాలో చెప్పిన ఆంటోని ఇపుడు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. రాహుల్ గాంధీ పట్ల అపారమైన గౌరవాభిమానాలున్నాయని, అయితే ఆయన చుట్టూ ఉన్న నాయకులతో ఎప్పటికైనా ముప్పు ఉంటుందన్నారు. కేరళ యూనిట్ కాంగ్రెస్ తనను పక్కనపెడుతోందని, 2017లో పార్టీలో చేరినప్పటినుంచి కేరళ కాంగ్రెస్ యూనిట్ తనను పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర నాయకత్వానికి తనపై సైబర్ విమర్శలు చేస్తున్నట్లు ఫిర్యాదులుచేసినా పట్టించుకోలేదన్నారు. అందువల్లనే నేను పార్టీలోచేరి తప్పుచేసినట్లు భావించానని అన్నారు. రాష్ట్రపతి ఎన్నికల్లో శశిథరూర్‌కే మద్దతిచ్చానని అన్నారు. చంఎచాలు, సైకోపంత్‌లు కొందరితోనే పనిచేసేందుకు పార్టీ కట్టుబడి ఉందని విమర్శలుచేసారు. గడచిన కొన్నేళ్లుగా పార్టీనుంచి వెల్లువలా నేతలు బయటికిపోతున్నా టాప్ నాయకత్వం గమనించడంలేదని అన్నారు. అనేకమంది సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు, ఎంతో నైపుణ్యం ఉన్న యువత కూడా పార్టీని వీడుతున్నారని అయినా హైకమాండ్‌కు ఈవలసలు చేరడంలేదన్నారు.

## ఆక్స్‌ఫామ్ స్వచ్ఛంద సంస్థపై సిబిఐ దర్యాప్తునకు సిఫారసు




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** ప్రపంచస్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎన్‌జిఒ సంస్థ ఆక్స్‌ఫామ్ భారతీయ యూనిట్ విదేశీ నిధుల క్రమబద్ధీకరణ చట్టం నిబంధనలు ఉల్లంఘించిందని కేంద్ర హోంశాఖ సిబిఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఆక్‌సఫామ్ ఇండియా తన విదేశాలనుంచి వచ్చిన నిధులను విభిన్న సంస్థలకు బదలాయించిందని, ఇతర ఎన్‌జిఒలకు సైతం పంపిణీచేసిందని, ఎఫ్‌సిఆర్ఎ కింద రిజిష్టరు అయినా కూడా ఇలాంటి బదలీఉ జరక్కూడదని ఇందుకు సంబంధించి చట్టసవరణ జరిగిందని హోంశాఖ వెల్లడిస్తోంది. ఎఫ్‌సిఆర్ఎ చట్టానికి 2020 సెప్టెంబరు 29న సవరణలు జరిగాయని, ఇవన్నీ అమలుకు వచ్చిన తర్వాతనే ఆక్స్‌ఫామ్ విదేశీ నిధులను పలుసంస్థలకు బదలాయించిందని హోంశాఖ అనుమానించింది. ఆక్స్‌ఫామ్‌కు వచ్చిననిధులను చట్టంలో ఉన్న లొసుగులను ఆధారంచేసుకుని ఇతర రిజిస్టరు అయిన సంస్థలకు బదలాయించిందని, లాభదాయక సంప్రదింపుల మార్గంలో ఈ నిధుల బదలాయింపు కొనసాగిందన్నారు. ఆక్స్‌ఫామ్ ఇండియా భారత్‌లో సామాజిక కార్యకలాపాలకు రిజిస్టరు అయింది. ఢిల్లీ కేంద్రంగా ఉన్న మేధావుల కేంద్రం పోలీసీ రీసెర్చ్ సెంటర్‌కు నిధులు బదలాయించింది. తన అనుబంధ విభాగాలు, కమిషన్ ఫోరమ్‌లోపనిచేస్తున్న సభ్యుల ద్వారా పంపిణీచేసిందని అంచనా. ఆక్స్‌ఫామ్ ఇండియా టిడిఎస్ గణాంకాలు చూస్తుంటే 12,71,188 రూపాయలు సిపిఆర్‌కు 2019:20లో చెల్లించినట్లు రిటర్నుల్లో చూపించింది. ఆక్స్‌ఫామ్ ఇండియాకు రూ.1.50 కోట్ల విదేశీ నిధులు తన విదేశీ నిధుల ఖాతాకు రాబట్టింది. అయితే ఎఫ్‌సిఆర్ఎ ఖాతాకు రావాల్సిన నిధులు నేరుగా విదేశీ ఖాతాలో జమచేసుకుందని హోంశాఖపరిశీలనలో తేలింది. తద్వారా ఎఫ్‌సిఆర్ఎ నిబంధనలు ఉల్లంఘించినట్లు తెలుస్తోంది. గతనెల 20వ తేదీ హోంశాఖ సిబిఐ దర్యాప్తునకు ఆదేశించింది. మానవహక్కుల కార్యకర్త హర్ష్ మందిర్, మరో ఎన్‌జిఒ వ్యవస్థాపకుడు అమన్ బిరాదరిలపై దర్యాప్తునకు ఆదేశించింది. గత ఏడాది జనవరి 22వ తేదీ ఆక్స్‌ఫామ్ లైసెన్సును సస్పెండ్‌చేసింది. దీనితో హోంశాఖవద్ద సంస్థ రివిజన్‌పిటిషన్ దాఖలుచేసింది. చట్టాలను ఉల్లంఘించిందని మార్చి ఒకట వతేదీ ఆరునెలలపాటు సస్పెండ్‌చేసింది. విదేశీ విరాళాలు అందుకుంటున్న స్వచ్ఛంద సంస్థలన్నీ కూడా విధిగా హోంశాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలి. ఆదివాసిలు, దళితులు, ముస్లింలు, అసంఘటిత రంగ కార్మికులు, మహిలలు, బాలికల రక్షణకోసం పనిచేస్తున్నామని, హింసలేని జీవితాలు కొనసాగించేవిధంగా కృషిచేస్తున్నట్లు ఆక్స్‌ఫామ్ ప్రకటించింది. 2018నుంచి 2022 మధ్యకాలంలో 1827 ఎన్‌జిఒల లైసెన్సులను రద్దుచేసినట్లు తేల్చింది. 2023 మార్చి 10వ తేదీన మరో 16,383 సంస్థల లైసెన్సులు రద్దుచేసింది. అంతేకాకుండా 44,549 కోట్ల విదేశీ నిధులు ఇప్పటివరకూ భారతీయ ఎన్‌జిఒలు గడచిన మూడేళ్లలోనే సాధించుకోగలిగాయి. 2019:20లో 16,306.04 కోట్లు, 2020:21లో 17,058.64 కోట్లు, 2021:22లో 22,085 కోట్లు విరాళాలు సేకరించినట్లు రాజ్యసభకు హోంశాఖ గతనెలలోనే నివేదిక ఇచ్చింది. ఆదాయపుపనన్నుశాఖ సిపిఆర్, ఆక్స్‌ఫామ్ ఇండియాలపై ఇప్పటికే సర్వేలునిర్వహించింది.




## ముగిసిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

### లోక్‌సభ 45 గంటలు, రాజ్యసభ 31 గంటలు

### షెడ్యూల్‌కన్నా అతి తక్కువ సమయం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ముగిశాయి. ప్రతిపక్షాల ఆందోళనలతో వాయిదాల పర్వం కొనసాగింది. దాంతో, ఉభయసభల్లో ఏ అంశంపైనా చర్చ జరగకుండానే రెండో విడత సమావేశాలు ముగిశాయి. షెడ్యూల్‌కన్నా తక్కువ సమయమే పని చేశాయి. మలివిడత బడ్జెట్ సమావేశాల్లో లోక్‌సభ మొత్తంగా 45 గంటలు, రాజ్యసభ 31 గంటలు పని చేశాయని ఓ థింక్‌ట్యాంక్ సర్వే వెల్లడించింది. పార్లమెంట్ రెండో విడత సమావేశాలు మార్చి 13న ప్రారంభమయ్యాయి. అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ పరిశోధక సంస్థ ఇచ్చిన నివేదిక అంశం ఉభయసభలను కుదిపేసింది. అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటుకు ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉభయసభల్లో ఆందోళనలకు దిగాయి. దాంతో, సభలు స్తంభించిపోయాయి. షెడ్యూల్ ప్రకారం మలివిడత లోక్‌సభ సమావేశాలు 133 గంటలు నిర్వహించాల్సి ఉండగా, కేవలం 45 గంటలు(34.28 శాతం) మాత్రమే జరిగాయి. రాజ్యసభను 130 గంటలు నిర్వహించాల్సి ఉండగా, 31 గంటలు(24 శాతం) మాత్రమే పని చేసిందని పిఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ డేటా తేల్చింది. లోక్‌సభలో 4.32 గంటలు, రాజ్యసభలో 1.85 గంటలు ప్రశ్నోత్తరాల కోసం కేటాయించారు. గురువారం ఉదయం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా బడ్జెట్ సమావేశాలు ముగిసినట్లు ప్రకటిస్తూ సభను నిరవధికంగా వాయిదా వేశారు. 14.45 గంటలపాటు సాధారణ బడ్జెట్‌పై చర్చించగా, 145మంది ఎంపీలు అందులో పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై 13.44 గంటలపాటు చర్చించగా, 143మంది ఎంపీలు పాల్గొన్నట్లు వెల్లడించారు. ఈ సమావేశాల్లో మొత్తం 8 బిల్లులను ప్రవేశపెట్టగా.. ప్రతిపక్షాల ఆందోళనల నడుమ ఆరు బిల్లులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

## రూ.50 లక్షల కోట్ల బడ్జెట్‌ను 12 నిమిషాల్లోనే ఆమోదిస్తారా!: ఖర్గే



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువల గురించి చాలా మాట్లాడుతుందే తప్పా. పాటించదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. పార్లమెంటు హౌస్ నుంచి విజయ్ చౌక్ వరకు నిర్వహించినో తిరంగా మార్' అనంతరం మీడియా సమావేశంలో ఖర్గే మాట్లాడారు. బడ్జెట్ సెషన్‌ను సాఫీగా నడవనీయకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆరోపించారు. పార్లమెంటులో ఎటువంటి చర్చ లేకుండానే 12 నిమిషాల్లోనే రూ.50 లక్షల కోట్ల బడ్జెట్‌ను ఆమోదించింది. పైగా ప్రతిపక్ష పార్టీలు సహకరించడం లేదని ఆరోపించింది అని బిజెపి ప్రభుత్వంపై ఖర్గే మండిపడ్డారు. అధికార పార్టీ ప్రతినిధులే పార్లమెంటులో గందరగోళం సృష్టించారని ఆరోపించారు. ప్రతిపక్షాలకు సభలో మాట్లాడేందుకు అనుమతించలేదని, తన 52యేళ్ల ప్రజాజీవితంలో ఎప్పుడూ ఇలా జరగలేదని పేర్కొన్నారు. అదానీ వ్యవహారంలో సంయుక్త పార్లమెంటరీ సంఘం విచారణకు ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ఖర్గే ఈ సందర్భంగా ప్రశ్నించారు. దీని వెనుక ఏదో మతలబు దాగుందని, అందుకే జెపిసి విచారణకు అంగీకరించడం లేదని ఆరోపించారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ రెండో జాబితా

### ఖర్గే కుమారుడుసహా 42 మందికి టికెట్లు

**బెంగళూర్, ఏప్రిల్ 6:** కర్నాటక అసెంబ్లీకి పోటీ చేసే 42మంది అభ్యర్థుల రెండో జాబితాను కాంగ్రెస్ గురువారం విడుదల చేసింది. మొదటి జాబితాలో 124 నియోజకవర్గాలకు కాంగ్రెస్ తమ అభ్యర్థులను ఖరారు చేసిన విషయం తెలిసిందే. రెండో జాబితాలో ఇటీవలే ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన నలుగురికి టికెట్లు కేటాయించింది. వారిలో ముగ్గురు బిజెపి నుంచి, ఒకరు జెడిఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. బుధవారమే రెండో జాబితాను విడుదల చేయాల్సి ఉండగా, టికెట్ల కోసం పోటీ తీవ్రంగా ఉండటంతో ఒకరోజు ఆలస్యమైందని చెబుతున్నారు. ఆ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్, మాజీ సిఎం సిద్ధరామయ్య వర్గాల మధ్య పోరు తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇరువురు నేతలు తమకు అనుకూలురైనవారికి టికెట్లు ఇప్పించుకునేందుకు లాబీయింగ్ చేస్తున్నారు. బిజెపికి రాజీనామా చేసి ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన బాబూరావు చించన్‌సూర్‌కు గురుమిత్కల్ స్థానం టికెట్ ఇచ్చారు. బేలూర్ నుంచి బి.శివరామ్‌కు, మాండ్య నుంచి రవికుమార్‌కు, ఉడుపి నుంచి ప్రసాద్‌రాజ్ కచన్‌కు, తుముకూర్ సిటీ నుంచి ఇక్బాల్ అహ్మద్‌లకు టికెట్లు కేటాయించారు. మాజీ సిఎం సిద్ధరామయ్యకు వరుణ, డికె శివకుమార్‌కు కనకపుర, మల్లికార్జునఖర్గే కుమారుడు ప్రియాంక్‌ఖర్గేకు చితాపూర్(ఎస్‌సి రిజర్వ్‌డ్) స్థానం కేటాయించారు. బిజెపికి రాజీనామా చేసి, కాంగ్రెస్‌లో చేరిన పుట్టన్నకు రాజాజీనగర్ టికెట్ కేటాయించారు.

# లక్నోకు నాపై ఎంతోనమ్మకం.. ఎంతోకొంత ఇచ్చేయాలి.. మార్క్‌వుడ్



**ముంబయి:** ఇంగ్లండ్ బౌలర్ మార్క్‌వుడ్ ఐపిఎల్ కొత్తసీజన్‌లో ఆకట్టుకుంటున్నాడు. ఇప్పటివరకూ ఆడిన రెండు మ్యాచ్‌ల్లో 8వికెట్లు తీసాడు. ఢిల్లీకేపిటల్స్‌తోమ ఆ్యచ్‌లో 14పరుగులకే 5వికెట్లుతీసి సత్తాచూపించాడు. ఇక సిఎస్కేతో మ్యాచ్‌లో లక్నో ఓడిపోయినప్పటికీ మార్క్‌వుడ్ విఫలం కాలేదు. సిఎస్కేమ్యాచ్‌లో మూడు వికెట్లు తీసాడు. ఈసారి పర్పుల్ క్యాప్‌రేసులో తానున్నట్లు స్పష్టంచేసాడు. మార్క్‌వుడ్ అడుగు ఐపిఎల్‌లో నాలుగేళ్లక్రితమే వేసాడు. అప్పట్లో సిఎస్కేతరపున ఒకే ఒక్కమ్యాచ్ ఆడిన మార్క్‌వుడ్ నాలుగు ఓవర్లువేసి 49 పరుగులిచ్చి ఒక్కవికెట్‌కూడా తీయలేదు. తర్వాత ఐపిఎల్‌లో రాలేదు. 2022లో లక్నో సూపర్‌జెయింట్‌స రూ.7.5 కోట్లకు కొనుగోలుచేసింది. మోచేతి గాయంతో గత ఏడాది సీజన్‌కు దూరం అయిన మార్క్‌వుడ్ అంతర్జాతీయ క్రికెట్‌కు కూడా దూరం కావాల్సి వచ్చింది. ఈ ఏడాది మినీ వేలానికి ముందు మార్క్‌వుడ్‌ను లక్నో రిటైన్‌చేసుకుంది. శుక్రవారం ఆరెంజ్ ఆర్మీతో మ్యాచ్‌కు సిద్ధం అవుతున్నాడు. లక్నో నాకు బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గతేడాది ఒక్క మ్యాచ్ ఆడకపోయినా లక్నోజట్టు నాపై నమ్మకంతో రిటైన్‌చేసుకుంది. అందుకే వారినమ్మకాన్ని తిరిగి ఇచ్చేయాల్సిన బాద్యత ఉంది. ఈసారిజట్టులో ఆటను ఎంతోప్రేమిస్తున్నా. కెప్టెన్‌రాహుల్‌నాకు మంచి మద్దతిస్తున్నాడు. జట్టుమేనేజ్‌మెంట్‌కూడా నారోల్ విషయంలో క్లియర్‌గా ఉంది. వారు నానుంచి ఏది ఆశిస్తున్నారో అది ఇచ్చేస్తా అని చెప్పాడు.



## రాయల్స్ స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్ అరుదైన రికార్డు

**గువాహతి:** రాజస్థాన్ రాయల్స్ స్పిన్నర్ యుజ్వేందర్‌చాహల్ అరుదైన రికార్డు అందుకున్నాడు. పంజాబ్‌కింగ్స్‌తో గౌహతివేదికగా బుధవారంజరిగిన మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు బౌలింగ్‌చేసిన చాహల్ మిడిలార్డర్ బ్యాటర్ జితేష్‌శర్మ 27 పరుగులతో వికెట్‌తీసాడు. ఐపిఎల్ కెరీర్‌లో చాహల్‌కి ఇది 171 వికెట్. 2013నుంచి ఐపిఎల్‌లో ఆడుతున్న చాహల్ ఇప్పటివరకూ 133 మ్యాచ్‌లు ఆడాడు.16 ఏళ్ల ఐపిఎల్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన రెండోబౌలర్‌గా నిలిచాడు. 2008నుంచి ఐపిఎల్ జరుగుతుండగా ,చెన్నై సూపర్‌కింగ్స్ మాజీ బైలర్ డ్వేన్‌బ్రావో 183 వికెట్లతోటాప్‌లో ఉన్నాడు. ఆతడు 161 మ్యాచ్‌లు ఆడాడు. ఈరికార్డులో ముంబయి ఇండియన్స్ మాజీ ఫాస్ట్‌బౌలర్ లసిత్‌మలింగ 170 వికెట్లతో రెండోస్థానంలో ఉండగా ఈరోజు ఆతడిని నెట్టివేసి చాహల్ ఆప్లేస్‌కు చేరాడు. నాలుగోస్థానంలో అమిత్‌మిశ్రా 166 వికెట్లతో ఉండగా ఐదోస్థానంలో రాజస్థాన్ రాయల్స్ టీమ్ మరో స్పిన్నర్ అశ్విన్ 158 వికెట్లతో నిలిచాడు. ఐపిఎల్‌లోమొదట ముంబయి ఇండియన్స్‌కు ఆడిన చాహల్ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరికి మారాడు. ప్రస్తుతంరాజస్థాన్‌రాయల్స్ టీమ్‌లో ఉన్నాడు. బుధవారం పంజాబ్‌కింగ్స్తఓమ్యాచ్‌లో నాలుగు ఓవర్లువేసి ఏకంగా 50 పరుగులు ఇచ్చాడు. చాహల్‌ను టార్గెట్‌చేసిన కెప్టెన్ శిఖర్‌దావన్ ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లో మూడుబౌండరీలు కొట్టేసి 16 పరుగులురాబట్టాడు.

## చీరకట్టులో తళుక్కుమన్న హార్మన్‌ప్రీత్‌కౌర్

**న్యూఢిల్లీ:** టీమిండియా మహిళా కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ పెళ్లిచేసుకోబోతుందా అంటే అవునన్న సంకేతాలే వస్తున్నాయి. సోషల్‌మీడియా వేదికగా ఆమె షేర్‌చేసిన ఫోటో ఇపుడు షేక్‌చేస్తోంది. టీమిండియా జెర్సీలోనే కనిపించే హర్మన్‌ప్రీత్ తాజాగా భారతీయ సాంప్రదాయ దుస్తులైన చీరకట్టులో తళుక్కుమంది. దీనిపైనెట్టింట పోస్టులు వెల్లువెత్తాయి.కొందరు మళయాళ అమ్మాయిలా ఉందని,మరికొందరు అచ్చతెలుగు అమ్మాయి అని అంటే మరికొందరు కౌర్ పెళ్లిచూపులకోసమే ఈ చీర కట్టిందని త్వరలో వైవాహిక జీవితంలోకి వస్తుందని అన్నారు. వరుడు ఎవరు మేడమ్ అంటూ కొందరు పోస్టులు పెట్టారు. హర్మన్‌ప్రీత్‌కౌర్ చీరకట్టుకు సంబంధించిన ఫోటో నెట్టింట వైరల్ అయింది. ఇటీవల ముగిసిన మహిళల ప్రీమియర్ లీగ్ అరంగేట్రసీజన్‌ను కౌర్‌సారథ్యంలోనిముంబయి ఇండియన్స్‌జట్టు గెలిచిన సంగతి తెలిసిందే.



## మార్‌క్రమ్‌రాకతో ఆరెంజ్ ఆర్మీకి పెరిగిన ధీమా

**న్యూఢిల్లీ:** రాజస్థాన్ రాయల్స్‌తోజరిగిన తొలిమ్యాచ్‌లో ఓడిన సన్‌రైజర్స్ శుక్రవారం రెండోమ్యాచ్ లక్నోసూపర్‌ఝెయింట్స్‌తో తలపడుతోంది.నెదర్లాండ్స్‌తో వన్డేసిరీస్‌కారణంగా దక్షిణాఫ్రికా క్రికెటర్ ఐడెన్ మర్‌క్రమ్ తొలిమ్యాచ్‌లో లేడు. దీనితో భువనేశ్వర్‌కుమార్ కెప్టెన్సీ నిర్వహించాడు. 72 పరుగుల భారీ తేడాతో ఓడింది. కానీ రెండోమ్యాచ్‌కు కెప్టెన్ మార్‌క్రమ్‌తోపాటు దక్షిణాఫ్రికా ఆటగాళ్లు మార్కో జాన్సెన్, హెన్రిక్ క్లాసెన్ సన్‌రైజర్స్ జట్టులోచేరారు. దీంతో ఆరెంజ్ ఆర్మీ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో బలంగా మారింది. 2021 సీజన్‌లో చివరిస్థానంలోనిలిచిన సన్‌రైజర్స్ గత సీజన్‌లో పదిజట్లు ఆడగా ఎనిమిదోస్థానంలో నిలిచింది. దీనితో జట్టులో చాలా మార్పులుచేసిన యాజమాన్యం దక్షిణాఫ్రికా స్టార్‌మర్‌క్రమ్‌కు కెప్టెన్సీ బాద్యతలు అప్పగించింది. బ్రియాన్‌లారా శిక్షణలో ఆజట్టు ఈసారి మెరుగైన ఫలితాలు ఆశిస్తోంది. లక్నోతో మ్యాచ్‌లో ఫరూకీ స్థానంలో జాన్సెన్‌ను ఆడించాలనిచూస్తోంది. రాయల్స్‌తోమ్యాచ్‌లో స్పిన్నర్లు ఆదిల్‌రషీద్, వాసింగ్టన్‌సుందర్‌లు కూడా ఆకట్టుకోలేకపోయారు. ఇక బ్యాటింగ్‌లో మయాంక్ అగర్వాల్‌పర్వాలేదనిపించగా అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠిలు విఫలం అయ్యారు. జట్టులో గ్లెన్‌ఫిలిప్స్, హ్యారీబ్రూక్‌లాంటి ప్రతిభావంతులున్నారు. మార్‌క్రమ్ అద్భుత ఫామ్‌లోఉన్నాడు. రాణిస్తే ఇక ఆరెంజ్ ఆర్మీకి తిరుగే ఉండదు.



## ఈడెన్ గార్డెన్స్‌లో షారూక్ సందడి

**కోల్‌కత్తా:** బాలివుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్ చాలా రోజుల తర్వాత కోల్‌కత్తాలోని ఈడెన్ గార్డెన్స్‌లో సందడిచేసాడు. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ మధ్య అక్కడ జరుగుతున్న మ్యాచ్ చూసేందుకు కోల్‌కత్తా టీమ్ ఓనర్ షారూక్‌ఖాన్ స్టేడియానికి వచ్చాడు. ఐపిఎల్ 2019 సీజన్‌లోచివరిగా ఈడెన్‌గార్డెన్స్‌కి వచ్చిన షారూఖ్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ఆడిన అన్ని మ్యాచ్‌లను వీక్షించాడు. ఇటీవల విడుదలయిన పఠాన్‌మూవీ గ్రాండ్ సక్సెస్‌కూడా అందుకుంది. సినిమా వెయ్యికోట్లకుపైగా వసూలుచేసినట్లు సినీపండితుల అంచనా. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ గత శనివారం పంజాబ్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏడుపరుగుల తేడాతో పరాజయం చవిచూసింది. వర్షం కారణంగా డక్వర్త్‌లూయిస్‌పద్ధతిలో మ్యాచ్‌విజేతను నిర్ణయించారు.



గురువారం హైదరాబాద్‌లో ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ నిఖత్‌ను అభినందిస్తున్న సిఎస్, డిజిపి

## ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్‌ను అభినందించిన సిఎస్, డిజిపి

**హైదరాబాద్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** ప్రపంచ బ్యాక్సింగ్ చాంపియన్ షిప్ 50కిలోల విభాగంలో బంగారు పతకాన్ని కైవసం చేసుకుని రికార్డు సృష్టించిన నిఖత్ జరీన్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్‌లు దుశ్వాలువా, పుష్పగుచ్ఛాలతో అభినందించారు. గురువారం బిఆర్‌కెఆర్ భవన్‌లో సిఎస్ శాంతికుమారిని ప్రపంచ బ్యాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్ మర్యాదపూర్వకంగా కలిసారు. ప్రపంచ చాంపియన్‌షిప్ సాధించిన భారతదేశంతో పాటు తెలంగాణ ఖ్యాతిని ప్రపంచపటంలో నిలిపిన నిఃత్ జరీప్‌ను సిఎస్ శాంతికుమారి అభినందించారున.

ఈ విజయంతో ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్‌ను ఒకటి కంటే ఎక్కువ సార్లు గెలుచుకున్న రెండవ భారతీయ బాక్సర్‌గా నిఖత్ జరీన్ చరిత్ర సృష్టించిందని, నేటి యువ క్రీడాకారులను జరీన్ ఆదర్శవంతంగా నిలిచిందని, డిజిపి అంజనీకుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడలు,యువజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ఎస్సీ అభివృద్ధి కార్యదర్శి రాహుల్‌బొజ్జలు పాల్గొన్నారు.

## దినేష్‌కార్తీక్ మెరుపులకు కెప్టెన్ ఫిదా



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో భాగంగా ఆర్సీబీ వికెట్‌కీపర్ దినేశ్ కార్తీక్ ఆరంభంలో మరోసారి మెరిసాడు. కెకెఆర్‌తో మ్యాచ్‌లో కెప్టెన్ నితీష్‌రాణా ఔట్ విషయంలో దినేశ్ కార్తీక్‌చూపించిన స్మార్ట్‌నెస్‌కు అభిమానులు ఫిదాఅయ్యారు. ఇన్నింగ్స్ ఆరో ఓవర్ మైకేల్ బ్రాస్‌వెల్ వేసాడు. ఓవర్ తొలిబంతిని నితీష్ రాణా రివర్స్ స్వీప్‌కు యత్నించాడు. అయితే బంతి గ్లోవ్స్‌కు తాకి కీపర్ కార్తీక్‌చేతుల్లో పడింది. అయితేబ్రాస్‌వెల్ ఎల్బీకి అప్పీలుచేసాడు. ఇక్కడే కార్తీక్ తన తెలివిని ఉపయోగించాడు. ఎల్బీకి కాకుండా క్యాచ్ అప్పీల్‌కోసం రివ్యూకువెళ్లాడు. రిప్లేలో బంతి గ్లోవ్స్‌ను తాకినట్లు తేలింది. దీనితో అంపైర్‌నితీష్‌రాణా ఔట్ అయినట్లుప్రకటించాడు. రివ్యూ రంగా కార్తీక్‌స్మార్ట్‌గా వ్యవహరించడంతో అభినందనలు అందుకున్నాడు. అభిమానులు కూడా కీపింగ్‌లో అనుభవం ఆమాత్రం ఉంటుందంటూ నీ నమ్మకానికి ఫిదా అయ్యాం అంటూ పోస్టులు ఎట్టారు.


# ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు యధాతథం

## ఇకపై యుపిఐ ద్వారా క్రెడిట్ లైన్ నిధులనూ వాడుకోవచ్చు..

**ముంబై, ఏప్రిల్ 6:** డిజిటల్ చెల్లింపులను మరింత ప్రోత్సహించే దిశగా ఆర్‌బిఐ మరో కీలక నిర్ణయం తీసుకుంది. యుపిఐ వినియోగాన్ని ముందస్తుగా మంజూరు చేసిన క్రెడిట్ లైన్‌కు కూడా విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన కమిటీ సమీక్ష నిర్ణయాలను ప్రకటిస్తూ ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం యుపిఐ లావాదేవీలు బ్యాంకుల్లో ఉండే డిపాజిట్ ఖాతాల మధ్యనే జరుగుతున్నాయి. కొన్నిసార్లు వాలెట్ల వంటి ప్రీపెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్ల ద్వారా కూడా యుపిఐ లావాదేవీలు సాధ్యమవుతున్నాయి. ఇప్పుడు యుపిఐ వినియోగాన్ని డిపాజిట్ ఖాతాలతో పాటు క్రెడిట్ లైన్‌లోని నిధుల బదలీలకు కూడా విస్తరిస్తున్నాం. మరో రకంగా చెప్పాలంటే బ్యాంకులు ఇచ్చే క్రెడిట్ లైన్ల ద్వారా కూడా లావాదేవీలు జరపడానికి యుపిఐ నెట్‌వర్క్ వీలు కల్పిస్తుంది అని ఆర్‌బిఐ తెలిపింది. దీనికి సంబంధించిన పూర్తి మార్గదర్శకాలను త్వరలోనే జారీచేస్తామని వెల్లడించింది. బ్యాంకుల వద్ద ముందస్తుగా మంజూరైన క్రెడిట్ లైన్‌లను యుపిఐ ద్వారా యాక్సెస్ చేయడానికి ఆర్‌బిఐ అనుమతినివ్వడం కొత్త ఆవిష్కరణలకు దారి తీస్తుంది. కస్టమర్లు రుణాలను తీసుకునే విధానంలో విప్లవాత్మక మార్పులు తెస్తుంది. మరింత సమర్ధ డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థ ఏర్పాటు దిశగా ఇది కీలక అడుగు అని బ్యాంకింగ్ అండ్ పేమెంట్స్ విభాగాధిపతి రాజశ్రీ రంజన్ తెలిపారు.



**ముంబై, ఏప్రిల్ 6:** మెజారిటీ నిపుణుల అంచనాలకు భిన్నంగా భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేట్ల పెంపు విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. రెపోరేటులో ఎలాంటి మార్పు చేయకుండా 6.50 శాతం వద్ద యధాతథంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. ఎస్‌డిఎఫ్ రేటు 6.25 శాతం, ఎంఎస్‌ఎఫ్ రేటు 6.75శాతం, బ్యాంకు రేటు 6.75శాతం కొనసాగుతాయని తెలిపారు. ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. ఈ నిర్ణయానికి మానిటరీ పాలసీ కమీటిల ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. 2023-24లో ఇదే తొలి ద్రవ్య



పరపతి విధాన సమీక్ష. ఈ నెల 3వ తేదీన ఎంపిసి సమీక్షా సమావేశం ప్రారంభమైంది. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడమే లక్ష్యంగా ఆర్‌బిఐ గత యేడాది మే నెల నుంచి కీలక వడ్డీరేట్లను పెంచుతూ వస్తోంది. ఇప్పటి వరకు రెపోరేటును 250 బేసిస్ పాయింట్లు పెంచింది. 2023 ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం 6.44 శాతంగా నమోదైంది. అంతకుముందు నెల ఇది 6.52 శాతంగా ఉంది. ద్రవ్యోల్బణం లక్ష్మిత పరిధి అయిన ఆరు శాతానికిపైనే స్థిరంగా నమోదవుతున్న నేపథ్యంలో వడ్డీరేట్ల పెంపు ఆర్‌బిఐకి ఇప్పటి వరకు అనివార్యమైంది. 2023 ఆశాజనకంగా ప్రారంభమైందని శక్తికాంత దాస్ అన్నారు. సరఫరా వ్యవస్థలు మెరుగయ్యాయని, ఆర్థిక కార్యకలాపాలు పుంజుకున్నాయని చెప్పారు. ఫైనాన్షియల్ మార్కెట్లు ఆశాజనకంగా ముందుకు సాగాయన్నారు. కానీ, మార్చి నెలలో పరిస్థితులు నాటకీయంగా అనూహ్య మలుపు తీసుకున్నాయని తెలిపారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో బ్యాంకింగ్ రంగంలో వచ్చిన కుదుపు గందరగోళ పరిస్థితుల్ని సృష్టించిందని పేర్కొన్నారు. ఫలితంగా ఆర్థిక వ్యవస్థల స్థిరత్వంపై అనుమానాలు తెరపైకి వచ్చాయన్నారు. మరోవైపు ద్రవ్యోల్బణ కట్టడి కోసం ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు కీలక వడ్డీరేట్లను పెంచుతూనే ఉన్నాయన్నారు. మరోవైపు ద్రవ్యోల్బణ కట్టడి కోసం ప్రపంచ వ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు కీలక వడ్డీరేట్లను పెంచుతూనే ఉన్నాయన్నారు. ఇటీవలి నెలల్లో ద్రవ్యోల్బణం కొంతవరకు అదుపులోకి వచ్చినప్పటికీ ఇప్పటికీ లక్ష్మిత పరిధి కంటే అవలే ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రేట్ల పెంపు విషయంలో ఆయా కేంద్ర బ్యాంకులు కొంత నెమ్మదించినట్లు తెలిపారు. కానీ పెంపు నుంచి ఇంకా పూర్తిగా విరమించలేదని గుర్తు చేశారు.

## విఆర్‌ఎస్‌ను తీసుకొచ్చిన హీరో మోటోకార్ప్!


**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** దేశీయ అతిపెద్ద ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరోమోటోకార్ప్ తన ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ (విఆర్‌ఎస్) పథకాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఉత్పాదకతను, సామర్థ్యాన్ని పెంచడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత వాహన మార్కెట్లో మరిన్ని లక్ష్యాలను చేరుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. మరింత సమర్థవంతంగా, భవిష్యత్తు టెక్నాలజీ కోసం సిద్ధమవ్వాలనే ఉద్దేశ్యంతో విఆర్‌ఎస్ తీసుకొచ్చామని కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ విఆర్ ఎస్ పథకం ద్వారా ఉద్యోగులకు ఒకేసారి పదవీ విరమణ మొత్తాన్ని అందచేయడంతో పాటు,



వేరియబుల్ పే, బహుమతులు, హెల్త్ కవరేజ్, పునరావాస సాయం, భవిష్యత్తులో వేరే ఉద్యోగాలను పొందేందుకు అవసరమైన సహకారం సహా ఇతర ప్రయోజనాలను అందిస్తామని కంపెనీ వివరించింది. కాగా హీరోమోటో కార్ప్ ఇదివరకు 2019లో తన ఉద్యోగులకు విఆర్‌ఎస్ పథకాన్ని ప్రకటించిన విషయం విదితమే.

## పిఎఫ్ విత్ డ్రా చేస్తే.. ట్యాక్స్ చెల్లించాల్సిందే..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** దాదాపు ఉద్యోలందరికీ పిఎఫ్ ఖాతా ఉంటుంది. అయితే అత్యవసర సమయాల్లో చాలా మంది పిఎఫ్ నుంచి డబ్బు విత్‌డ్రా చేసుకుంటారు. అయితే డబ్బు విత్‌డ్రా చేసుకుంటే ట్యాక్స్ కట్ అవుతుంది. అయితే ప్రస్తుతం ఉన్న ట్యాక్స్‌ను తగ్గిస్తూ కేంద్ర బడ్జెట్‌లో నిర్ణయం తీసుకున్నాయి. డబ్బు విత్‌డ్రా చేస్తే విధించే టిడిఎస్‌ను 10శాతానికి తగ్గించారు. పాన్ కార్డు లేని వారు విత్ డ్రా చేసే డబ్బుపై ట్యాక్స్ 20 శాతానికి తగ్గించారు. నిబంధనల ప్రకారం ఐదేళ్ల సర్వీస్ పూర్తి కాకముందు ఇపిఎఫ్ డబ్బులు డ్రా చేస్తే 10 శాతం టిడిఎస్ చెల్లించాలి. అందుకే డబ్బులు డ్రా చేసే ముందు తప్పనిసరిగా పాన్ నంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. లేకపోతే కొత్త నిబంధనల ప్రకారం 20 శాతం టిడిఎస్ చెల్లించాల్సిందే. ఐదేళ్ల సర్వీస్ పూర్తి కాకముందు రూ.50వేలలోపు విత్‌డ్రా చేస్తే టిడిఎస్ చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే పాన్ కార్డు లేదా ఫామ్ 15జి లేదా 15హెచ్ సబ్మిట్ చేస్తే టిడిఎస్ చెల్లించాల్సిన అవసరం లేదు. పాన్‌కార్డు పిఎఫ్ పోర్టల్ అప్ డేట్ చేయకపోతే, ఐదేళ్ల సర్వీస్ పూర్తి కాకముందు రూ.50 వేలు మించి డ్రా చేస్తే టిడిఎస్ చెల్లించాల్సిందే. ఫిక్స్‌డ్‌డిపాజిట్‌వడ్డీ, మ్యూచువల్ ఫండ్స్, డివిడెంట్లు, ఇతర ఆదాయాలకు ముందుగానే టిడిఎస్ వసూలు చేసినట్లు, ఇపిఎఫ్ విత్‌డ్రాయల్స్‌కు కూడా టిడిఎస్ చెల్లించాలని నిబంధనలు ఉన్నాయి. అయితే మీరు టిడిఎస్ చెల్లిస్తే, ఐటి రిటర్న్స్ ఫైల్ చేసేటప్పుడు టిడిఎస్‌నుతిరిగి పొందవచ్చు.




## డన్జో 30% ఉద్యోగులకు ఉద్వాసన

**ముంబై, ఏప్రిల్ 6:** నిత్యావసరాల డెలివరీ కంపెనీ అయిన డన్జో మరోసారి ఉద్యోగులను తొలగించేందుకు నిర్ణయించింది. ఉద్యోగులలో 30శాతం మందిపై తొలగింపు ప్రభావం ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఉద్యోగుల తొలగింపులు కంపెనీలో ఇంజినీరింగ్ ఉద్యోగులను ప్రభావితం చేశాయని కంపెనీకి చెందిన ఓ అధికారి తెలిపారు. ఇందులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్‌లు, లీడ్, కొంత మంది డైరెక్టర్ స్థాయి వ్యక్తులు కూడా ఉన్నట్లు తెలిసింది. సంస్థ వ్యాప్త కాల్‌లో సిబ్బందికి తొలగింపులను నోటిఫికేషన్ కూడా ఇచ్చారు. ఖర్చులను తగ్గించుకోవడానికి, కంపెనీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి లేఆఫ్‌లు చేస్తున్నట్లు కంపెనీ వర్గాలు చెబుతున్నాయి. దీని పోటీదారులైన జెప్టో, స్విగ్గీ మొదలైన కంపెనీ పోటీదారులు కూడా ఉద్యోగులను తొలగించాయి. ఈ యేడాది జనవరిలో డన్జో కంపెనీ ఖర్చులను తగ్గించుకునేందుకు 3శాతం మంది సిబ్బందిని తొలగించింది. రెగ్యులేటరీ ఫైలింగ్‌ల ప్రకారం, 2022 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నష్టాలు రూ.464కోట్లకు చేరుకున్నాయి. ఇది 2021 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన నష్టాల కంటే రెండు రెట్లు ఎక్కువగా ఉంది. 2021లో కంపెనీనష్టం రూ.229 కోట్లుగా ఉంది. 2022లోస్టార్టప్ మొత్తం ఖర్చులు రూ.531.7కోట్లుగా ఉండగా,




నిర్వహణ ఆదాయం రూ.54.3కోట్లకు చేరింది. కంపెనీల ప్రకటనల ప్రచార వ్యయం ఎక్కువగా ఉంది. ఇది దాదాపు 6రెట్లు పెరిగి రూ.11కోట్ల నుంచి రూ.64.4 కోట్లకు చేరుకుంది. డన్జో కంపెనీకి గూగుల్‌తో పాటు రిలయన్స్ కూడా మద్దతు ఇస్తున్నాయి. కంపెనీలో గూగుల్ వాటా దాదాపు 20శాతం కాగా రిలయన్స్‌కంపెనీలో 25.8శాతం వాటాను కలిగిఉంది.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన ప్రకటన తర్వాత లాభాల్లోకి మళ్లాయి. ఇంట్రాడే గరిష్టాల వద్ద అమ్మకాల సెగతో ఓ దశలో ఫ్లాట్‌గా మారాయి. తిరిగి కొనుగోళ్ల అండతో పుంజుకొని ఎట్టకేలకు ఆఖరికి లాభాలతో ముగిసాయి. కీలక వడ్డీరేట్లను ఆర్‌బిఐ యధాతథంగా ఉండంచ సూచీలకు కలిసొచ్చింది. మరోవైపు దిగ్గజ కంపెనీల షేర్లు కూడా రాణించడం, ఈ నేపథ్యంలో అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ మన సూచీలు



మాత్రంలాభపడ్డాయి. చివరికి సెన్సెక్స్ 143.66 పాయింట్లు లాభపడి 59,832.97 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 42.10 పాయింట్లు లాభపడి 17,599.15 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి, ఎల్‌అండ్‌టి, మారుతిసుజుకీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టెక్ మహీంద్రా, టైటాన్, విప్రో, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎంఅండ్‌ఎం ఓజా పేరిట 40 ట్రాక్టర్ మోడళ్లను తీసుకొస్తామని ప్రకటించింది. దీంతో ఈషేరు 1.43శాతం పుంజుకొని రూ.1,171.95 వద్ద నిలిచింది. రూ.2,285 కోట్లు విలువ చేసే ప్రాజెక్టులకు సంబంధించి అశోకా బిల్డ్‌కాన్‌కు లెటర్ ఆఫ్ అవార్డ్స్ లభించాయి. దీంతో కంపెనీ షేరు 9.05శాతం పెరిగి 83.15 రూపాయల వద్ద నిలిచింది. గతంలో ఓరియెంట్ ఎలక్ట్రిక్ ఎండి, సిఇఒగా వ్యవహరించిన రాకేశ్ ఖన్నా, సింగర్ ఇండియా ఎండి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. దీంతో ఈ సంస్థ షేరు గురువారం 10శాతం పుంజుకొని 80.82రూపాయల వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.